

2లో


# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:34 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | బుధవారం ,సెప్టెంబర్,30, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-


## క్యాన్సర్ ఔషధాల అధిక ధరలపై సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

కొందరు బాగుపడితేనే అభివృద్ధి కాదు..!

## మోహన్ భాగవత్



2లో

## ఓ క్రమపద్ధతిలో ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం - సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే



2లో

# టీజీఎస్పీడీసీఎల్‌లో విస్తృతంగా 'ప్రజాబాట'



- ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు
- సీఎండీ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం
- టీజీఎస్పీడీసీఎల్ "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహణ

తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఌ విద్యుత్ శాఖ మంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క సూచనల మేరకు, టీజీఎస్పీడీసీఎల్ చైర్మన్ ఌ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ ఆదేశానుసారం సంస్థ పరిధిలోని 21 సర్కిళ్లలో "ప్రజా బాట" కార్యక్రమం విస్తృతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఇంజినీర్లు, లైన్ సిబ్బంది పాల్గొని ప్రజల మధ్యకు వెళ్లి విద్యుత్ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించారు. ముఖ్యంగా విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మల కత్తిరింపు (ట్రీ ప్రూనింగ్), డీటీఆర్ యార్డుల పరిశుభ్రత, సబ్‌స్టేషన్ల పరిసరాల శుభ్రపరిచే పనులు, కలుపు మొక్కలు క్రీపర్స్ తొలగింపు, ప్రమాదకర పరిస్థితుల గుర్తింపు మరియు నివారణ వంటి కార్యక్రమాలు చేపట్టారు.

2లో

### టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

- 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌తో కొత్త రికార్డు
- రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలను సమర్థవంతంగా తీర్చుతున్న విద్యుత్ సంస్థలు
- తెలంగాణ దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) పరిధిలో విద్యుత్ డిమాండ్ కొత్త గరిష్ఠ స్థాయికి చేరుకుంది. నేడు మధ్యాహ్నం 3:52 గంటలకు 12,044 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ నమోదై సంస్థ చరిత్రలోనే సరికొత్త రికార్డు నమోదైంది.

2లో

### డా.ఆవాల హరిబాబుకు BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు



2లో

### న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, డాక్టర్



2లో

- కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రాశారు...
న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి అన్నారు ఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు...



2లో

## ఫిజికల్ స్టాకింగ్ కంటే సైబర్ స్టాకింగ్ ఎక్కువైంది

తిరుపతి: ఒకప్పుడు ఫిజికల్ స్టాకింగ్ ఎక్కువగా ఉండేదని.. ప్రస్తుతం సాంకేతికత వినియోగం పెరగడంతో సైబర్ స్టాకింగ్ ఎక్కువవుతోందని ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డా.రాయపాటి శైలజ అన్నారు. సోషల్ మీడియా, ఫోన్‌లు, మెసేజ్‌ల ద్వారా మహిళలను ఇబ్బంది పెట్టడం, వెంటపడటం, వ్యక్తిగత సమాచారాన్ని దుర్వినియోగం చేయడం వంటి వాటిపై మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జాతీయ మహిళా కమిషన్ (ఎన్‌సీడబ్ల్యూ) సహకారంతో రాష్ట్ర మహిళా కమిషన్ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఎస్వీ విశ్వవిద్యాలయంలో 'స్టాకింగ్ నివారణ'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## మోదీని ఎదుర్కోలేక ఈసీ, ఈవీఎంలపై నిందలేస్తారా?:



2లో

హైదరాబాద్: ప్రధాని మోదీని ఎదుర్కొనే దమ్ములేక ఎన్నికల సంఘం, ఈవీఎంలపై నిందలేస్తారా? అని కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ గెలిచినప్పుడు సీడబ్ల్యూసీకి ఈవీఎంలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్..

## జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది: చంద్రబాబు



2లో

- కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి వేగంగా జరుగుతోందన్న చంద్రబాబు
- పల్లె పండుగ 3.0కు రూ.11,085 కోట్లు
- గ్రామాల్లో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లకు చర్యలు
- గ్రామీణాభివృద్ధిలో పవన్ కీలక మార్పులు
- ఉదయగిరిని పండ్లతోటల హబ్‌గా మారుస్తామని వెల్లడి సూపర్‌సిక్స్ హామీలు అమలు చేస్తున్నామని వ్యాఖ్య

రామాపురం: కేంద్రం అండతో రాష్ట్రాభివృద్ధి శరవేగంగా జరుగుతోందని, డబుల్ ఇంజిన్ సర్కార్ జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా రామాపురంలో పల్లె పండుగ 3.0 కార్యక్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌లతో కలిసి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడారు.

# మూడు నెలల ఉచిత టైలరింగ్ శిక్షణ,

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 29, 2026:**



జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సేవా సమితి ఆధ్వర్యంలో మూడు నెలల ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడి సిహెచ్. చిరంజీవి, తెలియజేశారు, ఈ సందర్భంగా ఈ డి, మాట్లాడుతూ జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ప్రభావిత గ్రామాలలో సింగరేణి సంస్థ ద్వారా అనేక అభివృద్ధి కార్యక్రమాలను సంస్థ నిర్వహిస్తున్నదని, దీనిలో భాగంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ సింగరేణి సేవా సమితి ద్వారా ప్లాంట్ ప్రభావిత గ్రామాల మహిళల కోసం అనేక రకాల ఉపాధి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటివరకు టైలరింగ్, బ్యూటిషన్, ఫ్యాషన్ డిజైన్, వంటి శిక్షణ తరగతులు అందించామని, ఎక్కువమంది కోరిక మేరకు ఈ సంవత్సరం టైలరింగ్ శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని తెలియజేశారు, దరఖాస్తు ఫారాలు ప్రభావిత గ్రామపంచాయతీల కార్యాలయంలో అందుబాటులో ఉంటాయని, శిక్షణ పొందడానికి 10.10.2026 తేదీలోపు దరఖాస్తులను, ప్రభావిత గ్రామాల గ్రామపంచాయతీ కార్యాలయంలో సూచించారు

# న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి

మొదటి పేజీ తరువాయి

కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు జప్తునకు కోర్టు ఆదేశం అని రాశారు... న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయి అన్నారు ఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు... కేటీఆర్ కు, న్యాయవాదికి ఎలాంటి ఆదేశాలు రాలేదుకేటీఆర్ విదేశాలకు వెళ్లి స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఇవ్వడం రేవంత్ రెడ్డికి నచ్చలేదుతన పాస్ పోర్ట్ సీజ్ చేశారు కాబట్టి... ఇప్పుడు కేటీఆర్ పాస్ పోర్ట్ కూడా సీజ్ చేయాలని అనుకుంటున్నారుకేటీఆర్ పై పెట్టింది అక్రమ కేసు..రేవంత్ రెడ్డి 52 రోజులు జైల్లో ఉన్నారు ..ఆయన పై ఉన్నది తీవ్రమైన కేసు ..సీఎం గా ఉన్నా రేవంత్ రెడ్డి పాస్ పోర్టు న్యాయస్థానాల్లోనే ఉంది అసలు కేటీఆర్ పాస్ పోర్ట్ ఎందుకు సీజ్ చేయాలి?ఏసీబీ అధికారులు కొంచెం ఆలోచించి విధులు నిర్వర్తించాలి... కేటీఆర్ ఇప్పుడు విదేశాలకు వెళ్లి ఎవరినైనా ప్రభావితం చేస్తారా?కేటీఆర్ తో పాటు అందరి పాస్ పోర్టులు వారి వద్దే ఉన్నాయి2023 ఆగస్టు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఎన్నో హామీలు ప్రకటించిందికానీ... ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్న కాంట్రాక్టులు కూడా ఇవ్వడం లేదుఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాఖలో కూడా ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగింది ఎస్సీ, ఎస్టీలకు పనులు ఇవ్వకుండా 5, 6 సబ్ స్టేషన్లను కలిపి టెండర్ పిలిచారు.వికారాబాద్ ఎస్సీ నియోజకవర్గం ..అక్కడ తొమ్మిది షబ్ స్టేషన్లకు కలిపి ఒకే ప్యాకెజీ గా టెండర్ ఇచ్చారు ఎలాంటి అంచనాలు లేకుండా కోమటిరెడ్డి పృథ్వీ రెడ్డి పనులు చేస్తున్నారు ..వేముల వీరేశం ,మందుల సామ్యూల్స్ చావు దప్పు తీసుకుని వికారాబాద్ ఎందుకు వెళ్లడం లేదు వెళ్ళాలి కదా ..కేసీఆర్ హయం లో ఇరిగేషన్ శాఖలో బీసీ దళిత గిరిజన కాంట్రాక్టర్లకు రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో 29 తెచ్చారు ...అదే అన్నిటికి మదర్ జీవో అయ్యింది ..ఇపుడు ఆ జీవో ను భట్టి తన శాఖ లో కూడా ఎందుకు అమలు చేయడం లేదు ...గురుకులాల్లో 2 వేల కోట్ల టెండర్లను మఫత్ లాల్ ,నిరంజన్ జైన్ ,రమేష్ జైన్ లకు ఇచ్చారు ..ఇపుడు భట్టి విద్యుత్ శాఖ లో 1500 కోట్ల కుంభకోణానికి తెరలేపారు ...భట్టి ఇక తీసుకో చుట్టీ అని అందరూ అంటున్నారు సీఎంఓలో ఒక్క ఎస్సీ, ఎస్టీ అధికారి కూడా లేరు..తన దగ్గరకు దళితులు రాకుండా సీఎం రేవంత్ పసుపు నీళ్లు చల్లారా ?విశ్రాంత ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సచివాలయంలో భట్టి ఛాంబర్ ఎదుట ధర్నా చేసే పరిస్థితి వచ్చిందికాంగ్రెస్ లో ఉన్న ఎస్సీ నేతలు ముఖ్యమంత్రిని నిలదీయాలిఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వాలి... ప్యాకేజీ విధానాన్ని రద్దు చేయాలిఎక్కడ ఏ పని అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలిలేకపోతే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు వచ్చే సారి జనరల్ నియోజకవర్గాల్లో పోటీ చేయాలిఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లు కూడా కమిషన్లు ఇవ్వాలని విద్యుత్ శాఖలోని అధికారులు చెప్తున్నారు సబ్ స్టేషన్లకు పిలిచిన టెండర్లు రద్దు చేసే వరకు పోరాడతాం(ఈ ప్రెస్ మీట్లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ ,బీ ఆర్ ఎస్ నేతలు కల్వకుర్తి శ్రీనివాస్ యాదవ్ ,కురువ పల్లయ్య వీరబాబు ,రాజు పాల్గొన్నారు )..బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రెస్ మీట్ ముఖ్యాంశాలు ఏ తెలంగాణ భవన్ ..కేటీఆర్ సహా నలుగురి పాస్ పోర్టులు జప్తునకు కోర్టు ఆదేశం అని రాశారనీ న్యాయస్థానాలు లేఖలు రాయవు, ఆదేశాలు మాత్రమే ఇస్తాయిఏసీబీ వాళ్లు మెమో మాత్రమే దాఖలు చేశారు... కేటీఆర్ కు, న్యాయవాదికి ఎలాంటి ఆదేశాలు రాలేదనీ పేర్కొన్నారు కేటీఆర్ విదేశాలకు వెళ్లి స్ఫూర్తిదాయక ప్రసంగాలు ఇవ్వడం రేవంత్ రెడ్డికి నచ్చలేదుతన పాస్ పోర్ట్ సీజ్ చేశారు కాబట్టి... ఇప్పుడు కేటీఆర్ పాస్ పోర్ట్ కూడా సీజ్ చేయాలని అనుకుంటున్నారనీ అన్నారు కేటీఆర్ పై పెట్టింది అక్రమ కేసు..రేవంత్ రెడ్డి 52 రోజులు జైల్లో ఉన్నారు ..ఆయన పై ఉన్నది తీవ్రమైన కేసు ..సీఎం గా ఉన్నా రేవంత్ రెడ్డి పాస్ పోర్టు న్యాయస్థానాల్లోనే ఉందన్నారు అసలు కేటీఆర్ పాస్ పోర్ట్ ఎందుకు సీజ్ చేయాలి?ఏసీబీ అధికారులు కొంచెం ఆలోచించి విధులు నిర్వర్తించాలి... కేటీఆర్ ఇప్పుడు విదేశాలకు వెళ్లి ఎవరినైనా ప్రభావితం చేస్తారా?కేటీఆర్ తో పాటు అందరి పాస్ పోర్టులు వారి వద్దే ఉన్నాయనీ 2023 ఆగస్టు చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ ఎన్నో హామీలు ప్రకటించిందికానీ... ఎస్సీ, ఎస్టీలకు ఇస్తామన్న కాంట్రాక్టులు కూడా ఇవ్వడం లేదుఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క శాఖలో కూడా ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందనీ గుర్తు చేశారు ఎస్సీ, ఎస్టీలకు పనులు ఇవ్వకుండా 5, 6 సబ్ స్టేషన్లను కలిపి టెండర్ పిలిచారు.వికారాబాద్ ఎస్సీ నియోజకవర్గం ..అక్కడ తొమ్మిది షబ్ స్టేషన్లకు కలిపి ఒకే ప్యాకెజీ గా టెండర్ ఇచ్చారు ఎలాంటి అంచనాలు లేకుండా కోమటిరెడ్డి పృథ్వీ రెడ్డి పనులు చేస్తున్నారనీ ధ్వజమెత్తారు ..వేముల వీరేశం ,మందుల సామ్యూల్స్ చావు దప్పు తీసుకుని వికారాబాద్ ఎందుకు వెళ్లడం లేదు వెళ్ళాలి కదా ..కేసీఆర్ హయం లో ఇరిగేషన్ శాఖలో బీసీ దళిత గిరిజన కాంట్రాక్టర్లకు రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో 29 తెచ్చారు ...అదే అన్నిటికి మదర్ జీవో అయ్యింది ..ఇపుడు ఆ జీవో ను భట్టి తన శాఖ లో కూడా ఎందుకు అమలు చేయడం లేదనీ మండిపడ్డారు ...గురుకులాల్లో 2 వేల కోట్ల టెండర్లను మఫత్ లాల్ ,నిరంజన్ జైన్ ,రమేష్ జైన్ లకు ఇచ్చారనీ ..ఇపుడు భట్టి విద్యుత్ శాఖ లో 1500 కోట్ల కుంభకోణానికి తెరలేపారు ...భట్టి ఇక తీసుకో చుట్టీ అని అందరూ అంటున్నారనీ సీఎంఓలో ఒక్క ఎస్సీ, ఎస్టీ అధికారి కూడా లేరనీ ..తన దగ్గరకు దళితులు రాకుండా సీఎం రేవంత్ పసుపు నీళ్లు చల్లారా ?విశ్రాంత ఉద్యోగులు, కాంట్రాక్టర్లు సచివాలయంలో భట్టి ఛాంబర్ ఎదుట ధర్నా చేసే పరిస్థితి వచ్చిందనీ కాంగ్రెస్ లో ఉన్న ఎస్సీ నేతలు ముఖ్యమంత్రిని నిలదీయాలిఎస్సీ, ఎస్టీ కాంట్రాక్టర్లకు అవకాశం ఇవ్వాలి... ప్యాకేజీ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఎక్కడ ఏ పని అయినా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కాంట్రాక్టుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలిలేకపోతే ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రజాప్రతినిధులు వచ్చే సారి జనరల్ నియోజకవర్గాల్లో పోటీ చేయాలన్నారు ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన కాంట్రాక్టర్లు కూడా కమిషన్లు ఇవ్వాలని విద్యుత్ శాఖలోని అధికారులు చెప్తున్నారు సబ్ స్టేషన్లకు పిలిచిన టెండర్లు రద్దు చేసే వరకు పోరాడతాం

(ఈ ప్రెస్ మీట్లో కార్పొరేషన్ మాజీ చైర్మన్ రాజీవ్ సాగర్ ,బీ ఆర్ ఎస్ నేతలు కల్వకుర్తి శ్రీనివాస్ యాదవ్ ,కురువ పల్లయ్య వీరబాబు ,రాజు పాల్గొన్నారు )

# టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

మొదటి పేజీ తరువాయి

గ్రామీణ ప్రాంతాల్లో రైతుల పొలాలను సందర్శించి వ్యవసాయ విద్యుత్ సరఫరాకు సంబంధించిన సమస్యలను అధికారులు నేరుగా తెలుసుకున్నారు. వ్యవసాయ ఫీడర్లు, డీటీఆర్‌లు, విద్యుత్ లైన్ల పరిస్థితిని పరిశీలించి రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలను చేపట్టారు.అలాగే డీటీఆర్‌ల వద్ద పేరుకుపోయిన చెత్త, పొదలు, అనవసర మొక్కలను తొలగించి “క్లీన్ అండ్ గ్రీన్ డీటీఆర్” లక్ష్యంతో ప్రత్యేక చర్యలు చేపట్టారు. సబ్‌స్టేషన్లలో నిర్వహణ పనులు, యార్డ్ క్లీనింగ్, పరికరాల తనిఖీలు, భద్రతా ప్రమాణాల అమలును అధికారులు సమీక్షించారు.విద్యుత్ అంతరాయాలకు కారణమవుతున్న దెబ్బతిన్న హెచ్‌ఆర్‌సీ ఫ్యూజ్ బేస్‌లు, బుష్‌రాడ్లు, లూజ్ జంపర్లు, లోడ్ అసమతుల్యత, ఎల్‌టీ కేబుల్ లోపాలు, దెబ్బతిన్న నిర్మాణాలు, చెట్ల కొమ్మల తాకిడితో ఏర్పడే సమస్యలు గుర్తించి వెంటనే సరిదిద్దారు. అనేక ప్రాంతాల్లో డీటీఆర్ నిర్వహణ, లోడ్ బ్యాలెన్సింగ్, కేబుల్ ఫాల్ట్‌ల సవరణ, విద్యుత్ లైన్ల తనిఖీలు చేపట్టారు.ప్రజాబాట సందర్భంగా అధికారులు వినియోగదారులతో నేరుగా సమావేశమై వారి సమస్యలు, సూచనలు తెలుసుకున్నారు. అధిక ఫిర్యాదులు నమోదవుతున్న డీటీఆర్‌లు, ఫీడర్లు, లో-వోల్టేజ్ సమస్యలు, తరచూ అంతరాయాలు ఏర్పడుతున్న ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. స్థానిక ప్రజలతో మమేకమై విద్యుత్ సేవల నాణ్యతపై అభిప్రాయాలను సేకరించారు.గద్వాల, మహబూబ్‌నగర్, రాజేంద్రనగర్, మేడ్చల్, సూర్యాపేట, నల్గొండ, సిద్ధిపేట, మెదక్, కరీంనగర్, హబ్సిగూడ, మౌలాలి, చార్మినార్, నారాయణగూడ, తూప్రాన్, బాలాపూర్, నారపల్లి తదితర ప్రాంతాల్లో డీటీఆర్ నిర్వహణ, చెట్ల కొమ్మల తొలగింపు, కేబుల్ ఫాల్ట్‌ల సవరణ, సబ్‌స్టేషన్ నిర్వహణ, యార్డ్ క్లీనింగ్, విద్యుత్ నెట్‌వర్క్ బలోపేత పనులు చేపట్టారు.ఈ సందర్భంగా సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, “ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని తక్షణ పరిష్కారం అందించడం ప్రజాబాట కార్యక్రమం ప్రధాన లక్ష్యం. విద్యుత్ సరఫరాలో అంతరాయాలను తగ్గించడం, డీటీఆర్లు సబ్‌స్టేషన్లను పరిశుభ్రంగా ఉంచడం, చెట్ల కొమ్మల వల్ల ఏర్పడే అంతరాయాలను నివారించడం, రైతులు మరియు వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ కట్టుబడి ఉంది” అని తెలిపారు.టీజీఎస్పీడీసీఎల్ పరిధిలో ప్రజాబాట కార్యక్రమం ద్వారా విద్యుత్ వ్యవస్థలోని లోపాలను ముందుగానే గుర్తించి పరిష్కరించడం, వినియోగదారుల ఫిర్యాదులను తగ్గించడం, నాణ్యమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడంలో అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు.

# టీజీఎస్పీడీసీఎల్ చరిత్రలోనే అత్యధిక విద్యుత్ డిమాండ్ నమోదు

మొదటి పేజీ తరువాయి

ఇంతకుముందు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 11,828 మెగావాట్లు, ఇది సెప్టెంబర్ 11, 2026న మధ్యాహ్నం 12:44 గంటలకు నమోదైంది. తాజాగా నమోదైన డిమాండ్‌తో ఆ రికార్డు అధిగమించబడింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో సెప్టెంబర్ 28న 4,072 మెగావాట్ల గరిష్ట డిమాండ్ సాయంత్రం 6:42 గంటలకు నమోదవగా, 82.89 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో జీహెచ్ఎంసీ పరిధిలో ఇప్పటివరకు నమోదైన గరిష్ట డిమాండ్ 4,782 మెగావాట్లు, ఇది మే 22, 2026న సాయంత్రం 3:33 గంటలకు నమోదైంది. అదే రోజున 101.07 మిలియన్ యూనిట్ల గరిష్ట విద్యుత్ వినియోగం కూడా నమోదైంది.తెలంగాణ రాష్ట్ర స్థాయిలో కూడా విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది. తెలంగాణ ట్రాన్స్‌కో స్టేట్ లోడ్ డిస్పాచ్ సెంటర్ (రాణజ) వివరాల ప్రకారం సెప్టెంబర్ 28న రాష్ట్రంలో 19,133 మెగావాట్ల గరిష్ట విద్యుత్ డిమాండ్ మధ్యాహ్నం 12:56 గంటలకు నమోదైంది. రాష్ట్రవ్యాప్తంగా 326.70 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదైంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రాష్ట్రంలో నమోదైన గరిష్ట విద్యుత్ డిమాండ్ 19,543 మెగావాట్లు, ఇది సెప్టెంబర్ 9, 2026న ఉదయం 10:41 గంటలకు నమోదైంది.గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అవసరాలకు, రైతులు సాగు చేస్తున్న వరి మరియు ఇతర పంటలకు అవసరమైన విద్యుత్‌ను ప్రభుత్వం నిరంతరాయంగా అందిస్తోంది. వ్యవసాయ రంగంలో పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక కార్యాచరణతో విద్యుత్ సరఫరా కొనసాగుతోంది.తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ రంగంలో చేపడుతున్న ముందస్తు ప్రణాళికలు, సబ్‌స్టేషన్ల సామర్థ్య పెంపు, నెట్‌వర్క్ బలోపేతం, ప్రసార మరియు పంపిణీ వ్యవస్థల ఆధునీకరణ చర్యల ఫలితంగా పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ఎలాంటి అంతరాయం లేకుండా తీర్చగలుగుతున్నామని టీజీఎస్పీడీసీఎల్ అధికారులు తెలిపారు.భవిష్యత్‌లో డేటా సెంటర్లు, ఐటీ పార్కులు, పారిశ్రామిక కారిడార్లు, మెట్రో రైలు విస్తరణ, వ్యవసాయ రంగం పట్టణీకరణ కారణంగా విద్యుత్ అవసరాలు మరింత పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం, ట్రాన్స్‌కో మరియు డిస్కంలు సమగ్ర ప్రణాళికలతో విద్యుత్ మౌలిక వసతుల విస్తరణ, నెట్‌వర్క్ సామర్థ్య పెంపు కార్యక్రమాలను వేగవంతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ ఛైర్మన్ ఓ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్ మాట్లాడుతూ, పెరుగుతున్న విద్యుత్ అవసరాలను ముందస్తు ప్రణాళికలు, నెట్‌వర్క్ బలోపేతం మరియు సమర్థవంతమైన నిర్వహణ ద్వారా విజయవంతంగా తీర్చగలుగుతున్నాం. రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, నిరంతరాయ మరియు విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించడమే మా ప్రధాన లక్ష్యం. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తున్నాం అని తెలిపారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్..

## జెట్ స్పీడ్‌తో దూసుకెళ్తోంది: చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

“పల్లె పండుగ 3.0 కోసం రూ.11,085 కోట్ల నిధులు కేటాయిస్తున్నాం. మన పల్లెల్లో కొత్త వెలుగులు వస్తాయి. పవన్ కల్యాణ్.. గ్రామీణాభివృద్ధిశాఖలో అనేక మార్పులు తెచ్చారు. పంచాయతీరాజ్‌శాఖలో పలు కార్యక్రమాలు చేపట్టి నిత్యం పర్యవేక్షిస్తున్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రెయిన్లు, వీధిలైట్లు ఏర్పాటు చేశాం. ఉదయగిరి నుంచి పల్లెల్లో నవోదయానికి నాంది పలికాం. గ్రామాల్లో పేదరికం తగ్గించేందుకు అనేక చర్యలు చేపట్టాం.ఉదయగిరి నియోజకవర్గం.. పండ్లతోటల హబ్‌గా మారుతుంది. రెండేళ్ల క్రితం ఉన్న పరిస్థితులు మీరంతా గుర్తుంచుకోవాలి. సూపర్‌సిక్స్ హామీలిచ్చి మాట నిలబెట్టుకున్నాం. అనేక కష్టాలున్నా తట్టుకుని పలు పథకాలు అమలు చేస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీశక్తి ద్వారా మహిళలకు అండగా నిలిచాం. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం. స్థానిక సంస్థల్లో మాకు అండగా నిలిచేందుకు మీరంతా సిద్ధంగా ఉన్నారు” అని సీఎం అన్నారు.

# మోదీని ఎదుర్కోలేక ఈసీ, ఈవీఎంలపై నిందలేస్తారా?:

మొదటి పేజీ తరువాయి

సర్ ప్రకియ వల్లే గెలిచామని కేరళ కాంగ్రెస్ నేతలు ప్రకటించిన విషయాన్ని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మర్చిపోయిందా? అని నిలదీశారు.“మోదీ ఎందుకు రాజీనామా చేయాలి? మూడుసార్లు వరుసగా దేశ ప్రజలు అప్రతిహతంగా గెలిపించినందుకు రాజీనామా చేయాలా? దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని, భారతీయుల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నందుకు రాజీనామా చేయాలా? మోదీ ప్రభుత్వాన్ని బ్రిటీష్ పాలనతో పోల్చడం హేయనీయం. భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అపహస్యం చేయడమే.సర్ సిబ్బంది అంతా రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కదా? సర్‌లో పొరపాట్లు దొర్లితే సరిదిద్దుకునే వ్యవస్థ ఉంది. కేంద్రంపై నెపం నెట్టడం దుర్మార్గం. ఇటలీ మూలాలున్న కాంగ్రెస్ నేతలకు భారత ప్రజాస్వామ్యమంటే చులకన. సర్ కొత్త ప్రక్రియ కానేకాదు. గతంలోనూ నిర్వహించారు. సుప్రీంకోర్టు కూడా దీన్ని సమర్థించింది.ఎన్నికల్లో ఎవరు గెలవాలనేది ప్రజలు నిర్ణయిస్తారు. ఎన్నికల్లో ఎవరు ఓటు వేయాలనేది చట్టబద్ధమైన ఓటరు జాబితా నిర్ణయిస్తుంది.

ప్రజాస్వామ్యంలో ఓటు పవిత్రమైనదైతే.. ఓటరు జాబితా కూడా అంతే పవిత్రంగా ఉండాల్సిందే. సర్ ప్రక్రియతో ఎన్నికల సంఘం చేసిన తప్పేమిటి? ఆధారాలుంటే బయటపెట్టండి” అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

# క్యాన్సర్ ఔషధాల అధిక ధరలపై సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటి పేజీ తరువాయి

దిల్లీ: క్యాన్సర్ మందులను అధిక ధరకు విక్రయిస్తుండటంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఔషధాల ధరలపై దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. రిటైలర్లకు కేవలం రూ.2,700కే సరఫరా అవుతున్న ఒక క్యాన్సర్ ఔషధంపై.. రూ.27 వేల ఎంఆర్‌పీ ముద్రించడం దిగ్భ్రాంతికరమని పేర్కొంది. అన్ని మందులపై ఏకరీతిగా 16 శాతం మార్జిన్ ఉండాలని తెలిపింది. అదేవిధంగా తమ మెడికల్ దుకాణాల నుంచే మందులు కొనాలంటూ ఆస్పత్రులు నిర్దేశించడంపై దృష్టి సారించాలని కేంద్రానికి సూచించింది. ఈ విధానం వల్ల సామాన్యుడే నష్టపోతున్నాడని పేర్కొంది.

# కొందరు బాగుపడితేనే అభివృద్ధి కాదు..! మోహన్ భాగవత్

మొదటి పేజీ తరువాయి

కొందరు మాత్రమే బాగుపడటం అభివృద్ధి కాదని ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు సమానంగా అందితేనే అది సాధ్యమవుతోందని తెలిపారు. మహారాష్ట్ర(మీఖష్ఠుతీఖంష్ట్రతీఖ)లోని యవత్మాల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. “ముఖ్యంగా పేదలు, వెనుకబడిన వర్గాలు ఉన్నతస్థాయికి చేరాలి. సమాజంలో అట్టడుగువర్గాలు కూడా సంతోషంగా ఉండాలి. అప్పుడే దేశం సంతోషంగా ఉంటుంది. అభివృద్ధి కేవలం ప్రభుత్వం బాధ్యత మాత్రమే కాదు. ప్రజలు కూడా అందులో భాగస్వాములు కావాలి” అని భాగవత్ పిలుపునిచ్చారు.

“అందరూ ఒకే స్థాయిలో ఉండటం సాధ్యం కాకపోయినప్పటికీ.. ధనికులు, పేదల మధ్య తేడా ఎక్కువగా ఉండకూడదు. ప్రతి ఒక్కరికీ ఆహారం, దుస్తులు, ఇల్లు కనీస సదుపాయాలు అందాలి. విద్య, వైద్యం అందుబాటులో ఉండాలి. అభివృద్ధి కోసం ప్రకృతిని నాశనం చేయడం సరికాదు. దేశంలో సేంద్రియ, మిశ్రమ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం ఇతరులపై ఆధారపడకుండా రైతులు స్వయం సమృద్ధి సాధించాలి” అని సూచించారు.

# ఓ క్రమపద్ధతిలో ప్రజాస్వామ్య పునాదులు ధ్వంసం - సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే

మొదటి పేజీ తరువాయి

ఓటర్ల జాబితా సవరణ లో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అవకతవకలకు ప్రధాని మోదీ నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలన్నారు. ప్రజాస్వామ్య పునాదులను, రాజ్యాంగ బద్ధమైన స్వతంత్ర వ్యవస్థలను ఒక క్రమపద్ధతిలో ధ్వంసం చేస్తున్నారని కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ఆరోపణలు గుప్పించారు. మంగళవారం దిల్లీలో జరిగిన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (జఔజ) సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

“ఎన్నికల జాబితాల్లో మార్పులకు సంబంధించిన సమాచారం మొత్తం బహిర్గతం చేయాలి. రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితాలను సకాలంలో అందించాలి. ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత పెంచాల్సిన అవసరం ఉంది” అని ఖర్గే సూచించారు. ఎన్నికల కమిషన్‌లోని ఇద్దరు కమిషనర్లు.. సీఈసీ చర్యలు ఏకపక్షంగా ఉన్నాయని పేర్కొన్నారని ఖర్గే వెల్లడించారు. ఈ నేపథ్యంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ ఆ పదవిలో కొనసాగడానికి అనర్హుడని వ్యాఖ్యానించారు. సీఈసీ జ్ఞానేష్ కుమార్ భాజపా చేతిలో కీలుబొమ్మలా మారారని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగేందుకు.. ప్రతి భారతీయుడి ఓటుహక్కును కాపాడేందుకు పోరాడాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అవసరమైతే వాటిని సాధించేందుకు కాంగ్రెస్ (జశీఅస్త్రతీవంం) పార్టీ రోడ్లపైకి వచ్చి ఆందోళనలు చేపడుతుందని చెప్పారు. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ(=ఖష్ట్రబశ్రీ +ఖఅన్త్రష)కి అండగా నిలిచిన పార్టీ నేతలు, కార్యకర్తలకు ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు.

# డా.ఆవాల హరిబాబుకు BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభినందనలు

మొదటి పేజీ తరువాయి

ఉస్మానియా విశ్వవిద్యాలయం బీఆర్ఎస్వీ విద్యార్థి నాయకుడు, రాష్ట్ర కార్యదర్శి ఆవాల హరిబాబుకు ఉత్తర తెలంగాణ పాటలు -- సామాజిక చైతన్యం అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఓయూ డాక్టరేట్ ప్రకటించింది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు గారు ఆవాల హరిబాబును హృదయపూర్వకంగా అభినందించారు.

తెలంగాణ కోసం అనేక కేసులు, విద్యార్థి ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ, “ఉత్తరతెలంగాణ పాటలు--సామాజిక చైతన్యం” పై పరిశోధన చేసి డాక్టరేట్ సాధించడం పట్ల కేటీఆర్ అభినందించారు.

విద్యార్థి ఉద్యమం నుంచి పరిశోధనా రంగం వరకు తన ప్రయాణాన్ని కొనసాగిస్తూ డాక్టరేట్ సాధించడం తో పాటు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి విద్యార్థి సమాజానికి, తెలంగాణ సమాజానికి మరింత సేవ చేయాలని కేటీఆర్ ఆకాంక్షించారు.

వారితో పాటు BRSV రాష్ట్ర ఉపాధ్యక్షులు పడాల సతీష్ పాల్గొనారు.

# ఫిజికల్ స్టాకింగ్ కంటే సైబర్ స్టాకింగ్ ఎక్కువైంది

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ.. ఒక నంబర్‌ను బ్లాక్ చేసినా మరో నంబర్ నుంచి పదేపదే కాల్స్, మెసేజ్‌లు చేయడం కూడా స్టాకింగ్‌లో భాగమేనన్నారు. అనుమతి లేకుండా గిఫ్ట్‌లు, బొకేలు పంపడం, మహిళల డీపీలు, ఫొటోలతో నకిలీ సోషల్ మీడియా ఖాతాలు సృష్టించడం, వ్యక్తిగత ఫొటోలు, సమాచారాన్ని దుర్వినియోగం చేసి వేధించడం వంటి చర్యల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా పరిచయం పెంచుకుని నిరంతరం సంప్రదించడం, వెంటపడటం వంటి ఘటనలను తొలిదశలోనే గుర్తించాలని సూచించారు.

మానసిక బలం కూడా అవసరం

మహిళల భద్రతకు చట్టాలు, పోలీసు వ్యవస్థతో పాటు మానసిక బలం కూడా అవసరమని శైలజ అన్నారు. వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు చెప్పాలని సూచించారు. ‘సమాజం ఏమనుకుంటుందో.. బంధువులు ఏమంటారో’ అనే ఆలోచనతో సమస్యను దాచిపెట్టకూడదన్నారు. సమస్యను ముందుగానే గుర్తించి ఫిర్యాదు చేస్తే మరింత తీవ్రం కాకుండా అడ్డుకోవచ్చని తెలిపారు.

హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన

181 మహిళా హెల్ప్‌లైన్, 112 అత్యవసర సేవలు, 1930 సైబర్ నేరాల హెల్ప్‌లైన్ నంబర్లను మహిళలు గుర్తుంచుకోవాలని సూచించారు. శక్తి యాప్‌ను వినియోగించుకోవాలని తెలిపారు.

## శ్రీ శ్రీ చిత్రశాల, ప్రగతి నగర్ సుందరయ్య భవన్ లో ప్రముఖ సినీ దర్శకుడు శ్రీ శిరం సంజీవ్ నాయుడు నిర్మించిన "దారి ఎటు?" లఘుచిత్ర ప్రదర్శన





**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 29:**
హైద్రాబాద్ లోని శ్రీ శ్రీ చిత్రశాల, ప్రగతి నగర్ సుందరయ్య భవన్ లో ప్రముఖ సినీ దర్శకుడు శ్రీ శిరం సంజీవ్ నాయుడు నిర్మించిన "దారి ఎటు?" లఘుచిత్ర ప్రదర్శన వైభవంగా జరిగింది. ప్రముఖ సినీ గీత రచయిత, నటుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ స్వర్ణ నంది, ఉగాది పురస్కారాల గ్రహీత శ్రీ సాదనాల వేంకట స్వామి నాయుడు ఈ లఘు చిత్రం లో ప్రముఖ పాత్ర పోషించారు. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు శ్రీ శిరం సంజీవ్ నాయుడు నీ ,శ్రీ శ్రీ చిత్రశాలకు స్క్రీన్ ను బహూకరించిన ప్రముఖ కవయిత్రి, గాయని శ్రీమతి వనజ బలుసాని గారినీ, చిత్ర నిర్మాతలు, యశోదరా టీవీ ఛైర్మన్ శ్రీ హరనాథ్, యశోద లనూ , చిత్రం లో నటించిన నటీమణులను , టెక్నీషియన్ లను సుందరయ్య భవన్ కన్వీనర్ శ్రీ సి హెచ్ మల్లయాచారి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ సాదనాల నటనను పలువురు వక్తలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డాక్టర్ ప్రేమ్ కుమార్ , శ్రీ కపిల్ సుబ్బారావు, శ్రీ జతీందర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## తంగళ్లపల్లి కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్
## విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్ష

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
రాజన్న సిరిసిల్ల జిల్లా తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో మంజూరు చేయించిన తంగళ్లపల్లి కేంద్రీయ విద్యాలయాన్ని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఒక్కో తరగతి గదిని సందర్శిస్తూ విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు. వారి చదువులు, యోగక్షేమాలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, కోకరిక్యులర్ యాక్టివిటీస్‌లో కూడా చురుకుగా పాల్గొనాలని మంత్రి సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మంత్రి సరదాగా ముచ్చటిస్తూ పాటలు పాడించారు. విద్యార్థులు కూడా ఉత్సాహంగా పాటలు పాడుతూ మంత్రితో తమ ఆనందాన్ని



పంచుకున్నారు. విద్యార్థుల చిరునవ్వులు, వారి ప్రతిభను ప్రోత్సహించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## తెలంగాణ కు పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతం
## -తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
తెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతంగా అభివృద్ధి చెందిందని, హైదరాబాద్ నగరం ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిందని తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. విదేశాల్లో స్థిరపడిన తెలుగు ప్రజలు తమ మాతృభూమితో అనుబంధాన్ని కొనసాగిస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. జర్మనీ పర్యటనలో ఉన్న ఆయన.. ఫ్రాంక్ఫర్ట్లో భారత కాన్సలేట్ జనరల్ కార్యాలయంలో నిర్వహించిన తెలంగాణలో పెట్టుబడి అవకాశాలు, తెలుగు ప్రవాసులతో అనుసంధానం అంశాలపై సమావేశంలో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి డిప్యూటీ ఛైర్మన్ బండ ప్రకాష్ తో కలిసి పాల్గొన్నారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఇన్నోవేషన్, టెక్నాలజీ రంగాల్లో ఉన్న అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు.
ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రపంచంలోని వివిధ దేశాల్లో తెలుగు వారు తమ ప్రతిభతో ఉన్నత స్థానాలకు చేరుకోవడం గర్వకారణమని, వారు జన్మభూమి అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని కోరారు. జర్మనీతో పాటు యూరప్లోని పారిశ్రామికవేత్తలు,



పెట్టుబడిదారులు తెలంగాణలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని ఆయన కోరారు. ప్రవాస తెలంగాణ వాసులు రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను తీసుకురావడంలో వారధిగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ నరసింహాచార్యంలు, అసెంబ్లీ సెక్రెటరీ ఆర్. తిరుపతి, లేజిస్లేచర్ ప్రతినిధి బృందం సభ్యులు, భారత కాన్సులేట్ అధికారులు, తెలుగు ప్రవాసులు తదితరులు పాల్గొన్నారు.

## రాముడిని-శివుడిని విభజించే రాజకీయాలకు స్వస్తి పలకాలి..
## దేవుళ్లను పేద-ధనికలుగా విభజించడం సమాజాన్ని చీల్చే ప్రయత్నమే: డా. శ్రీరామ్ వెంకటేష్..

**తార్నాక, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29 :**
శ్రీరాముడు-శివుడిని పేద-ధనికలుగా విభజిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతాయుతమైన రాజకీయ భాషకు విరుద్ధంగా ఉన్నాయని బీజేపీ మహంకాళి సికింద్రాబాద్ జిల్లా ఇంటెలెక్చువల్ సెల్ కన్వీనర్ డా. శ్రీరామ్ వెంకటేష్ అన్నారు. రేవంత్ రెడ్డి ఇటీవల శ్రీరాముడిని ధనికులకు, శివుడిని పేదలకు ప్రతీకగా పేర్కొనడంతో పాటు ఉత్తర-దక్షిణ, ఆర్య-ద్రావిడ అంశాలను ప్రస్తావించినట్లు మీడియా సంస్థలు నివేదించాయి. ఈ సందర్భంగా డా. శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న వ్యక్తి చేసే ప్రతి వ్యాఖ్యకు ప్రజల్లో ప్రభావం ఉంటుందని, అలాంటి హోదాలో ఉన్న వ్యక్తి సమాజాన్ని కలిపే మాటలు మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు. శ్రీరాముడిని ధనికులకు, పరమశివుడిని పేదలకు ప్రతీకగా చూపడం ద్వారా దేవుళ్లను కూడా రాజకీయ గీతలతో విభజించే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. భక్తికి పేద-ధనిక, కులం, ప్రాంతం అనే భేదాలు ఉండవని స్పష్టం చేశారు. తెలంగాణలో భద్రాచలం శ్రీరాముడి క్షేత్రం కాగా, వేములవాడ రాజన్న క్షేత్రం కూడా ప్రజల విశ్వాసానికి ప్రతీకగా ఉందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు శ్రీరాముడినీ, పరమశివుడినీ సమాన భక్తితో ఆరాధిస్తారని తెలిపారు. రాజకీయ పోటీ అభివృద్ధి, సంక్షేమం, ఉపాధి, విద్య, వైద్యం వంటి ప్రజా సమస్యలపై ఉండాలే తప్ప, ఆధ్యాత్మిక విశ్వాసాలను రాజకీయ విభజనకు ఉపయోగించడం సరికాదన్నారు. శ్రీరాముడు ఒక



వర్గానికి, శివుడు మరో వర్గానికి చెందిన దేవుళ్లు కాదని డా. శ్రీరామ్ వెంకట్ అన్నారు. రాముడు-శివుడు భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో భక్తి, ధర్మం, త్యాగానికి ప్రతీకలని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న వ్యక్తి నుంచి తెలంగాణ ప్రజలు విభజనకు దారితీసే వ్యాఖ్యలు కాకుండా సమైక్యత, సోదరభావం, అభివృద్ధికి సంబంధించిన సందేశాలను ఆశిస్తున్నారని తెలిపారు. రాముడిని-శివుడిని విడదీయడం కాదు.. తెలంగాణ ప్రజలను కలిపే మాటలు మాట్లాడాలి. దేవుళ్లను పేద-ధనికలుగా విభజించే వ్యాఖ్యలను పునరాలోచించాలి అని డా. శ్రీరామ్ వెంకట్ అన్నారు.

## కొంగరకుర్దు- ఏ లో కాంగ్రెస్, బీఆర్ఎస్ భూ మాఫియా
## ఆ భూములు రైతులకే దక్కాలి

**-అధికార, ప్రతిపక్ష ముఖ్య నాయకులు వక్ఫ్ భూములు కొట్టేస్తున్నారు**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత ఆర్గనైజ్డ్ గా భూ మాఫియా పెద్ద ఎత్తున భూములు కబ్జా పెడుతోందని, కొంగరకుర్దులో ఉన్న 580 ఎకరాల వక్ఫ్ భూమిలో ఇప్పటికే 150 ఎకరాలు భూ మాఫియా చెరలోకి వెళ్లిపోయిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం రంగారెడ్డి జిల్లా కొంగరకుర్దు - ఏ గ్రామ భూ బాధితులతో కలసి కవిత మీడియాతో మాట్లాడుతూ, కొంగరకుర్దులోని సర్వే నంబర్లు 2 నుంచి 400 వరకు ఉన్న 580 ఎకరాల భూమి వక్ఫ్ బోర్డుకు చెందుతుందని 2007లోనే గెజిట్ ఇచ్చి 22ఏ లో చేర్చారని పేర్కొన్నారు. 2022లో ఈ భూములపై మాఫియా కన్ను పడింది.. ఒక రైతు 58 ఎకరాల్లో పంటలు సాగు చేస్తే మూడు జేసీబీలతో ఆ పంటను ధ్వంసం చేసి లే అవుట్ చేశారని వివరించారు. బిహార్, ఉత్తర ప్రదేశ్ లో ఎంతటి దౌర్జన్య పరమైన రాజ్యం సాగుతుందో కొంగరకుర్దులో అంతే దౌర్జన్యం గా రైతులు సాగుచేసుకుంటున్న భూములు లాక్కున్నారని మండిపడ్డారు. భూ మాఫియా ఆగడాలపై రెవెన్యూ, పోలీస్ అధికారులకు రైతులు ఫిర్యాదు చేసినా కనీసం కేసులు కూడా నమోదు చేయడం లేదన్నారు. కొంగరకుర్దు గ్రామంతో సంబంధం లేని వారి పేర్లతో ఓఆర్సీ లు సృష్టించి వాటితో కోర్టుల్లో కేసులు వేసి అనుకూలంగా జడ్జిమెంట్ లు తెచ్చుకొని రిజిస్ట్రేషన్ లు చేయించుకుంటున్నారని ధ్వజమెత్తారు 2022



లో 22ఏ లో ఉన్న కొంగరకుర్దు భూములు రిజిస్ట్రేషన్ అయ్యాయి.. దానికి సంబంధించిన అన్ని రికార్డులు ప్రభుత్వం దగ్గర ఉన్నాయని ఆమె తెలిపారు.
అర్బన్ క్రెస్ట్, సిటీ గ్రాండ్ ఎన్ క్యూ వెంచర్స్ అనే సంస్థలు ఇక్కడ భారీ వెంచర్లు వేశాయి.. 2022 తర్వాత ఇక్కడ జరిగిన అన్ని రిజిస్ట్రేషన్లను రద్దు చేయాలని కవిత డిమాండ్ చేశారు. నిషేధిత జాబితాలో ఉన్న భూముల్లో లే అవుట్ పర్మిషన్ ఎలా ఇచ్చారు.. హెచ్ఎండీఏ కమిషనర్ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. నేడు కూడా కొంగరకుర్దు భూముల్లో నిషేధిత జాబితాలో ఉన్నట్టు ప్రభుత్వ రికార్డు లే స్పష్టం చేస్తున్నాయని ఆమె పేర్కొన్నారు ఆ భూముల్లో సాగు చేసుకుంటున్న రైతులు, వక్ఫ్ బోర్డుకు మధ్య కోర్టులో న్యాయ వివాదం కొనసాగుతుంది.. కోర్టు తీర్పు వస్తే అది వక్ఫ్ బోర్డుదా, రైతులదా అనేది తేలుతుందని ఆమె స్పష్టం చేశారు. అర్బన్ క్రెస్ట్, సిటీ గ్రాండ్ ఎన్ క్యూ వెంచర్స్ ఇకపై ఒక్క గజం భూమిలో వెంచర్ ఎక్స్ టెండ్ చేసినా రంగారెడ్డి కలెక్టర్ ను, రాష్ట్ర ప్రభుత్వాన్ని కోర్టుకు లాగుతానని హెచ్చరించారు.
కొంగరకుర్దు రైతులను రెండు నిర్మాణ సంస్థలు భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని కవిత ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు కలిసి రూ.5 వేల కోట్ల విలువైన 580 ఎకరాల భూమిని కొట్టేస్తున్నారన్నారు. బందిపోటు దొంగలు కూడా ఇలా పగటి పూట దొంగతనం చేయరని చెప్పారు
సాక్షిలో మాఫియాకు వ్యతిరేకంగా ముందు రోజు ఆర్టికల్ వచ్చింది.. ఆ తెల్లారే రైతులకు వ్యతిరేకంగా స్టోరీ రాసింద్రు.. నేను ఈ మధ్య తెలుసుకున్న రామన్న - జగనన్న దోస్తులు అయ్యింద్రని.. అందుకే ముందు రోజు భూ మాఫియా కు వ్యతిరేకంగా వార్త వస్తే.. తెల్లారే దాన్ని రైతులకు వ్యతిరేకంగా మార్చింద్రు .. అంటే దీని వెనుక ఏ శక్తులు ఉన్నాయని అనుమానం వ్యక్తం చేశారు. కొంగరకుర్దు భూముల విషయంలో తన సంతకాలు ఫోర్జరీ చేశారని.. ఆ డాక్యుమెంట్లు యాక్సెప్ట్ చేయొద్దని బాలమయా దేవి అనే ఐఏఎస్ ఆఫీసర్ ప్రభుత్వానికి లేఖ రాసింది అని కవిత పేర్కొన్నారు.
ఒక్క రోజు నమస్తే తెలంగాణలో, సాక్షిలో ఆర్టికల్స్ రాసిన తర్వాత ఎందుకు కాంప్రమైజ్ అయ్యారు.. బీఆర్ఎస్ పార్టీ సమాధానం చెప్పాలని కవిత సవాల్ విసిరారు. నర్సమ్మ అనే రైతు భూమికి లక్ష్మీ అనే పేరుతో ఓఆర్సీ తెచ్చుకున్నారు.. ఇలాంటి అక్రమాలు ఎన్నో కొంగరకుర్దులో జరిగాయని వివరించారు. వెంటనే ఆ రిజిస్ట్రేషన్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో కొన్ని ఇండ్లే బంగారం అయ్యాయని, తాను చెప్పిన దానికి ఈ కొంగరకుర్దు భూములు కూడా సాక్ష్యంగా నిలుస్తున్నాయని కవిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించాలని కవిత డిమాండ్ చేశారు.

## ఓయూలో పట్టణీకరణపై పరిశోధన పద్ధతుల కోర్సు ప్రారంభం..
## ఐసీఎస్ఎస్ఆర్ నిధులతో పది రోజుల జాతీయ స్థాయి కోర్సు..

**ఉస్మానియా యూనివర్సిటీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29 :** ఉస్మానియా యూనివర్సిటీ రీజినల్ సెంటర్ ఫర్ అర్బన్ అండ్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్ (ఆర్ క్యూస్) లో "అర్బనైజేషన్ అండ్ అర్బన్ ఎన్విరాన్‌మెంట్" అంశంపై ఐసీఎస్ఎస్ఆర్ నిధులతో నిర్వహిస్తున్న పది రోజుల రీసెర్చ్ మెథడాలజీ కోర్సు సోమవారం ప్రారంభమైంది. ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపిఈ), ఆర్ క్యూస్ సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 8 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. దేశంలోని వివిధ రాష్ట్రాలు, విశ్వవిద్యాలయాలకు చెందిన పరిశోధకులు, స్కాలర్లు ఇందులో పాల్గొంటున్నారు. ప్రారంభ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం మాట్లాడుతూ వేగంగా మారుతున్న పట్టణ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అంతరశాఖ, ఆధారిత పరిశోధన అవసరమని అన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ రవాణా, ట్రాఫిక్ రద్దీ, ఫస్ట్ అండ్ లాస్ట్ మైల్ కనెక్టివిటీ, ఘన



వ్యర్థాల నిర్వహణ, సుస్థిర పట్టణాభివృద్ధి వంటి సవాళ్లపై సమగ్ర దృష్టి అవసరమని పేర్కొన్నారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సమగ్ర మొబిలిటీ మోడల్ ప్రస్తుత అవసరమని తెలిపారు.పరిశోధననువాస్తవ పట్టణ సమస్యలకు అనుసంధానించి, ఫలితాలను ఆచరణాత్మక పరిష్కారాలుగా మలచాలని సూచించారు. ఐపిఈ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస మూర్తిపీహెచ్‌డీపరిశోధకులు తమ మార్గదర్శకుల పట్ల వృత్తిపరమైన, నైతిక బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఆర్క్యూస్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి. శ్రీనగేష్ మాట్లాడుతూ వీసీ



ప్రొఫెసర్ కుమార్ మొలుగరం నాయకత్వంలో పరిశోధనగ్రాంట్లు, పీహెచ్‌డీ స్కాలర్లు, అధ్యాపకులకు సంస్థాగత సహకారం అందిస్తూ పరిశోధనా వాతావరణాన్ని బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. కోర్సు డైరెక్టర్ డాక్టర్ అనుపమా దూబే కార్యక్రమానికి ఐసీఎస్ఎస్ఆర్ అందిస్తున్న ఆర్థిక సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. కోర్సులో పరిమాణాత్మక, గుణాత్మక పరిశోధనా పద్ధతులు, జీఐఎస్, స్పేషియల్ అనాలిసిస్, ఫీల్డ్ రీసెర్చ్, ఇంటర్వ్యూలు, ఫోకస్ గ్రూప్ డిస్కషన్స్, డేటా విశ్లేషణ, అకడమిక్ రైటింగ్ వంటి అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

## ఎంత ఎత్తుకు ఎదిగినా క్రిందికి చూడటం.

**ట్రైనేట్ న్యూస్ శశిమోహన కాంతి కిరణం ...**



మర్చిపోకూడదు... మానవ జీవితంలో ప్రతి ఒక్కరూ కోరుకునేది ప్రతి విషయంలోనూ విజయం, పొందాలనుకునేది ఉన్నత స్థానం.
దానికి నిరంతర శ్రమ, లక్ష్యం వదలని పట్టుదల ఈ రెండు చాలా అవసరం. కానీ ఒక్కోసారి విజయం అహంకారాన్ని తెస్తుంది. మనిషి తాను వచ్చిన దారిని, తన ఎదుగుదలకు కారణమైన వ్యక్తులను మర్చిపోతూ ఉంటాడు. అది చాలా ఘోరమైన తప్పు.
మనిషి ఎంత ఎదిగినా, తాను ఏ స్థాయి నుండి వచ్చిందీ మరచిపోకూడదు . తాను ఎక్కిన తొలి మెట్టు గుర్తు ఉంచుకోవాలి . ఎదుగుదల అంటే హోదాలో ,అంతస్థులో ,ఆస్తిలో అన్నమాట . భగవంతుని సృష్టిలో ఎవరి స్థితి ఎలా మారేది ఎవరికీ తెలియదు. .ఓడలు బళ్ళు అవుతాయి.బళ్ళు ఓడలు అవుతాయి.
"ఎంత ఎత్తుకు ఎదిగినా క్రిందికి చూడటం మర్చిపోకూడదు" అంటూ ఉంటారు పెద్దలు. ఇది కేవలం ఒక సామెత కాదు. ఒక వ్యక్తి సంస్కారానికి ,ఉత్తమ వ్యక్తిత్వానికి నిలువుట అద్దంలాంటిది. ఇక్కడ కిందకి చూడటం అంటే ఎవరిని తక్కువ చేసి చూడటం లేకపోతే హేళన చేయటం కాదు. ఆ వ్యక్తి ఏ స్థితి నుండి తన ప్రయాణం మొదలైందో ఆ గతాన్ని గుర్తుంచుకోవాలి. సమాజంలో తనకంటే వెనకబడి ఉన్న వారిని ,నిరుపేదలను, కష్టాల్లో ఉన్నవారిని ఆదరించటం ,తాను ఎక్కడి నుండి వచ్చాడో గుర్తు ఉంచుకోవడం చాలా అవసరం.ఈరోజు రాజు రేపు సేవకుడు అన్నదాంట్లో సందేహం లేదు.
రామాయణ,మహాభారతాలు అందుకు ప్రామాణికాలు.సాక్షాత్తూ దేవదేవునికే తప్పలేదు కష్టాలు. రెండు అవతారాలలోను .శ్రీకృష్ణుని అండ ఉన్న పాండవులకే తప్పలేదు అరణ్యవాస కష్టాలు,ఏడాది పాటు పరదాస్యం లో గడిపారు.
శ్రీకృష్ణ దేవరాయలు కూడా సింహాసనం ఎక్కేవరకు సామాన్యుడుగానే బ్రతికాడు.
ఇలా ఎందరో వున్నారు.
నాకేంటి,నేనేంటి అని అహంకరించిన వారు ఏనాటికీ బాగుపడరు.నేనేంటి అని గ్రహించిన వారికి జన్మ సాఫల్యత లభిస్తుంది.ఈరోజు మనం అనుభవిస్తున్నవి ఏవైనా కానీ, అవి అన్ని పూర్వజన్మ కర్మఫలాలే. మంచిగానీ చెడు గానీ ,ఏవైనా సరే.
జీవితంలో ఎదిగిన ప్రతి మనిషి వెనుక ప్రత్యక్షంగానో ,పరోక్షంగానో ఎందరిదో శ్రమ ఉంటుంది. తాము ఎదిగాం కదా అని మనిషి తన గతాన్ని, తన మూలాల్ని, తన తల్లిదండ్రులని, తనకు విద్య నేర్పిన గురువులను, తనకు సహాయం చేసిన వ్యక్తులను మరువకూడదు. విజయం సాధించినప్పుడు వారందరినీ గౌరవించాలి. కనీసం వాటిని తలచుకొని
అవకాశాన్ని బట్టి సత్కరించుకోవాలి.
అంతేకాదు తాను నేర్చుకున్న పాఠాలతో కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడం, తమ వారిని బాగా చూసుకోవడం అన్నవి చాలా అవసరం. అంతేగాని అధికారం, సంపద చేతికి రాగానే తోటి మనుషులను చిన్న చూపు చూడటం మూర్ఖత్వం అనిపించుకుంటుంది .ఈ విషయంలో చరిత్ర ఎన్నో పాఠాలు నేర్పుతుంది ప్రపంచ చరిత్రను పరిశీలిస్తే ,వినమ్రతతో మెలిగిన వారి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతారు.
ఉదాహరణకు టాటా సామ్రాజ్య అధినేత రతన్ టాటా, తన సంపద యావత్తును సమాజ శ్రేయస్సు కోసమే ఖర్చు చేస్తూ ఎంతో నిరాడంబరంగా జీవించారు. భరతమాత ముద్దుబిడ్డ అబ్దుల్ కలాం కూడా శాస్త్రవేత్తగా, దేశ ప్రథమ పౌరుడిగా అత్యున్నత స్థానానికి ఎదిగినా చివరి శ్వాస వరకు విద్యార్థులతో సామాన్య ప్రజలతో ఎంతో వినయంగా గడిపారు.
ఎంతో అహంకారంగా, ఈ సూత్రానికి వ్యతిరేకంగా ప్రవర్తించిన దుర్యోధనుడు, కంసుడు వంటి వారు కాల గర్భం లో. కలిసి పోయారు.
ఈ సత్యాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలి.
ఈజన్మ బాగుంటే అది నీవు గతజన్మలో చేసుకున్న పుణ్యం. అదే మళ్లీ మళ్లీ చేయండి.ఈజన్మలో కష్టపడితే అది గత జన్మలో చేసిన పాపం. అది అర్థం చేసుకొని వచ్చే జన్మకోసం మంచి చేయండి.ఏదైనా మీది మీకే.
నింగిని తిరిగేవాడు ఏనాటికైనా నేలకు(క్రిందకు)రాక తప్పదు.ఈ సత్యం గ్రహించండి.
మంగళం భవతు శుభోదయం..శశిబాల

# ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా అధికార ప్రతినిధిగా సుంకరి భానుమతి..

## బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్న భానుమతి..





**సికింద్రాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29** : బీజేపీ ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా అధికార ప్రతినిధిగా సుంకరి భానుమతి నియమితులయ్యారు. ఈ మేరకు బర్కత్ పురలోని బీజేపీ సిటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహంకాళి జిల్లా బీజేపీ అధ్యక్షుడు భరత్ గౌడ్, ఓబీసీ మోర్చా మహంకాళి జిల్లా అధ్యక్షుడు సురేష్ చేతుల మీదుగా ఆమె నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు సుంకరి భానుమతికి అభినందనలు తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, ఓబీసీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి భానుమతి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ఓబీసీ మోర్చా కార్యకలాపాల విస్తరణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

# ఢిల్లీ ప్రజలకు బారాపుల్లా ఎలివేటెడ్ రోడ్ ఫేజ్--3 అంకితం

## రూ.1,635 కోట్లతో నిర్మించిన ప్రాజెక్టును ప్రారంభించిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా

**తూర్పు--దక్షిణ ఢిల్లీ మధ్య సిగ్నల్ రహిత ప్రయాణ సౌకర్యం**
**రూ.1,941 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు**



**ఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):**
దేశ రాజధాని ఢిల్లీలో రవాణా అనుసంధానాన్ని బలోపేతం చేయడంతోపాటు ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు రూ.1,941 కోట్లకుపైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు కేంద్ర హోంమంత్రి, సహకార శాఖ మంత్రి అమిత్ షా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. రూ.1,635 కోట్ల వ్యయంతో నిర్మించిన బారాపుల్లా ఎలివేటెడ్ రోడ్ ఫేజ్--3ను ఢిల్లీ ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా అమిత్ షా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ఢిల్లీ రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, నగర ప్రజల ప్రయాణాన్ని సులభతరం చేయడమే ఈ ప్రాజెక్టుల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. బారాపుల్లా ఎలివేటెడ్ రోడ్ మూడో దశ అందుబాటులోకి రావడంతో తూర్పు ఢిల్లీ, దక్షిణ ఢిల్లీ ప్రాంతాల మధ్య సిగ్నల్ రహిత రవాణా సౌకర్యం ఏర్పడుతుందని తెలిపారు.

ఈ మార్గం ద్వారా వాహనదారుల ప్రయాణం సాఫీగా సాగడంతోపాటు ట్రాఫిక్ రద్దీ నుంచి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రయాణ సమయం కూడా గణనీయంగా తగ్గుతుందని అమిత్ షా వెల్లడించారు. ఢిల్లీ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో పెట్టుకుని రహదారులు, ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌ల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మోదీ మిల్--సావిత్రి సినిమా ఫ్లైఓవర్, లోనీ అండర్‌పాస్ నిర్మాణ పనులకు కూడా అమిత్ షా శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ సమస్యలు తగ్గి, ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నూతన రహదారి ప్రాజెక్టులతో ఢిల్లీలోని ప్రధాన ప్రాంతాల మధ్య ప్రయాణం మరింత వేగవంతంగా, సురక్షితంగా మారుతుందని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. బారాపుల్లా ఎలివేటెడ్ రోడ్ ఫేజ్--3 ప్రారంభం రాజధాని రవాణా మౌలిక వసతుల అభివృద్ధిలో మరో ముఖ్యమైన ముందడుగుగా నిలవనుంది.

# స్వచ్ఛంద రక్తదానం ప్రాణాలను కాపాడే మహోన్నత సేవ

## కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**ప్రారంభించిన కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు**



**ఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):**
సామాజిక బాధ్యత, ప్రజా సంక్షేమంపై తన నిబద్ధతను చాటుతూ కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని నిర్వహించింది. మంత్రిత్వ శాఖకు చెందిన ప్రజారోగ్య (పట్టణ) విభాగం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని సంకల్ప్ భవన్ ప్రాంగణంలో మంగళవారం ఈ శిబిరం విజయవంతంగా జరిగింది.

రక్తదాన శిబిరాన్ని కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి తోఖన్ సాహు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణాలను కాపాడే మహోన్నతమైన మానవతా సేవ అని పేర్కొన్నారు. శిబిరంలో స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన వారిని అభినందించారు. ఇటువంటి మానవతా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ నిరంతరం సహకరించాలని పిలుపునిచ్చారు.

కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అదనపు డైరెక్టర్ జనరల్ (పట్టణ ఆరోగ్య సేవలు) రంజిత్ కుమార్ తివారీ ప్రత్యేక చొరవతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాతలు ఉత్సాహంగా పాల్గొనడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

స్వచ్ఛంద రక్తదానం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఉన్న అనేకమంది ప్రాణాలను కాపాడవచ్చని రంజిత్ కుమార్ తివారీ తెలిపారు. ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఇతరుల ప్రాణరక్షణ కోసం ముందుకు రావడం గొప్ప సేవాభావానికి నిదర్శనమన్నారు. శిబిరంలో పాల్గొన్నవారు ప్రదర్శించిన సేవా స్ఫూర్తిని ఆయన ప్రశంసించారు.

ప్రజల్లో స్వచ్ఛంద రక్తదానంపై అవగాహన పెంపొందించడం, అవసరమైన వారికి సకాలంలో రక్తం అందేలా చేయడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో మానవతా దృక్పథాన్ని, పరస్పర సహకార భావాన్ని మరింత బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు.

# ఘనంగా ప్రముఖ జర్నలిస్ట్ భడితేపూడి కృష్ణ జన్మదిన వేడుకలు





**చిక్కడపల్లి ట్రైనెట్ న్యూస్ 29 :**
ప్రముఖ జర్నలిస్ట్ భడితేపూడి కృష్ణ జన్మదిన వేడుకలు పాత్రికేయుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్ట్ రాయప్రోలు రమణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణ జర్నలిస్టుగా అనేక దశాబ్దాలుగా పత్రికా రంగానికి విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు అఖిలేష్, శ్రీనివాస్, సతీష్ యాదవ్, కావేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు .

# ఈ ఖరీఫ్‌లో పప్పుధాన్యాల సాగు వృద్ధిలో 36% తో దేశంలోనే రెండో స్థానంలో నిలిచిన తెలంగాణ

**-రబీ సదస్సులో తెలంగాణ రాష్ట్ర అవసరాలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లిన మంత్రి తుమ్మల**
**-క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని గతంలో ఉన్న 44 శాతానికి పునరుద్ధరించాలి : మంత్రి తుమ్మల**
**-పామాయిల్ ధరపై ప్రత్యేక కమిటీ వేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్**
**-ఎల్‌నినో, కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు మొక్కజొన్న, జొన్నను పీఎస్ఎస్ పరిధిలోకి తీసుకురావాలి : మంత్రి తుమ్మల**
**లోటు, తీవ్ర లోటు వర్షపాత మండలాలకు ప్రత్యేక కేంద్ర సాయం అందించాలి : మంత్రి తుమ్మల**



**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
పంటల వైవిధ్యీకరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో ఈ ఖరీఫ్‌లో పప్పుధాన్యాల సాగులో గత ఏడాది ఖరీఫ్ కంటే 36% అధికంగా సాగుచేసి తెలంగాణ దేశంలోనే రెండో స్థానంలో నిలిచిందని మంత్రి తుమ్మల తెలిపారు. జాతీయ రబీ సదస్సులో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధిస్తున్న ప్రగతితో పాటు రైతుల ప్రయోజనాల కోసం చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. పంటల వైవిధ్యీకరణ, వాతావరణ మార్పులను ఎదుర్కొనే వ్యవసాయం, డిజిటల్ వ్యవసాయం, వ్యవసాయ మౌలిక వసతులు, రైతులకు రుణ సదుపాయాలపై తెలంగాణలో అమలు చేస్తున్న చర్యలను కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు.

ఎల్‌నినో ప్రభావం, వర్షపాతంలో మార్పులు, దీర్ఘకాలిక పొడి పరిస్థితులు వంటి సవాళ్లను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పంటల వైవిధ్యీకరణకు ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. ఇందులో భాగంగానే పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించడంతో 36% వృద్ధితో తెలంగాణ ముందువరసలో నిలిచిందని తెలిపారు. ప్రస్తుతం ఎల్‌నినో, కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులకు అండగా నిలిచేందుకు మొక్కజొన్న, జొన్నను ధరల మద్దతు పథకం (పీఎస్‌ఎస్ ) పరిధిలోకి తీసుకురావాలని మంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోని అనేక మండలాలు లోటు, తీవ్ర లోటు వర్షపాత పరిస్థితులను ఎదుర్కొంటున్నాయని మంత్రి తెలిపారు. రాష్ట్ర సగటు వర్షపాతం ఆధారంగా కాకుండా మండలాల స్థాయిలో నెలకొన్న వాస్తవ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని, లోటు, తీవ్ర లోటు వర్షపాత మండలాలకు ప్రత్యేక కేంద్ర సహాయంఅందించాలని కోరారు. సూక్ష్మ సాగునీరు, రక్షిత సాగునీరు, నీటి సంరక్షణ నిర్మాణాలకు ప్రత్యేక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఆయిల్‌పామ్ సాగు విషయంలో తెలంగాణ రైతులు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పిలుపునకు సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో అదనంగా దాదాపు 1.10 లక్షల హెక్టార్లలో ఆయిల్‌పామ్ సాగు విస్తరించిందని, సుమారు 72 వేల మంది కొత్త రైతులు ఆయిల్‌పామ్ సాగులోకి వచ్చారని వివరించారు. ఆయిల్‌పామ్ దీర్ఘకాలిక పంట కావడంతో రైతులకు స్థిరమైన, గిట్టుబాటు ధరలు ఎంతో ముఖ్యమని, రైతుల్లో నమ్మకాన్ని కొనసాగించేందుకు కేంద్రం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయిల్‌పామ్ రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని క్రూడ్ పామ్ ఆయిల్ దిగుమతి సుంకాన్ని గతంలో ఉన్న 44 శాతానికి పునరుద్ధరించాలని మంత్రి తుమ్మల కేంద్రాన్ని కోరారు. దేశీయంగా ఆయిల్‌పామ్ సాగును ప్రోత్సహిస్తూ రైతులను ఈ దీర్ఘకాలిక పంట వైపు తీసుకెళ్తున్న సమయంలో దిగుమతుల విధానం కూడా రైతులకు అనుకూలంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. దీనిపై స్పందించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ఆయిల్‌పామ్ ధరలపై ప్రత్యేక కమిటీని నియమించి రైతుల సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి తుమ్మల తెలిపారు.

తెలంగాణలో మట్టి ఆరోగ్య పరీక్షల లక్ష్యాన్ని ప్రస్తుతమున్న సుమారు లక్ష నుంచి రెండు లక్షల నమూనాలకు పెంచాలని మంత్రి కోరారు. శాస్త్రీయ మట్టి పరీక్షల ద్వారా సమతుల్య ఎరువుల వినియోగం, సాగు ఖర్చుల తగ్గింపు, ఉత్పాదకత పెంపునకు అవకాశం ఉంటుందని తెలిపారు.

తెలంగాణలో 33 జిల్లాలు ఉండగా ప్రస్తుతం 16 కృషి విజ్ఞాన కేంద్రాలు మాత్రమే ఉన్నాయని మంత్రి తెలిపారు. వ్యవసాయ పరిశోధన, విద్య ద్వారా అభివృద్ధి చెందుతున్న కొత్త సాంకేతిక పరిజ్ఞానం వేగంగా రైతులకు చేరాలంటే వ్యవసాయ విస్తరణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణకు అదనంగా 16 కృషి విజ్ఞాన కేంద్రాలను మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వం, ఐసీఏఆర్‌ను కోరారు.

కొడంగల్‌లో అగ్రి బిజినెస్ పార్క్, సెమీ-అరిడ్ హార్టికల్చర్ క్రాప్స్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం డీపీఆర్‌లను సమర్పించిందని మంత్రి తెలిపారు. ఈ రెండు కీలక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని కోరారు. రైతులకు కేవలం విత్తనాలు, ఎరువులు మాత్రమే కాకుండా సాంకేతిక పరిజ్ఞానం, నేల ఆరోగ్య సమాచారం, సకాలంలో రుణాలు, శాస్త్రీయ సలహాలు, నీటి పొదుపు విధానాలు, వ్యవసాయ విస్తరణ సేవలు, మౌలిక వసతులు, నమ్మకమైన మార్కెట్లు అవసరమని మంత్రి పేర్కొన్నారు. పరిశోధన, వ్యవసాయ విద్య, విస్తరణ వ్యవస్థలు సమన్వయంతో పనిచేసినప్పుడే కొత్త సాంకేతిక పరిజ్ఞానం రైతులకు వేగంగా చేరుతుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన ప్రత్యేక అవసరాలను కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అవసరమైన సహకారం అందించాలని మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

# పేదల కన్నీటికి విలువ కట్టలేం.. ఏడాదిలోపే ఇందిరమ్మ ఇళ్ల తాళాలు అందిస్తాం

## పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదవాడి కష్టం తెలిసిన ఇందిరమ్మ ప్రభుత్వమని, పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పేదవాడు తన జీవితకాలంలో ఒక్కసారైనా సొంత ఇంటిని చూసుకోవాలన్న ఆకాంక్షను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. క్యూఆర్/కోర్ ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల భూములను గుర్తించి, వాటిని హౌసింగ్ శాఖకు బదలాయించి పేదల కోసం గ్రౌండ్ ప్లస్ టెన్ అంతస్తుల అపార్ట్‌మెంట్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. నాంపల్లి శాసనసభ నియోజకవర్గంలోని రెడ్ హిల్స్ లో మంగళవారం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి సహచర మంత్రి అజారుద్దీన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. మహానగరంలో ఒక్కో ఎకరం భూమి విలువ రూ.200 కోట్లు, రూ.250 కోట్లు ఉన్నా.. ఆ భూమి ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడం కంటే పేద కుటుంబానికి ఒక సొంత ఇల్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. ఈరోజు పారదర్శకంగా నిర్వహించిన డ్రాలో 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, మిగిలిన వారికి రెండో, మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్లు అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోని మొత్తం 20 నియోజకవర్గాల్లో భూములను గుర్తించామని, సుమారు 16--17 ప్రాంతాల్లో టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.

**ఏడాదిలోపే ఇంటి తాళాలు**

ప్రస్తుతం నిర్మిస్తున్న ఒక్కో అపార్ట్‌మెంట్ విలువ సుమారు రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంటుందని మంత్రి తెలిపారు. రెండు, మూడు సంవత్సరాల సమయం తీసుకోకుండా ఒక ఏడాదిలోపే నిర్మాణాలు పూర్తి చేసి, ఇదే వేదిక నుంచి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

గతంలో మాదిరిగా కేవలం సర్టిఫికెట్లు ఇచ్చి వదిలేయకుండా.. అవసరమైతే పిల్లల చదువులు, వివాహాలు వంటి కుటుంబ అవసరాల కోసం రుణం పొందే అవకాశం ఉండేలా ఇళ్లను రూపాయి కమిషన్ లేకుండా, రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా నేరుగా లబ్ధిదారుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం**

టవర్స్‌లో నివసించే కుటుంబాలకు డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. నిర్మాణ ప్రాంతంలోని డ్రైనేజీని మెయిన్ ట్రంక్ లైన్‌కు అనుసంధానం చేసే బాధ్యతను హౌసింగ్ శాఖ తీసుకుంటుందని తెలిపారు.

ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల భాగస్వామ్యాన్ని కూడా నిర్ధారిస్తామని చెప్పారు. వారానికి ఒక రోజు లబ్ధిదారులకు నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించే అవకాశం కల్పించి, తమ ఇల్లు నాణ్యతతో నిర్మిస్తున్నారా లేదా అన్నది స్వయంగా పరిశీలించుకునే అవకాశం ఇస్తామని మంత్రి తెలిపారు.

**నగరానికి దూరంగా ఇళ్లు కట్టి పేదలను ఇబ్బంది పెట్టం**

గత ప్రభుత్వాలు నగరంలో పేదలు నివసించే ప్రాంతాలకు 30--40 కిలోమీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించడం వల్ల జీవనోపాధి కోసం వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. పేదల జీవనోపాధి, పిల్లల చదువులు, కుటుంబ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇళ్ల నిర్మాణ ప్రాంతాలను ఎంపిక చేస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు. ప్రతి తండాలో, ప్రతి గూడెంలో, ప్రతి డివిజన్‌లో, ప్రతి వార్డులో పేదలకు ఇళ్లు నిర్మించి చూపిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన ఇళ్ల నిర్మాణం కంటే ప్రజా ప్రభుత్వం తొలి విడతలోనే రెట్టింపు ఇళ్లు నిర్మించి చూపిస్తుందని మంత్రి అన్నారు. పేదల సొంతింటి కలను ఎన్నికల హామీగా కాకుండా, ప్రభుత్వ బాధ్యతగా భావించి అమలు చేస్తున్నామని తెలిపారు.

ఇప్పటికే ఎంపికైన 480 మంది లబ్ధిదారులకు మంత్రి అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో రెండో, మూడో, నాలుగో విడతలను ప్రారంభించి, ఎన్నికలలోపు నాలుగు విడతల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి లక్కీడ్రాలో విజేతలైన లబ్ధిదారులకు ఇళ్ల నెంబర్ల కేటాయిస్తూ వారి పేర్లను ప్రకటించారు. మంత్రి చేతుల మీదుగా మాదేసు లత అనే మహిళకు డ్రాలో ఇందిరమ్మ ఎ టవర్ లోని 801 ఇంటిని కేటాయిస్తూ ప్రకటన చేశారు.

ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఎండీ విపి గౌతమ్, కలెక్టర్ ప్రియాంక అలా తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో నకిలీ వైద్యుల గుట్టురట్టు.. ప్రజల ప్రాణాలతో ఆటలాడితే కఠిన చర్యలు..



**నాచారం, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29 :**
వైద్యం పేరుతో ప్రజల నమ్మకాన్ని ఆసరాగా చేసుకుని అర్హతలు, అనుమతులు లేకుండా చికిత్సలు అందిస్తున్న వారిపై నాచారం పోలీసులు, ఎస్ఓటీ బృందం కొరడా ఝుళిపించింది. మల్లాపూర్‌లో నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి వైద్య పరికరాలు, మందులు స్వాధీనం చేసుకున్నారు. ఈ చర్యలు అనధికారికంగా వైద్య సేవలు అందించే వారికి గట్టి హెచ్చరికగా మారాయి. మల్లాపూర్ చాందియా నగర్ లోని నవోదయ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో వైద్యుడిగా చలామణి అవుతూ చికిత్స చేస్తున్న మొహమ్మద్ ఇస్మాయిల్ (49) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద స్టెతస్కోప్, బీపీ మీటర్, థర్మామీటర్ స్వాధీనం చేసుకున్నారు. వెంకటరమణ కాలనీలోని రిధిక్స మెడికల్ అండ్ జనరల్ స్టోర్ లో వైద్య సేవలు అందిస్తున్న గంగుల సాయి తేజ (34) ను అదుపులోకి తీసుకుని ప్రిస్క్రిప్షన్ బుక్, బీపీ మెషిన్, స్టెతస్కోప్, థర్మామీటర్, డిస్పోజబుల్ సిరంజీలు, వివిధ ఇంజెక్షన్లు, టెటనస్ వ్యాక్సిన్లు స్వాధీనం చేసుకున్నారు.

అలాగే సూర్యనగర్ లోని వెంకటేశ్వర ఫస్ట్ ఎయిడ్ సెంటర్ లో వైద్య సేవలు అందిస్తున్న పుల శ్రీనివాస్ (50) ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి డిజిటల్ బీపీ మెషిన్, స్టెతస్కోప్ స్వాధీనం చేసుకున్నారు. మఫ్టీలో ఉన్న పోలీసు సిబ్బంది రోగులుగా వెళ్లి అక్కడ అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. సరైన వైద్య అర్హతలు, రిజిస్ట్రేషన్ లేదా అనుమతులు లేకుండానే చికిత్సలు అందిస్తున్నట్లు విచారణలో వెల్లడైనట్లు పోలీసులు తెలిపారు.

**వైద్యం పేరుతో మోసం చేస్తే ఊరుకునేది లేదు..**

వైద్య రంగంలో అర్హత అనేది కేవలం ఒక సర్టిఫికెట్ కాదు.. ఒక మనిషి ప్రాణానికి సంబంధించిన బాధ్యత. సరైన శిక్షణ, అర్హతలు లేకుండా రోగులకు మందులు ఇవ్వడం, ఇంజెక్షన్లు చేయడం లేదా చికిత్సలు అందించడం వల్ల తప్పుడు చికిత్స జరిగే ప్రమాదం ఉందని అధికారులు పేర్కొంటున్నారు. ఇలాంటి చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టడంతో పాటు చట్టపరమైన పరిణామాలకు దారితీస్తాయని పోలీసులు స్పష్టం చేశారు.

**ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలి..**

ఎవరైనా వైద్యం అందిస్తున్నప్పుడు వారి అర్హతలు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పదంగా వైద్య సేవలు అందిస్తున్న వ్యక్తులు లేదా కేంద్రాల గురించి సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజల ఆరోగ్యాన్ని సంపాదనకు మార్గంగా చేసుకుని చట్టాన్ని ఉల్లంఘించే వారికి తనిఖీలు, కేసులు, చట్టపరమైన చర్యలు తప్పవనే సందేశాన్ని ఈ ఘటన స్పష్టం చేసింది. నిందితులపై బిఎన్ఎస్ సెక్షన్లు, ఇండియన్ మెడికల్ కౌన్సిల్ ఆక్ట్ కింద కేసులు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
బుధవారం ,సెప్టెంబర్,30, 2026
www.trinetnews.com

## ధర్మపురి కి చెందిన మొలుగురి రమేష్ – మనోహరిని కుమార్తె సంధ్యారాణి వివాహానికి బుగ్గారాశి మాజీ జడ్పీటిసి.. –బాదినేని రాజేందర్–రాజమణి దంపతులు 100116/– లక్ష రూపాయలు ఆర్థికసహాయం నూతన వస్త్రాలు సహాయం





జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణ కేంద్రానికి చెందిన మొలుగురి రమేష్ – మనోహరిని దంపతుల కుమార్తె సంధ్యారాణి వివాహానికి దర్మపురి మాజీ యంపిపి & మాజీ సింగిల్ విండో చైర్మన్ ఉదర్మపురి మండల మాజీ జడ్పీటీసీ సభ్యురాలు &బుగ్గారం మండల తాజా ఉమాజీ ఎంపీపీ ఉజడ్పిటిసి బుగ్గారం బాదినేని రాజేందర్–రాజమణి దంపతులు 100116/– లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసి నూతన వస్త్రాలు అందజేయడం జరిగింది

ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు సిరికొండ అశోక్ తదితరులు పాల్గొన్నారు

## భూపతిపూర్ పాఠశాలను మండల స్థాయిలో ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా ఎంపిక చేసి10,000 వేల రూపాయల ప్రోత్సాహం

రాయికల్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఎంపీపీస్ భూపతిపూర్ పాఠశాలను మండల స్థాయిలో ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా ఎంపిక చేసి ,పాఠశాలకు ప్రోత్సకంగా10 000 నగదు రూపాయలను అందించారు

పాఠశాలలోవిద్యాభివృద్ధికి,విద్యార్థుల నూతన చేరికలకు నిరంతరం శ్రమిస్తున్న ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయుల కృషిని మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు అభినందిస్తూ ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా పురస్కారంను అందజేశారు.పురస్కారం అందుకున్న ఉపాధ్యాయులు తీర్కొవెలూరి వేణుగోపాల్, గుర్రం మారుతి, జంగిలి నర్సయ్య, దీకొండ మల్లేశం.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం భావన మహేందర్, మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, మాజీ చైర్మన్



జక్కుల రాజేంద్రప్రసాద్, హై స్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు బొల్లె చిన్నయ్య,ఎం ఆర్ సి సిబ్బంది వెంకటేశ్వరరావు,రవీందర్ , పంచాయితీ సెక్రటరీ కడకుంట్ల ఆదిత్య రాజ్, కరోబార్ రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో బీ ఆర్ ఎస్ పార్టీలో చేరిక





జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

జగిత్యాల రూరల్ మండలం తక్కళ్లపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ యువజన నాయకులు సాంబ రాజు మరియు రంజిత్ మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి చేతుల మీదుగా కండువా కప్పుకోని బీ ఆర్ ఎస్ పార్టీలో చేరారుపార్టీ బలోపేతానికి కృషి చేయాలి అని జీవన్ రెడ్డి సూచించారు

కేసీఆర్ ముఖ్యమంత్రిగా అమలు చేసిన పథకాలు ప్రభుత్వం ఎలా నిర్వీర్యం చేస్తుందో ప్రజలలోకి తీసుకెళ్లాలి అని అన్నారు ఈ ప్రభుత్వంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు మనం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయలని అన్నారు

## సెకండరీ గ్రేడ్ టీచర్లపై బోధనేతర భారం తగ్గించాలి!జీవో నం.25ను వెంటనే సవరించాలి!-- పి ఆర్ టి యు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి డిమాండ్

రాయికల్ ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సుమారు 49 వేల మంది ఎస్ జి టి ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కుంబాల శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రాథమిక పాఠశాలల్లో జీవో 25 వలన అనేక పాఠశాలల్లో కేవలం ఇద్దరు లేదా ముగ్గురు ఉపాధ్యాయులతోనే బహుళ తరగతులు, బహుళ సబ్జెక్టులను బోధించాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. దీనికి తోడు యాప్‌ల నిర్వహణ, డేటా ఎంట్రీలు, వివిధ రకాల ఆన్‌లైన్ పనులు, రికార్డుల నిర్వహణ, ట్రైనింగులు, మీటింగులు ఇతర బోధనేతర బాధ్యతలు ఉపాధ్యాయులపై అదనపు భారాన్ని మోపుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా

ఎఫ్ ఎల్ ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసి/) పేరుతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులపై మరింత అదనపు పనిభారం పెంచే చర్యలను వెంటనే విరమించుకోవాలని విద్యాశాఖ అధికారులను ఆయన కోరారు. ఇప్పటికే అనేక రకాల బాధ్యతలతో సతమతమవుతున్న ప్రాథమిక పాఠశాలలో ఉన్న ఇద్దరు లేదా ముగ్గురు ఉపాధ్యాయులు ఇన్ని రకాల బాధ్యతలను సమన్వయం చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన బోధన ఎలా అందించగలరని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఉపాధ్యాయులు బోధనకు పూర్తి సమయం కేటాయించాల్సిన సమయంలో బోధనేతర పనులతో నిమగ్నం కావడం వల్ల విద్యార్థుల అభ్యసనపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం




చేశారు. ఇది ఒకటి రెండు పాఠశాలలకు పరిమితమైన సమస్య కాదని, రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాథమిక పాఠశాలల్లో నెలకొన్న సాధారణ సమస్య అని పేర్కొన్నారు.

అందువల్ల జీవో నం.25ను వెంటనే సవరించి, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలి, ప్రతి ప్రాథమిక పాఠశాలకు తప్పనిసరిగా ప్రధానోపాధ్యాయుడిని నియమించాలని డిమాండ్ చేశారు. అలాగే యాప్‌లు, డేటా ఎంట్రీలు, ఇతర బోధనేతర పనుల కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసి ఎస్ జి టి ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయ సంఘాలతో చర్చించి, రాష్ట్రవ్యాప్తంగా ఎస్ జి టి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు.

## బడుగుల కుటుంబం నుండి వైద్య విద్య వైపు అడుగులు: డక్కిలి మండలంలో వడ్డెర కులంలో మరో డాక్టర్ సాధన

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

ప్రజ్యేయం (డక్కిలి): విద్యారంగంలో బడుగు, బలహీనవర్గాలవిద్యార్థులుతమ ప్రజ్ఞాపాటవాలతో అద్భుతాలు సృష్టిస్తున్నారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తున్నారు. తాజాగా డక్కిలి మండలంలోని డి.వడ్డిపల్లి గ్రామానికి చెందిన వడ్డెర సామాజిక వర్గానికి చెందిన విద్యార్థిని నీట్ (చీజుజు) పరీక్షలో అఖిల భారత స్థాయిలో ర్యాంక్ సాధించి ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచిత వైద్య సీటును దక్కించుకోవడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

**కుటుంబ నేపథ్యం మరియు ఘనత వివరాలు:**

మాజీ సర్పంచ్ మనుమరాలు/కుమార్తె విజయం: డక్కిలి మండలం డి.వడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వేపమాను నరసింహులు మరియు చెంచమ్మ దంపతుల కుమారుడైన రాములు కుమార్తె కావ్య అఖిల భారత స్థాయి నీట్ (చీజుజు) పరీక్షలో ప్రతిభ కనబరిచింది.



ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచిత సీటు: కష్టపడి చదివిన కావ్య ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉచితంగా వైద్య విద్యనభ్యసించేందుకు అర్హత సాధించిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

**గ్రామంలో పండుగ వాతావరణం:** బడుగుల కుటుంబం నుండి డాక్టర్ సీటు సాధించడంతో డి.వడ్డిపల్లి గ్రామంలో బంధువులు, సన్నిహితులు, గ్రామస్థులు ఘనంగా అభినందనలు తెలిపారు.

మండలంలో పెరుగుతున్న విద్యా చైతన్యం:

స్ఫూర్తిదాయక ప్రయాణం: ఇప్పటికే డక్కిలి మండలంలోని వడ్డెర సామాజిక వర్గం నుండి మిట్ట వడ్డిపల్లి గ్రామానికి చెందిన పులకంటి ఈశ్వరయ్య (ఫోటోగ్రాఫర్) కుమారుడు విక్రమ్ విజయవంతంగా వైద్య విద్యను పూర్తి చేసి ఉన్నాడు.

**భవిష్యత్ లక్ష్యం:** ఈ సందర్భంగా విద్యార్థిని కావ్య మాట్లాడుతూ, తాను వైద్య కోర్సును విజయవంతంగా పూర్తి చేసి, పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తానని తన ఆశయాన్ని వెల్లడించింది.

కష్టాలను లెక్కచేయకుండా పట్టుదలతో చదివి వైద్య విద్య సాధించిన కావ్య ప్రయాణం నేటి యువతకు,భావితరాలవిద్యార్థులకురోల్‌మోడల్‌గా నిలుస్తోంది.

## 138 సర్వే నెంబర్ గల ల్యాండ్ 22ఏ లో చేర్చాబడలేదు అన్న విషయం కలెక్టర్ కు అసలు తెలుసా... –పెట్టుబడిదారుని నుండి విముక్తి కల్పించడం ప్రభుత్వ యంత్రాంగం భాద్యత––మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

జగిత్యాలపట్టణం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి , మాజీ జెడ్పి చైర్ పర్సన్ దావ వసంత సురేష్ నాయకులు కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సశీదర్భశీగా

జీవన్ రెడ్డి మాట్లాడుతు

గతంలో మూడు సంవత్సరాల క్రితం ఓల్డ్ బస్టాండ్ వద్ద గల పోలీస్ క్వార్టర్స్ యందు పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు చేస్తామని తలపెట్టి టెండర్ కూడా పిలిచి మధ్యలోనే ఆపేసరు

కానీ ఎటువంటి అనుమతులు లేకుండా చారిత్రక తహాశీల్దార్ కార్యాలయం కూల్చివేసి అట్టి ప్రదేశంలో పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు చేస్తుండడం ఆశ్చర్యకరంగా ఉంది

తాసిల్ కార్యాలయం వద్ద పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు చేయడం వలన అక్కడ రద్దీ పెరుగుతుంది

ఇప్పటికైనా కలెక్టర్ భేషజాలలకు పోకుండా ఎస్పీతో సమన్వయం చేసుకొని పెట్రోల్ డీజిల్ ఔట్లెట్ ఏర్పాటు గురించి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి కొద్ది రోజుల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి డిజిపి ఐజి కి పోలీస్ క్వార్టర్స్ యందు పెట్రోల్ డీజిల్ అవుట్లెట్ ఏర్పాటు చేయాలని లేఖ రాయడం కూడా జరిగినది.

100 ఏండ్ల కింద నిర్మాణం కాబడిన తహసీల్దార్ ఆఫీస్ మారమ్మత్తు చేయడం కనీస భాద్యత..

పోలీస్ క్వార్టర్ లో పెట్రోల్ పంప్ ఏర్పాటు ద్వారా పోలీస్ వెల్ఫేర్ ఫండ్...

621 స్క్వేర్ యార్డ్స్ జిఓ ఎం ఎస్ నెంబర్ 575 ద్వారా పెట్రోల్ బంక్ లీజ్ అగ్రిమెంట్..

ఏకపక్షంగా ఎలాంటి టెండర్ నిబంధనలు పాటించలేదు..

కలెక్టర్ అన్నీ శాఖలకు అధిపతి..

10% లీజ్ అగ్రిమెంట్ నిబంధన పాటించలేదు..

లీజ్ అగ్రిమెంట్ కేవలం 8,45,000 మాత్రమే...

ఏకపక్షంగా, ఎలాంటి లేని అధికారం కల్పించుకొని తీసుకున్న నిర్ణయం..

కలెక్టర్ కూడా చట్టానికి అతితుడు కాదు..



జగిత్యాల చారిత్రక గుర్తింపు కనుమరుగు చేసే ప్రక్రియ..

138 సర్వే నంబర్ లో గల ల్యాండ్ లో కేవలం 4 గుంటలు మాత్రమే పెట్రోల్ బంక్ కోసం ఉపయోగించాలి..

మున్సిపాలిటీ ఆ స్థలాన్ని అదీనంలోకి తీసుకోవాలి..

గత సంవత్సర కాలంలో తట్టని తలుపు లేదు..

హై కోర్టు సివిల్ కోర్ట్ లో తేల్చుకోవాల్సిన అంశం అని పేర్కొంది..

సంవత్సరం కాలం నుండి నిద్రపోతున్నారా...

జిల్లా కలెక్టర్ ఆక్రమణ గురి అవుతున్న స్థలం ముందు నుండి రోజు 10 సార్లు వెళ్తాడు..

కనపడేవి కనపడనివి అన్నీ 22ఏ లో పెడుతున్నారు..

యాజమాన్యం హక్కులు ఎవరికీ ధ్రువీకరించబడలేదు..

138 సర్వే నెంబర్ గల ల్యాండ్ 22ఏ లో చేర్చాబడలేదు అన్న విషయం కలెక్టర్ కు అసలు తెలుసా...

పెట్టుబడిదారుని నుండి విముక్తి కల్పించడం ప్రభుత్వ యంత్రంగం భాద్యత..

మేధావులు ప్రజా సంఘాలు పాత్రికేయ మిత్రులు అందరూ ఇట్టి విషయం మీద దృష్టి కేంద్రికరించాలి..

సర్వే నెంబర్ 105 మొత్తం 3 ఎకరాల 30 గుంటలు..

కలెక్టర్ భేషజలకు పోకుండా ఎస్పీ తో సమన్వయము చేసుకొని సమస్య పరిష్కరించాలి..

కలెక్టర్ సర్వే నెంబర్ 138 ఫైల్ మొత్తం స్టడీ చేయాలి

సీఎం ఈ అంశం మీద అన్యాక్రాంతం కాకుండా ద్రుష్టి పెట్టాలి..





రెవిన్యూ పోలీస్ డిపార్టుమెంటు వారు కూడా బాధపడుతున్నారు..

భాద్యత గల పౌరులుగా ప్రతి ఒక్కరూ దీని మీద ఆలోచన చేయాలి..

సిరిసిల్ల ముఖ్యమంత్రి పర్యటన అంశంపై స్పందిస్తూ జీవన్ రెడ్డి

ముఖ్యమంత్రి పర్యటనలు ఈర్ష్యాద్వేషాలతో కూడుకుని ఉండకూడదు

ముఖ్యమంత్రి పర్యటన కేటీఆర్‌పై ఎలాంటి ప్రభావం చూపదు

కేటీఆర్‌ను ఆదర్శంగా తీసుకుని ముఖ్యమంత్రి పాలన కొనసాగించాలీ

ముఖ్యమంత్రిగా మూడు సంవత్సరాలు పూర్తవుతున్నా.. ప్రజలకు, రైతాంగానికి, నేత కార్మికులకు ప్రభుత్వం ఏం చేసింది

సిరిసిల్లలో మహిళలు బీడీ కార్మికులుగా, వారి భర్తలు నేత కార్మికులుగా జీవిస్తున్నారూ

ప్రావిడెంట్ ఫండ్ చెల్లించి మూడు సంవత్సరాలు అవుతున్నా.. వారికి ఎలాంటి పెన్షన్ అందడం లేదు

సిరిసిల్లలో 8 ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని ముఖ్యమంత్రి చెబుతున్న నేపథ్యంలో.. దీనిపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలీ

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా సిరిసిల్లలో విద్యా కేంద్రాలు ఉన్నాయిఅని అన్నారు

## ప్రధాని మోదీ 76వ జన్మదినం సందర్భంగా చింతపల్లిలో సేవా సంకల్ప అభియాన్ వృద్ధాశ్రమంలో పండ్ల పంపిణీ

దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

భారత ప్రధాని నరేంద్ర మోడీ 76వ జన్మదినాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు నిర్వహిస్తున్న ‘సేవా సంకల్ప అభియాన్’ కార్యక్రమంలో భాగంగా నల్గొండ జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో బిజెపి ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో విశేష సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు.

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ఆదేశాల మేరకు, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ సూచనల మేరకు, ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ మరియు చింతపల్లి మండల శాఖల సంయుక్త నిర్వహణలో మండల పరిధిలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో ఉన్న వృద్ధులకు పండ్ల పంపిణీ చేశారు.

దేశ రక్షణకు, ధర్మ పరిరక్షణకు మోదీ గారి నాయకత్వం శ్రీరామరక్ష నారోజు కుమారస్వామి ఈ కార్యక్రమానికి బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నారోజు కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై వృద్ధులకు పండ్లను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,

ప్రధాని నరేంద్ర మోడీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. అహోరాత్రులు దేశ సేవ కోసం, హిందూ ధర్మ పరిరక్షణ కోసం, దేశ ప్రజల భద్రత మరియు సంక్షేమం కోసం శ్రమిస్తున్న మోడీ గారికి నిరంతరం దేశ ప్రజలందరి



ఆశీస్సులు, దివ్యాశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలి.

ఇదే క్రమంలో అక్టోబర్ 17 వరకు నిర్వహించే ‘సేవా సంకల్ప అభియాన్’ రాబోయే సేవా కార్యక్రమాల ప్రణాళికను ఆయన సమగ్రంగా వెల్లడించారు,

అక్టోబర్ 4 రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు విస్తృత అవగాహన సదస్సులు.

అక్టోబర్ 9 సమాజ శ్రేయస్సు కోసం అవయవ దాన విశిష్టతపై అవగాహన కార్యక్రమాలు.

అక్టోబర్ 11 గ్రామం/బస్తి దత్తత సేవా కార్యక్రమం, దాంతో పాటు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం పొందిన లబ్ధిదారుల అనుభవాలను వీడియోల రూపంలో చిత్రీకరించి విస్తృతంగా ప్రచారం చేయడం.?కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు ప్రతినిధులు

ఈ సేవా కార్యక్రమంలో బిజెపి, వివిధ అనుబంధ మోర్చాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు

కుకుడపు రామకృష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు

శివర్ల రమేష్ యాదవ్, చింతపల్లి మండల ప్రధాన కార్యదర్శి

వెన్నం శేఖర్,

నల్ల సైదులు, వార్డు సభ్యులు సోమరాజు, ప్రదీప్, గజ్జి అభినవ్, 40వ బూత్ అధ్యక్షులు దండేటికారు మహేష్,

సైదులు, మోహన్ రెడ్డి, ఎస్.ఎస్. చారి (గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు ఉ ప్రతినిధులు)

ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నాయకులు, ఓబిసి మోర్చా శ్రేణులు, కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పల్నాడు జిల్లా బోయపాలెంలో అద్భుతం: స్వయంభూ శ్రీ పార్వతీ దేవి మహిమ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

పల్నాడు జిల్లా:పల్నాడు జిల్లా బోయపాలెంలో వెలసిన స్వయంభూ శ్రీ పార్వతీ దేవి మహిమ అద్భుతమైనది. చరిత్రలో ఎన్నడూ చూడని రీతిలో అమ్మవారి దివ్య శక్తి వెల్లడైన ఈ ప్రాంతం భక్తులకు మహా పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. స్వయంభూవుగా వెలసిన ఆ తల్లి లీలలు భక్తులను ఎంతగానో ఆశ్చర్యపరుస్తున్నాయి.

రోడ్డు విస్తరణలో అడ్డుకాని దైవశక్తి:

2002 నుండి 2004 సంవత్సరాల మధ్య కాలంలో ఈ ప్రాంతంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టారు. ఆ సమయంలో రోడ్డు మార్గానికి అడ్డుగా ఉందన్న ఉద్దేశంతో శ్రీ పార్వతీ అమ్మవారి అసలు గర్భాలయాన్ని మరియు గుడిని పూర్తిగా పగలగొట్టి పక్కన కట్టాలని నిర్ణయించారు. ఇందుకోసం భారీ యంత్రాలను రంగంలోకి దించి పనులు ప్రారంభించారు.

అయితే, ఎంత ప్రయత్నించినా గుడి ఒక్క ఇంచు కూడా కదలలేదు. గుడిని పగలగొట్టే క్రమంలో యంత్రాలన్నీ అకస్మాత్తుగా రన్నింగ్ అవ్వడం ఆగిపోయాయి. ఆ సమయంలో అప్పటి కలెక్టర్ స్వయంగా సంఘటనా స్థలానికి వచ్చి పరిశీలించినా, యంత్రాలు పనిచేయకపోవడం గమనార్హం. అమ్మవారి దివ్య శక్తి ముందు మానవ ప్రయత్నాలు, యంత్రాల శక్తి పూర్తిగా విఫలమయ్యాయి.

ఈ అద్భుతాన్ని కళ్ళారా చూసిన అప్పటి ప్రభుత్వం, దైవశక్తిని గుర్తించి గుడిని ఏమాత్రం కదపకుండా అలాగే ఉంచింది. గుడికి ఎటువంటి భంగం కలగకుండా, రోడ్డును మాత్రం గుడికి అటువైపు, ఇటువైపుగా వేశారు. నాటి నుండి నేటి వరకు ఆ ప్రాంతంలో అమ్మవారు అలాగే కొలువై భక్తుల




పూజలందుకుంటున్నారు.

మూల విరాట్ దర్శనంతో సకల పాప విముక్తి:

పురాణాల ప్రకారం స్వయంభూవుగా వెలసిన శ్రీ పార్వతీ అమ్మవారి మూల విరాట్‌ను భక్తిశ్రద్ధలతో దర్శించుకున్న వాళ్ళకి సకల పాపాలు తొలగిపోతాయని ప్రగాఢ విశ్వాసం. అమ్మవారిని దర్శించుకున్న వారికి అష్ట ఐశ్వర్యాలు, సకల సౌభాగ్యాలు మరియు మోక్షం లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి. ఈ పవిత్ర క్షేత్రాన్ని దర్శించడానికి నిత్యం చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కృపకు పాత్రులవుతున్నారు.

# ద్వారపూడి అయ్యప్ప స్వామి టెంపుల్ స్వయంభూగా రెండో శబరిమలగా వెలుగొందుతోంది




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

ద్వారపూడి:తూర్పు గోదావరి జిల్లాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ద్వారపూడి భక్తిశ్రద్ధలతో, దివ్య ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతోంది. కేరళలోని అసలుసలైన శబరిమల మహాక్షేత్రాన్ని తలపించేలా, ఆంధ్రా శబరిమలగా ప్రసిద్ధి గాంచిన ద్వారపూడి అయ్యప్ప స్వామి క్షేత్రం స్వయంభూ విశేషాలతో భక్తులకు కనువిందు చేస్తోంది. అచ్చం రెండో శబరిమలలాగే ఈ ఆలయం అద్భుతంగా వెలుగొందుతూ, భక్తులపట్ల స్వామివారి అపారమైన కరుణను చాటుతోంది.

**స్వయంభూ విశేషాలు - ప్రత్యేకతలు:**

ఈ పవిత్ర క్షేత్రంలో అయ్యప్ప స్వామి వారి సన్నిధి ప్రత్యేకతలను సంతరించుకుని విరాజిల్లుతోంది. ఇక్కడి దైవ సన్నిధిలో ప్రతి వాతావరణం, ప్రతి పూజా విధానం భక్తులకు కేరళ శబరిమల అనుభూతిని ఇస్తుంది. స్వామి వారి దివ్య మహిమలు, నిత్య పూజా కార్యక్రమాలు, ఇరుముడి సమర్పణలు మరియు భక్తి పారవశ్యంతో కూడిన కార్యక్రమాలతో ఈ ప్రాంతం మొత్తం ఆధ్యాత్మిక శక్తితో నిండిపోయింది.

**భక్తుల భారీ ప్రవాహం - శరణు మంత్రాలతో మార్మోగుతున్న క్షేత్రం:**

ద్వారపూడిని రెండో శబరిమలగా భావించి తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. స్వామి వారి నామస్మరణ, దివ్య శరణు మంత్రాలతో ఆలయ ప్రాంగణం మార్మోగుతోంది. దీక్షాధారుల రాకతో ఈ క్షేత్రం కిటకిటలాడుతోంది. స్వయంభూగా వెలిసిన ఈ పవిత్ర క్షేత్రంలో స్వామివారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో కొలిస్తే సమస్త కష్టాలు తొలగిపోయి, సకల పాపాలు హరించుకుపోతాయని, ఇంటా బయటా అష్ట ఐశ్వర్యాలు మరియు మనశ్శాంతి లభిస్తాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నిత్య పూజలు, విశేష సేవలతో ద్వారపూడి క్షేత్రం భక్తజన సంద్రంగా విరాజిల్లుతోంది.

# భగవాన్ శ్రీ రమణ మహర్షి దివ్య జీవితం మరియు అరుణాచల ఆధ్యాత్మిక వైభ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

భారతీయ ఆధ్యాత్మిక రంగంలో అత్యంత ప్రముఖులైన మహర్షులలో భగవాన్ శ్రీ రమణ మహర్షి ఒకరు. లౌకిక బంధాలను పూర్తిగా విడిచిపెట్టి, ఆత్మజ్ఞానాన్ని పొంది, ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది సాధకులకు మార్గదర్శిగా నిలిచిన మహాపురుషులు శ్రీ రమణ మహర్షి. ఆయన చూపిన అద్వైత మార్గం మరియు 'నేనెవరు?' అనే ఆత్మ విచారణ తత్త్వం మానవజాతికి అమూల్యమైన కానుకగా విరాజిల్లుతోంది.

శ్రీ రమణ మహర్షి జీవిత విశేషాలు మరియు బోధనలు:

అరుణాచల క్షేత్రం (తిరువణ్ణామలై): శ్రీ రమణ మహర్షి తమ జీవితంలో ఎక్కువ భాగం తమిళనాడులోని పవిత్ర పుణ్యక్షేత్రమైన అరుణాచల కొండల సాన్నిధ్యంలో గడిపారు. అరుణాచల శివుడే తనకు గురువని భావిస్తూ అక్కడే రమణ ఆశ్రమాన్ని స్థాపించారు.మౌనమే అసలైన భాష: రమణ మహర్షి కేవలం మాటలతోనే కాకుండా తన అద్భుతమైన మౌనం ద్వారా, నిశ్శబ్దంతోనే అనేక మంది సందేహాలను నివృత్తి చేసేవారు. ఆయన సన్నిధిలో కూర్చుంటేనే మనస్సుకు శాంతి కలుగుతుందని ప్రపంచ నలుమూలల నుండి భక్తులు, తత్వవేత్తలు ఆయనను దర్శించుకునేవారు.

ఆత్మజ్ఞాన బోధనలు: "నేను ఎవరు?" అనే ప్రశ్న ద్వారా మన అంతరంగంలోకి దృష్టిని సారించి, నిజమైన ఆత్మస్వరూపాన్ని తెలుసుకోవడమే మోక్ష మార్గమని ఆయన బోధించారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా సమస్త మానవాళిని ఒకే



దైవిక దృష్టితో చూసిన మహనీయులు శ్రీ రమణ మహర్షి. భారతీయ సనాతన ఆధ్యాత్మిక వైభవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన భగవాన్ శ్రీ రమణ మహర్షి జీవితం మరియు ఆయన బోధనలు ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయి.

# మెడికల్ విద్యార్థిని ఆత్మహత్య



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

విశాఖపట్నంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఆంధ్రా మెడికల్ కాలేజీలో పీజీ ఫస్ట్ ఇయర్ అభ్యసిస్తున్న హైదరాబాద్‌కు చెందిన శ్రావణి (22) ఆత్మహత్యకు పాల్పడింది. వివరాల్లోకి వెళితే... విశాఖపట్నం త్రీటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చినవాల్తేరులో అద్దె ఇంట్లో ఉంటున్న శ్రావణి, సోమవారం ఉదయం ఫ్యాన్‌కు ఉరేసుకున్నట్లు సమాచారం అందింది. సమాచారం అందుకున్న ఎస్ఐ శకుంతల వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించి కేసు నమోదు చేశారు. ఈ బలవన్మరణానికి గల అసలు కారణాలు ఇంకా తెలియాల్సి ఉందని, పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు జరుపుతున్నట్లు వెల్లడించారు. వైద్య విద్యార్థిని ఇలా ప్రాణాలు కోల్పోవడంతో స్థానికంగా మరియు తోటి విద్యార్థుల మధ్య తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

# భారతదేశ సనాతన ధర్మ మూలస్తంభాలు: జగద్గురు ఆదిశంకరాచార్యుల చతురామ్నాయ పీఠాల సమగ్ర చరిత్ర మరియు విశేషాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

భారతదేశ భౌగోళిక సమైక్యతను కాపాడటానికి, సనాతనవైదికధర్మాన్నిదేశవ్యాప్తంగా పునరుద్ధరించి పరిరక్షించడంలో జగద్గురు ఆదిశంకరాచార్యుల వారు చేసిన కృషి చిరస్మరణీయమైనది. దేశాన్ని సాంస్కృతికంగా ఒక్కతాటిపై నిలపడానికి ఆయన భరతఖండానికి నలుదిక్కులా నాలుగు ప్రధాన పీఠాలను(చతురామ్నాయ పీఠాలు) ప్రతిష్ఠించారు. ఈ పీఠాలు అద్వైత వేదాంతాన్ని ప్రచారం చేస్తూ, సనాతనధర్మానికిమూలస్తంభాలుగావిరాజిల్లు తున్నాయి. అసలు ఈ పీఠాల చరిత్ర, వాటి విశేషాల పూర్తి వివరాలు కింద తెలుపబడ్డాయి.

చతురామ్నాయ పీఠాలు – స్థాపన మరియు పూర్తి వివరాలు:

ఆదిశంకరాచార్యుల వారు దేశంలోని నాలుగు దిక్కులలో నాలుగు పీఠాలను స్థాపించి, వాటికి నలుగురు ప్రధాన శిష్యులను పీఠాధిపతులుగా నియమించారు. ఆ పీఠాల వివరాలు:

**1. ఉత్తరామ్నాయ పీఠం (జ్యోతిష పీఠం):**

స్థానం: బద్రీనాథ్ (ఉత్తరాఖండ్) ప్రాంతంలో ఈ పీఠం వెలసింది.

చరిత్ర మరియు ప్రాముఖ్యత: హిమాలయ పర్వత ప్రాంతంలో ఉన్న ఈ పీఠం ఉత్తర భారతదేశంలో సనాతన ధర్మ పరిరక్షణ బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తోంది. ఇక్కడ వేద అభ్యసనం మరియు ఆధ్యాత్మిక ప్రచారం ముమ్మరంగా సాగుతాయి.

2. **దక్షిణామ్నాయ పీఠం (శ్రీ శారదా పీఠం):**

స్థానం: శృంగేరి (కర్ణాటక) ప్రాంతంలో ఈ పీఠం




ఉంది.

చరిత్ర మరియు ప్రాముఖ్యత: ప్రకృతి రమణీయమైన తుంగభద్రానదీ తీరాన వెలసిన ఈ పీఠం దక్షిణ భారతదేశంలో వేదాంత ప్రచారానికి, ధర్మ వికాసానికి ప్రధాన కేంద్రంగా భాసిల్లుతోంది.

3. **పూర్వామ్నాయ పీఠం (గోవర్ధన పీఠం):**

స్థానం: పూరి (ఒడిశా) ప్రాంతంలో ఈ పీఠం వెలసింది.

**చరిత్ర మరియు ప్రాముఖ్యత:** తూర్పు తీరంలో జగన్నాథ క్షేత్రంతో ముడిపడి ఉన్న ఈ పీఠం తూర్పు ప్రాంతంలో ఆధ్యాత్మిక జాగృతిని కలిగిస్తూ, వైదిక సంప్రదాయాలను కాపాడుతోంది.

4. **పశ్చిమామ్నాయ పీఠం (శారదా పీఠం / కాళికా పీఠం):**

స్థానం: ద్వారక (గుజరాత్) ప్రాంతంలో ఈ పీఠం ఉంది.

చరిత్ర మరియు ప్రాముఖ్యత: పశ్చిమ సరిహద్దున శ్రీకృష్ణుని పవిత్ర భూమిలో వెలసిన ఈ పీఠం దేశ పశ్చిమ ప్రాంతంలో ధర్మ ప్రచారాన్ని నిరంతరం కొనసాగిస్తోంది.

ఆదిశంకరాచార్యుల జన్మస్థలం మరియు ఇతర చారిత్రక క్షేత్రాలు:

కాలడి (కేరళ): ఆదిశంకరాచార్యుల వారి దివ్య జన్మస్థానమైన 'కాలడి' ప్రాంతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న భక్తులకు ఒక ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. ఇక్కడే ఆయన జన్మించి లోకానికి అద్వైత తత్త్వాన్ని అందించారు.

కాశ్మీర్ మరియు కేదార్‌నాథ్ ప్రాముఖ్యత: కాశ్మీర్ ప్రాంతం మరియు కేదార్‌నాథ్ (ఆయన అంతర్ధానమైన లేదా అదృశ్యమైన దివ్య ప్రదేశం) వంటి ప్రాంతాలు ఆదిశంకరాచార్యుల జీవిత చరిత్రతో, ఆయన దివ్య ప్రయాణంతో అత్యంత ప్రగాఢమైన సంబంధం కలిగి ఉన్నాయి.

దేశాన్నిఆధ్యాత్మికంగా,సాంస్కృతికంగా ఒక్కతాటిపై నిలపడంలో శంకరాచార్యుల వారి ఈ పీఠాల ఏర్పాటు మరియు వారి జీవిత ప్రయాణం చిరస్మరణీయమైనది. నేటితరానికి సనాతన ధర్మం యొక్కఅంతరార్థాన్ని,గొప్పతనాన్ని చాటిచెప్పడంలో ఈ చతురామ్నాయ పీఠాలు అనునిత్యం మార్గదర్శకంగా నిలుస్తున్నాయి.

# వడ్డెర సమాజ శిల్పకళా వైభవం: దేవాలయాల నిర్మాణం మరియు సమగ్ర చారిత్రక వివరాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

భారతదేశ చరిత్రలో వడ్డెర సమాజం దేశ నిర్మాణానికి, శిల్పకళా రంగానికి అందించిన సేవలు అనన్యసామాణ్యం. అయితే, భారతదేశం మొత్తం మీద వడ్డెర కులస్తులు సరిగ్గా "ఇన్ని దేవాలయాలు" కట్టారనే కచ్చితమైన సంఖ్యను లేదా అధికారిక గణాంకాలను ఏ చారిత్రక గ్రంథాలు లేదా ప్రభుత్వ రికార్డులు ప్రత్యేకంగా నమోదు చేయలేదు. ఎందుకంటే ప్రాచీన కాలం నుండి వివిధ రాజవంశాల (కాకతీయులు, చాలుక్యులు, విజయనగర రాజులు, హోయసళు లు తదితరులు) కాలంలో వేలాది మంది శిల్పులు, రాతి పనివారులు సమిష్టిగా ఈ నిర్మాణ పనులలో పాల్గొన్నారు.

భారతదేశ వ్యాప్తంగా వడ్డెర శిల్పులు నిర్మించిన ప్రముఖ దేవాలయాలు మరియు కట్టడాలు:

సంఖ్య నిర్దిష్టంగా లేనప్పటికీ, భారతదేశం నలుమూలలా వెలసిన ఎన్నో చారిత్రక కట్టడాలు, గుహాలయాలు మరియు దేవాలయాల వెనుక వడ్డెర శిల్పుల చెమటోడ్చిన శ్రమ దాగి ఉంది.




వాటిలో కొన్ని ముఖ్యమైన ప్రాంతాలు:

దక్షిణ భారతదేశంలో:

కర్ణాటకలోని హంపిలో ఉన్న ప్రసిద్ధ విరూపాక్ష ఆలయం, రాతి రథం మరియు బాదామి, హళేబీడు, సోమనాథపూర్ వంటి ప్రాంతాలలో ఉన్న శిల్పకళా అద్భుతాలు.

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలో కాకతీయుల కాలం నాటి రామప్ప ఆలయం, ఓరుగల్లు కోట, మరియు వేలాది ప్రాచీన శివాలయాలు, విష్ణులయాల నిర్మాణం.

ఉత్తర మరియు ఇతర ప్రాంతాలలో:

దేశంలోని వివిధ ప్రాంతాలలో రాజుల హయాంలో వెలసిన భారీ కోటలు, రాతి దేవాలయాలు, అఖండ శిలా శిల్పాలు మరియు ప్రజల తాగుసాగు నీటి అవసరాల కోసం తవ్విన భారీ చెరువులు, కాలువలు, బావుల నిర్మాణంలో ఈ సమాజం కీలక పాత్ర పోషించింది.

**చారిత్రక విశేషాలు:నిపుణులైన శిల్పులు:** కఠినమైన బండరాళ్లను, కొండలను సునాయాసంగా తొలచి దేవాలయాలకు, గర్భగుళ్లకు రూపమివ్వడంలో వీరు అపారమైన నైపుణ్యం కలిగి ఉన్నారు.

దేశ నిర్మాణంలో భాగస్వామ్యం: కేవలం దేవాలయాలే కాకుండా దేశ రక్షణ కోటలు, జలశయాల నిర్మాణంలో వీరు అందించిన సేవలు చరిత్ర పుటల్లో నిలిచిపోయాయి.

భారతీయ సనాతన ధర్మ వైభవాన్ని, దేవాలయ సంస్కృతిని కాపాడటంలో వడ్డెర శిల్పుల కృషి చిరస్మరణీయమైనది.

# విశాఖపట్నం మెట్రో రైలు ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ - గుంజి అంకమ్మరావు**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

విశాఖపట్నం:ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ నగరమైన విశాఖపట్నంలో రవాణా వ్యవస్థను మరింత ఆధునీకరించేందుకుమరియుప్రజల రాకపోకలను సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకమైన మెట్రో రైలు ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర ప్రజలు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఈ మెట్రో ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రంనుంచిఅధికారికంగాఆమోదం లభించడం తో నగరంలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

?భారీ బడ్జెట్ మరియు విస్తరణ వివరాలు:

ఈ ప్రాజెక్టు కోసం సుమారు రూ. 11,488 కోట్ల భారీ బడ్జెట్‌ను కేటాయించారు. మొత్తం 46.22 కిలోమీటర్ల సుదూర ప్రాంతాన్ని కవర్ చేస్తూ, ప్రయాణికుల సౌకర్యార్థం మొత్తం 43 స్టేషన్లతో ఈ మెట్రో నిర్మాణం సాగనుంది. నగరంలోని రద్దీ ప్రాంతాలను అనుసంధానించేలా ఈ ప్రాజెక్టును మూడు వేర్వేరు కారిడార్లుగా విభజించి నిర్మించనున్నారు.

**మెట్రో కారిడార్ల మార్గాలు:**

మొదటి లైన్: కూర్మన్నపాలెం నుండి కొమ్మాది వరకు ఈ మెట్రో మార్గం కొనసాగుతుంది.

రెండవ లైన్: రద్దీగా ఉండే గురుద్వారా నుండి



పాత పోస్టాఫీసు వరకు రెండో లైన్ నిర్మించబడుతుంది.

మూడవ లైన్: తాడిచెట్లపాలెం నుండి చినవాల్తేరు వరకు మూడవ లైన్ ద్వారా రాకపోకలు సాగిస్తాయి.

భవిష్యత్ విస్తరణ ప్రణాళికలు:

ప్రస్తుతం తలపెట్టిన ఈ మార్గాలతో పాటు, భవిష్యత్తులో విశాఖ మెట్రో ప్రాజెక్టును మరింత విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా రాబోయే రోజుల్లో ఈ మెట్రో మార్గాన్ని నేరుగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వరకు పొడిలించే అవకాశం ఉందని నిపుణులు వెల్లడిస్తున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే విశాఖ నగరంలో ట్రాఫిక్ సమస్యలు పూర్తిగా తగ్గి, ప్రయాణం ఎంతో సులువుగా మారుతుందని ప్రజలు ఆశిస్తున్నారు.

# కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గం: ఓటర్ల జాబితా ప్రక్రియ ప్రారంభం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29

కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గం: ఓటర్ల జాబితా ప్రక్రియ ప్రారంభం!?మాచర్ల: కృష్ణా-గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించి, పునర్ ఓటర్ల జాబితా తయారీ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా చేపడుతున్నట్లు ఎన్నికల నమోదు అధికారి మరియు గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి నుంచి వచ్చిన ప్రత్యేక సూచనల మేరకు వివరాలు వెల్లడించడమైనది. ఉపాధ్యాయులందరికీ పారదర్శకమైన రీతిలో ఓటు హక్కు కల్పించే ఉద్దేశంతో ఈ సమగ్ర



జాబితా తయారీ ప్రక్రియను మరింత లోతుగా మరియు విస్తృతంగా అమలు చేస్తున్నారు.

ఈ ప్రత్యేక నోటీసుకు సంబంధించిన వివరాలను మాచర్ల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, మాచర్ల పురపాలక సంఘం కమిషనర్ కార్యాలయం, అలాగే స్థానిక విద్యాసంస్థలు మరియు ఇతర సంబంధిత కార్యాలయాల నోటీసు బోర్డులలో అందుబాటులో ఉంచినట్లు సమాచారం. అర్హులైన ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, తమ ఓటర్ల జాబితా వివరాలను సరిచూసుకోవాలని కోరడమైనది.

## గవర్నర్‌కు తన ఆత్మకథ పుస్తకాన్ని బహూకరించిన మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్ సెప్టెంబరు 29:**
ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ లోక్‌భవన్‌లో మంగళవారం బస చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఆయనకు సాదర స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. అనంతరం జ్ఞాపికను అందజేశారు.
ఈ సందర్భంగా మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన జీవితం, పోరాటాలు, ప్రజా జీవిత అనుభవాలను పొందుపరిచిన 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' ఆత్మకథ పుస్తకాన్ని గవర్నర్ శివప్రతాప్ శుక్లాకు బహూకరించారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు ఆత్మీయంగా ముచ్చటించారు.కార్యక్రమంలో గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, సంయుక్త



కార్యదర్శి కొమండూరు శశి కిరణ్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ కు జాతీయ పురస్కారం
## ఆధార్ ముఖ గుర్తింపు విధానం విజయవంతం




**కోల్‌కతాలో 'ఆధార్ సంవాద్' పురస్కారం అందుకున్న చైర్మన్ శ్రీ వి.వి. శ్రీనివాసరావు ఐపీఎస్**

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,సెప్టెంబర్ 29:**
తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీసు నియామక బోర్డు (టీఎస్ఎల్‌పీఆర్‌బీ)ప్రతిష్ఠాత్మక జాతీయ పురస్కారాన్ని దక్కించుకుంది. పోలీసు ఉద్యోగాల ఎంపిక ప్రక్రియలో ఆధార్ ఆధారిత ముఖ గుర్తింపు (ఫేస్ అథెంటికేషన్) ద్వారా సమర్థంగా తనిఖీలు చేపట్టినందుకు గాను భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) 'ఆధార్ సంవాద్–2026' జాతీయ అవార్డుతో టిఎస్ఎల్పిఆర్బి ని సత్కరించింది. కోల్‌కతాలో మంగళవారం నాడు నిర్వహించిన 5వ జాతీయ భాగస్వాముల సదస్సులో కేంద్ర ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతికత, వాణిజ్య–పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద హాజరైన కార్యక్రమంలో టి ఎస్ ఎల్ పి ఆర్ బి ఛైర్మన్ వి.వి. శ్రీనివాసరావు ఈ పురస్కారాన్ని స్వీకరించారు.అక్రమాలకు తావులేకుండా నూతన సాంకేతికతపోలీసు ఉద్యోగ నియామకాల్లో ఇతరుల పేర్లతో హాజరయ్యే నకిలీ వ్యక్తులను (ఇంపర్సనేషన్) పూర్తిగా అరికట్టేందుకు, అత్యున్నత భద్రతా ప్రమాణాలను నెలకొల్పేందుకు నియామక మండలి నడుం బిగించింది. యూఐడీఏఐ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ మార్గదర్శకత్వంలో, తొలిసారిగా దరఖాస్తుదారుల కోసం అంతర్జాల రహిత (ఆఫ్‌లైన్) ఆధార్ ముఖ గుర్తింపు విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ఈ అత్యాధునిక విధానాన్ని విజయవంతంగా అమలు చేసిన తొలి నియామక సంస్థగా తెలంగాణ పోలీసు బోర్డు రికార్డు సృష్టించింది.
గత ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 16 వరకు తొలి విడత దరఖాస్తులు స్వీకరించిన సమయంలో.. అభ్యర్థులు తమ మొబైల్ ఫోన్ల ద్వారా ఆధార్ యాప్ ను ఉపయోగించి ముఖ గుర్తింపును పూర్తి చేశారు. మొత్తం దరఖాస్తుదారుల్లో ఏకంగా 98.7 శాతం మంది (4,23,348 మంది) ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయడం విశేషం. మిగిలిన 1.3 శాతం మందికి (5,652 మంది) యూఐడీఏఐ ప్రాంతీయ కార్యాలయ సమన్వయంతో అవసరమైన సాంకేతిక సహాయాన్ని అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నియామక ప్రక్రియల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించేందుకు ఆధార్ సాంకేతికతను సమర్థంగా వినియోగించుకున్న తీరును యూఐడీఏఐ ప్రశంసించింది. 17వ ఆధార్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన సదస్సులో ఈ ఘనతను కొనియాడుతూ పురస్కారాన్ని అందజేసింది. ఈ బృహత్తర ప్రక్రియలో శ్రమించిన టీఎస్ఎల్పీఆర్బి పాలనాధికారి ఏడ్ల రామకృష్ణ స్వామి, పర్యవేక్షకులు పిండిగ సునీల్ కుమార్, సాంకేతిక సహాయకులు మల్లెకేడి శ్రీనాథ్‌తో పాటు సాంకేతిక భాగస్వాములు బి. సుధాకర్, జి. శ్రీధర్ రావు, వి.వి. సాయి సుబ్రహ్మణ్యం, సిహెచ్. సురేష్, ఎన్. సాయి కిరణ్ రెడ్డి సేవలను బోర్డు కొనియాడింది. విశేష సహకారం అందించిన యూఐడీఏఐ హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ ఉప సంచాలకులు పి. సంగీత, సంచాలకులు కె.ఎం. భారతి, ఉప సంచాలకులు నైనిశ్రీ రంగనాథ్ రెడ్డి, సాఫ్ట్‌వేర్ నిపుణులు డి. వసంత్ కళ్యాణ్‌లకు టిఎస్ఎల్పిఆర్బి చైర్మన్ వి వి శ్రీనివాసరావు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## తప్పిపోయిన ఏడేళ్ల బాలుడు క్షేమం.. గంటల్లోనే ఆచూకీ గుర్తించిన జీడిమెట్ల పోలీసులు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29:**
ఈరోజు ఉదయం అనగా 10 గంటల ప్రాంతంలో బీహార్ కు సంబంధించిన ఉషాదేవి మరియు జితేందర్ గిరి అనే దంపతుల కుమారుడైనటువంటి విశాల్ వయసు అందాల ఏడు సంవత్సరాలు నిన్న సాయంత్రం ఇంటిదగ్గర ఆడుకుంటూ ఆడుకుంటూ తప్పిపోయాడు అని పోలీసు వారికి సమాచారం అందించడంతో జీడిమెట్ల ఇన్స్పెక్టర్ గారు త్వరగా స్పందించి కేసు నమోదు చేసి సీసీ కెమెరాలు పరిశీలించడగానికి నరేష్ని ఆదేశించడంతో సిఐ గారి ఆదేశాల మేరకు జీడిమెట్ల కానిస్టేబుల్ అయినటువంటి నరేష్ మరియు ఇతర సిబ్బంది తక్షణమే స్పందించి సీసీ కెమెరాలు వెతికి అట్టి



బాలుడిని గంటల వ్యవధిలోనే కనుక్కోవడం జరిగింది తదుపరి అట్టి బాలుడిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది ఇట్టి త్వరగా స్పందించినందుకు గాను జీడిమెట్ల పోలీసు వారికి ఆ బాలుడు యొక్క తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలియజేశారు

## బానుముక్కల అంగన్వాడి కేంద్రం-1లో ఘనంగా అంగన్వాడి ఉత్సవాలు:-లలిత ప్రభావతమ్మ(సూపర్వైజర్)

**పాములపాడు ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29:**
పాములపాడు మండలంలోని, భానుముక్కల గ్రామంలో ఉన్న 1వ సెంటర్ నందు అంగన్వాడి టీచర్ ఎం.స్వాతి ఆధ్వర్యంలో నిర్వహించిన (సేవా సంకల్ప్ అభియాన్) అంగన్వాడీ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లలిత ప్రభావతమ్మ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ లలిత ప్రభావతమ్మ మాట్లాడుతూ 3-5 సంవత్సరాలలోపు పిల్లలకు అట,పాటలతో విద్య పిపి1, పీపీ2 బుక్స్



వ్రాయించడం జరుగుతుందనీ, అలాగే మెనూ ప్రకారం భోజనం అందించడం జరుగుతుందనీ అన్నారు. ప్రధాన మంత్రి మాతృత్వ వందన గురించి చెప్పడం జరిగింది. పోషకహారం ప్రతి తల్లి బిడ్డ హక్కు అని, ఆరోగ్యంగా అమ్మ ఉన్నప్పుడు సురక్షితంగా బిడ్డ కూడా ఉంటుందన్నారు. పోషకారంతో ఆనందమైన కుటుంభం, మెరుగైన ఆరోగ్యశీ కోసం రంగు రంగుల సహజ సిద్ధ ఆహారం తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ ఎం.స్వాతి, ఏఎన్ఎం మునెమ్మ, ఆశ వర్కర్లు, గర్భిణీ లు, భలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## తుమ్మిడిహెట్టి నిర్మాణానికి అనుమతులు ఇప్పించండి

**-పీఆర్ఎల్ఐఎస్, సీతారామ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయండి**
**-కృష్ణా జలాల వినియోగంపై త్వరగా టెలీమెట్రీలు ఏర్పాటు చేయాలి**
**-జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వినతి**

**న్యూ ఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టంబర్ 29:**
తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి త్వరగా అనుమతులు ఇప్పించాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర కోరిన సమాచారాన్ని ఇప్పటికే సమర్పించామని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. ఢిల్లీలో జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డిమంగళవారంసాయంత్రంసమావేశమయ్యారు . ఈ సందర్భంగా కృష్ణా, గోదావరి బేసిన్లలో తెలంగాణ ప్రాజెక్టులకు సంబంధించిన పలు అంశాలపై కేంద్ర మంత్రితో వారు చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని ఎఫ్ఆర్ఎల్ ౦152 మీటర్ల స్థాయిలో నిర్మించేందుకు తెలంగాణ, మహారాష్ట్ర మధ్య త్వరగా అంగీకారం కుదిరేలా చూడాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఆ స్థాయిలో బ్యారేజీ నిర్మిస్తే గ్రావిటీ ఆధారంగా నీటిని



ఎల్లంపల్లికి తరలించేందుకు వీలుంటుందని తెలిపారు. దాంతో నీటి తరలింపునకు అవసరమయ్యే విద్యుత్ వినియోగం, విద్యుత్ వ్యయం తగ్గుతుందని వివరించారు. పాలమూరు–రంగారెడ్డి ఎత్తిపోతల పథకం (పీఆర్ఎల్ఐఎస్), డిండి ఎత్తిపోతల పథకం (డీఎల్ఐఎస్), సీతారామ సాగర్ బహుళార్థక ప్రాజెక్టు (ఎస్ఎస్ఎంపీ), గౌరవెల్లి రిజర్వాయర్లకు పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌కు విజ్ఞప్తి చేశారు. ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం పర్యావరణ అనుమతులకు మార్గదర్శకాలను జారీ చేస్తామని కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆయా ప్రాజెక్టులకు వెంటనే పర్యావరణ అనుమతులు మంజూరు చేయాలని సీఎం కోరారు. అనుమతుల జాప్యంతో ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరుగుతోందని సీఎం తెలిపారు. సమ్మక్కసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) వద్ద పెండింగ్‌లో ఉన్న అనుమతులను త్వరగా మంజూరు చేయాలని సీఎం విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టు డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పించామని, నీటిపారుదల ప్రణాళిక, అంతర్రాష్ట్ర అంశాలకు సంబంధించిన అనుమతులు ఇవ్వాలని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం నుంచి నిరభ్యంతర పత్రం పొందేందుకు తాము చర్చిస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.
కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఆధ్వర్యంలో చేపడుతున్న టెలీమెట్రీ యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాల ఏర్పాటుకు అవసరమైన రూ.4.15 కోట్లను తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే జమ చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. మొదటి దశ టెలీమెట్రీ యంత్రాలను ఏర్పాటు త్వరగా పూర్తి చేయడంతో పాటు రెండు, మూడో దశలకు సంబంధించిన యంత్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర మంత్రి జి. వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే గడ్డం వినోద్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటిపారుదల) ఆదిత్యనాథ్ దాస్, సీఎం సెక్రటరీ మాణిక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట పారిశుద్ధ్యానికి కొత్త ఊపిరి..
## 10 ఈ-ఆటోలు ప్రారంభించిన -ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ట్రైనెట్ న్యూస్, సెప్టంబర్ 29:**
జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరిచేందుకు స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ద్వారా అందజేసిన 10 ఎలక్ట్రికల్ ఈ–ఆటోలను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర , వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ , కౌన్సిలర్లు రామలక్ష్మి, గొట్టే నాగరాజు, గింజుపల్లి వెంకట్రావు తదితరులతో కలిసి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మాట్లాడుతూ, పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. స్వచ్ఛ ఆంధ్రా కార్పొరేషన్ ద్వారా జగ్గయ్యపేట మున్సిపాలిటీకి అందించిన ఈ 10 ఈ–ఆటోలు ఇంటింటికీ వెళ్లి చెత్తను సేకరించేందుకు వినియోగించనున్నట్లు చెప్పారు.
ప్రజలు తడి, పొడి, ఎలక్ట్రానిక్ మరియు ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా అందించే విధంగా ఈ వాహనాల్లో ప్రత్యేక విభాగాలు ఏర్పాటు చేశామని ఎమ్మెల్యే తెలిపారు. చెత్తను మూలం వద్దనే వేరు చేసి సేకరించడం ద్వారా పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.
మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ, జగ్గయ్యపేట పట్టణంలో పారిశుద్ధ్య సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ ఈ–ఆటోలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఇంటింటి చెత్త సేకరణ వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, చెత్తను తడి, పొడి, ఎలక్ట్రానిక్ మరియు ప్రమాదకర వ్యర్థాలుగా వేరు చేసి సేకరించేందుకు ఈ వాహనాలను వినియోగిస్తామని చెప్పారు. ప్రజలు కూడా మున్సిపాలిటీకి సహకరించి తమ ఇళ్ల వద్దనే చెత్తను వేరు చేసి అందించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ పి.వి.వి.డి. ప్రసాద్ మాట్లాడుతూ, కొత్త ఈ–ఆటోలను అవసరమైన వార్డులకు కేటాయించి డోర్ టు డోర్ చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. తడి, పొడి, ఎలక్ట్రానిక్ మరియు హానికర వ్యర్థాల కోసం ప్రత్యేక కంపార్ట్‌మెంట్లు ఉండటం వల్ల వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలు తమ వ్యర్థాలను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు.
ఈ సందర్భంగా ఈ–ఆటోలను అందించిన స్వచ్ఛ



ఆంధ్రా కార్పొరేషన్‌కు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో జగ్గయ్యపేటను పరిశుభ్రమైన పట్టణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గం ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ అక్బర్, మున్సిపల్, సచివాలయ సిబ్బంది, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు , శానిటరీ సెక్రటరీలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# బోరిగాం సీసీ రోడ్డు నిర్మాణంలో నాణ్యత డొల్ల!

**- రూ.9 లక్షలతో వేసిన రోడ్డు ఏడాదిలోపే పగుళ్లు.. భక్తులకు తప్పని అవస్థలు**
**- ఒకే ఆలయ మార్గంలో రెండు పనులు.. నాణ్యతపై గ్రామస్థుల సందేహాలు**
**- క్వాలిటీ కంట్రోల్‌తో విచారణ జరిపించాలి.. కలెక్టర్‌కు గ్రామస్థుల విజ్ఞప్తి**

**నిర్మల్ జిల్లా ట్రైనెట్ న్యూస్, సెప్టంబర్ 29:**
ప్రజాధనంతో చేపట్టే అభివృద్ధి పనులు నాణ్యతకు మారుపేరుగా నిలవాల్సి ఉండగా, బోరిగాం గ్రామంలో అందుకు భిన్నమైన పరిస్థితి కనిపిస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిర్మల్ జిల్లా తానూర్ మండలం బోరిగాం గ్రామపంచాయతీ పరిధిలోని మహాదేవ్ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే మార్గంలో ఈజీఎస్ (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) నిధులతో 202425లో నిర్మించిన సీసీ రోడ్డు పనుల నాణ్యతపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుమారు రూ.9 లక్షల వ్యయంతో నిర్మించిన రోడ్డు ఏడాది కూడా పూర్తికాకముందే పగుళ్లకు గురై దెబ్బతినడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామస్థుల వివరాల ప్రకారం.. ఆలయ పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను వేర్వేరు భాగాలుగా చేపట్టారు. మాజీ సర్పంచ్ బోదనపల్లి చంద్రకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో సుమారు రూ.40 లక్షలతో నిర్మించిన రోడ్డు నాణ్యమైన నిర్మాణ సామగ్రితో పూర్తయిందని స్థానికులు చెబుతున్నారు. అదే ప్రాంతంలో మండలానికి చెందిన నాయకుడు తానాజీ పటేల్ ఆధ్వర్యంలో సుమారు రూ.9 లక్షలతో చేపట్టిన మరో రోడ్డు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని ఆరోపిస్తున్నారు. తక్కువ వ్యవధిలోనే రోడ్డు దెబ్బతినడం ఈ ఆరోపణలకు కారణమవుతోంది.

**రోడ్డు దెబ్బతినడంతో భక్తులకు ఇక్కట్లు**
మహాదేవ్ వెంకటేశ్వర స్వామి ఆలయానికి నిత్యం వచ్చే భక్తులు, స్థానికులు దెబ్బతిన్న రోడ్డు కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. సీసీ రోడ్డుపై పగుళ్లు ఏర్పడటంతో పాటు కాంక్రీట్ దెబ్బతినడం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిర్మాణ సమయంలో నాణ్యత లేని సిమెంట్, ఇతర సామగ్రిని వినియోగించడం వల్లే రోడ్డు ఈ స్థితికి



చేరిందని వారు ఆరోపిస్తున్నారు. ఒకే ఆలయానికి వెళ్లే మార్గంలో నిర్మించిన రెండు రోడ్లలో ఒకటి మెరుగైన స్థితిలో ఉండగా, మరోటి తక్కువ కాలంలోనే దెబ్బతినడంపై గ్రామస్థులు పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే, రోడ్డు దెబ్బతినడానికి అసలు కారణాలు ఏమిటి? నిర్మాణంలో నాణ్యతా లోపాలు జరిగాయా? అనే విషయాలు అధికారుల సాంకేతిక పరిశీలనలో తేలాల్సి ఉంది.

**పనుల నాణ్యతను పరిశీలించారా?**
ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనులకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించారా? నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత నాణ్యతను నిర్ధారించారా? నిబంధనలకు అనుగుణంగానే బిల్లులు చెల్లించారా? అనే ప్రశ్నలు స్థానికుల నుంచి వినిపిస్తున్నాయి. రోడ్డు నిర్మాణం పూర్తయిన కొద్దికాలానికే దెబ్బతినడం పనుల పర్యవేక్షణపై అనుమానాలకు తావిస్తోందని వారు అంటున్నారు.
ప్రజల అవసరాల కోసం కేటాయించిన నిధులు సక్రమంగా వినియోగించబడేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. పనుల నాణ్యతను పట్టించుకోకుండా బిల్లులు చెల్లించి ఉంటే, అందుకు బాధ్యులైన వారిని గుర్తించాలని కోరుతున్నారు.

**కలెక్టర్ స్పందించి విచారణ జరిపించాలి**
బోరిగాం మహాదేవ్ వెంకటేశ్వర స్వామి ఆలయ మార్గంలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులపై నిర్మల్





జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా రూ.9 లక్షలతో నిర్మించిన రోడ్డు పనులపై క్వాలిటీ కంట్రోల్ విభాగం ద్వారా సమగ్ర సాంకేతిక విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. రోడ్డు నిర్మాణానికి ఉపయోగించిన సిమెంట్, కాంక్రీట్, ఇతర సామగ్రి నాణ్యతతో పాటు రోడ్డు మందం, పనుల కొలతలు, అంచనా వ్యయం, బిల్లుల చెల్లింపుల వివరాలను పరిశీలించాలని కోరుతున్నారు. విచారణలో నాణ్యతా లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే సంబంధిత కాంట్రాక్టర్‌తో పాటు బాధ్యులైన అధికారులపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టి ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలని కోరుతున్నారు. ప్రజాధనంతో నిర్మించిన రోడ్డు తక్కువ కాలంలోనే దెబ్బతినడంపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారోనని గ్రామస్థులు ఎదురుచూస్తున్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

బుధవారం ,సెప్టెంబర్,30, 2026

www.trinetnews.com

## ఆలూరు ఏపీ మోడల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా బోయ బాలరాజు ఏకగ్రీవం.



( కర్నూలు జిల్లా ఇన్చార్జ్ ) సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):
ఆలూరు మండల కేంద్రంలో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక ఆలూరు టిడిపి ఇన్చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా విద్యాభివృద్ధికి సహాయ సహకారాలు అందించే విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు నిర్వహిస్తే పాఠశాలల్లో సమస్యలను కమిటీ సభ్యులు కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు సమగ్రంగా పరిష్కరించుకుంటారు అనే ఉద్దేశంతో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆలూరు ఏపీ మోడల్ స్కూల్ లో 15 మంది కమిటీ సభ్యులు చైర్మన్ గా బోయ బాలరాజును, వైస్ చైర్మన్ గా రాధమ్మను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరు ఎన్నికను ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వీరేష్ ధ్రువీకరించారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ షేక్షావలి, మండల కో కన్వీనర్ కొమ్ము రాజు, ప్రతాప్,పట్టణ అధ్యక్షులు కిట్టు, డీలర్ అంబన్న, డీలర్అంజి, కేశవ్, సురేష్, వీరభద్రి, బండారు లక్ష్మన్న,కురువ ఈరన్న, మరియు ఏపీ మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ లను శాలువా పూలమాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు.

## మొలగవల్లి మండల ప్రజా పరిషత్ పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్షావలి ఏకగ్రీవం.



( కర్నూలు జిల్లా ఇన్చార్జ్ ) సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):
ఆలూరు మండలం పరిధిలోని మొలగవల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి శివప్రసాద్ ఆదేశాల మేరకు టిడిపిమండల కన్వీనర్ కటారి కొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికల నిర్వహించారు. ఈ ఎన్నికలలో జిల్లా పరిషత్ హై స్కూల్, మండల ప్రజా పరిషత్ పాఠశాల, ఆది ఆంధ్ర పాఠశాలకు తెలుగుదేశం పార్టీ మద్దతుదారులు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్, లుగా ఎన్నికయ్యారు. మండల ప్రజా పరిషత్ పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ గా డాక్టర్ షేక్షావలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎన్నిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కటారకొండ శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ జిల్లా నాయకులు అశోక్, మాజీ ఎంపీటీసీ పార్టీ యాదవ్, మోక మల్లయ్య, కురువ రామాంజనేయులు, సింగల్ విండో చైర్మన్ ఈ రప్ప, మాజీ స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ చైర్మన్ షేక్షావలి, డీలర్ ఆంజనయ్య, కొనకండ్ల సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఆలూరులో పల్లె పండుగ 3.0 అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి.



( కర్నూలు జిల్లా ఇన్చార్జ్ ) సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):
ఆలూరులో శ్రీశ్రీకు సుంకుల పరమేశ్వరి దేవి ఆలయం ప్రక్కన కోటవీధిలో పల్లె పండుగ 3.0 సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రతిష్టాత్మకంగా అభివృద్ధి పనులపై దృష్టి ఉంచి ప్రతి గ్రామము అభివృద్ధి చెందాలని తపనతో ముందుకు సాగుతున్న పల్లె పండుగను ప్రతి గ్రామంలో జరుపుకునే విధంగా మన ఆలూరు నియోజకవర్గానికి 21 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయమని ఇన్చార్జ్ శ్రీమతి వైకుంఠం జ్యోతి అన్నారు. కావున ప్రతి గ్రామంలో అభివృద్ధి పనులు ప్రారంభించి గ్రామాల సమస్యలను పరిష్కరించడమే మా ధ్యేయమన్నారు. గత పాలకులు కనీసం దుస్థితి చెందిన రోడ్లపై మట్టి కూడా వేయలేకపోయారు కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే నూతనంగా రోడ్లు నిర్మించడం, గ్రామాలలో సిసి రోడ్లు వేయడం, లింక్ రోడ్లను పూర్తి చేయడం వంటి పనులు వేగవంతంగా పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డి ఈ, మండల ఇంజనీర్, ఎంపీడీవో, ఈవో జిలాన్ భాష,టిడిపి నాయకులు చెన్నై నరసప్ప, క్లస్టర్ ఇంచార్జ్ షేక్షావలి, పట్టణ అధ్యక్షులు కిట్టు, ప్రతాప్, అంబన్న, డీలర్ అంజి, బోయ బాలరాజు, కేశవ్, గుండన్న, శివ, మరియు కోట వీధి ప్రజలు పాల్గొన్నారు.

## బాసర మండలంలో బీజేపీ పార్టీని బలోపేతం చేయండి - బీజేపీ నాయకులకు ఎమ్మెల్యే రామారావు పటేల్ సూచన



బైంసా, సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):
బాసర మండలంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయాలని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ బాసర మండల బీజేపీ నాయకులకు సూచించారు. పార్టీ పదవులు పొందిన నాయకులను ఆయన ఘనంగా సన్మానించారు.
ఈరోజు బైంసాలోని ఎమ్మెల్యే రామారావు పటేల్ నివాసంలో బాసర మండల బీజేపీ నాయకులు ఎమ్మెల్యేను కలిశారు. నిన్న బాసర మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ జిల్లా స్థాయి మరియు మండల స్థాయి పదవులు చేపట్టిన సందర్భంగా ఎమ్మెల్యేను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామారావు పటేల్ మాట్లాడుతూ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బాసర మండలంలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, అదే విధంగా కో-ఆపరేటివ్ ఎన్నికలు రాబోతున్నాయని, కావున బాసర మండలంలో పార్టీని బలోపేతం చేసి ముందుకు సాగాలని బాసర మండల నాయకులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో బాసర మండల బీజేపీ అధ్యక్షుడు పుట్నాల సాయినాథ్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఓబీసీ సుద్ద సాయిబాబా, జిల్లా కిసాన్ మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబర్ దేవునే శంకర్, లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ పోగుల రాజేశ్వర్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బిద్దూర్ రమేష్, జిల్లా ఆఫీస్ జనరల్ సెక్రెటరీ చౌహాన్ గణేష్, జిల్లా బీజేవైఎం ఎగ్జిక్యూటివ్ మెంబర్ యోగేష్, బాసర మండల కిసాన్ మోర్చా అధ్యక్షుడు బాలాపురం మనోహర్ రావు, మండల బీసీ మోర్చా అధ్యక్షుడు ఆర్. జలంధర్, మండల ఉపాధ్యక్షుడు కొందాపురం గంగాధర్, సిహెచ్. సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈశాన్య భారత వంటకాల వైవిధ్యాన్ని ప్రపంచానికి చాటే 'ది ఎన్‌చాంటింగ్ 8' డాక్యుమెంటరీ సిరీస్ ట్రైలర్‌ను ఆవిష్కరించిన కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా



ఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):
ఈశాన్య భారతదేశంలోని ఎనిమిది రాష్ట్రాల విభిన్న వంటకాల సంప్రదాయాలు, స్థానిక సమాజాల జీవన విధానం, సాంస్కృతిక వారసత్వాన్ని పరిచయం చేసే 'ది ఎన్‌చాంటింగ్ 8: ఎ కలినరీ జర్నీ త్రూ ది నార్త్ఈస్ట్' డాక్యుమెంటరీ సిరీస్ ట్రైలర్‌ను కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య ఎం. సింధియా న్యూఢిల్లీలో ఆవిష్కరించారు.
కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎండోనర్) నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆ శాఖ సహాయ మంత్రి డాక్టర్ సుకాంత మజుందార్, ఉన్నతాధికారులు, డాక్యుమెంటరీ నిర్మాణ బృందం సభ్యులు పాల్గొన్నారు.
ఈశాన్య భారతదేశంలోని ఎనిమిది రాష్ట్రాలకు చెందిన సంప్రదాయ వంటకాలు, విభిన్న సామాజిక వర్గాలు, సుసంపన్నమైన సాంస్కృతిక వారసత్వాన్ని జాతీయ స్థాయిలో పరిచయం చేయడమే ఈ డాక్యుమెంటరీ సిరీస్ ప్రధాన ఉద్దేశం. స్థానిక ఆహారం, రైతులు, ఆహార ఉత్పత్తిదారులు,ఆదివాసీసమాజాలసంప్రదాయాలను ప్రధానంగా చూపిస్తూ క్షేత్రస్థాయి కథన విధానంలో దీనిని రూపొందించారు.
కేంద్ర ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రిత్వ శాఖ, నార్త్ ఈస్టర్న్ కౌన్సిల్ సహకారంతో నార్త్ ఈస్టర్న్ రీజియన్ కమ్యూనిటీ రిసోర్స్ మేనేజ్‌మెంట్ సొసైటీ ఈ సిరీస్‌ను అమలు చేసింది. అర్బన్ మీడియా ప్రొడక్షన్స్ సంస్థ, ఫిలాండరింగ్ ఫోర్కర్ మీడియా సహకారంతో దీనిని నిర్మించింది.
ఎనిమిది ఈశాన్య రాష్ట్రాల్లోని వంటకాల ఆధారంగా ప్రేక్షకులను ప్రత్యేక ప్రయాణంలోకి తీసుకెళ్లేలా ఈ సిరీస్‌ను రూపొందించారు. ఆయా ప్రాంతాల్లో సహజంగా లభించే వనరులతో తయారయ్యే ఆహార పదార్థాలు, వాటి విశిష్టత, తరతరాలుగా కొనసాగుతున్న వంట విధానాలు, స్థానిక ప్రజల జీవన విధానంతో వాటికున్న అనుబంధాన్ని ఇందులో వివరించారు.
డాక్యుమెంటరీ నిర్మాణ సమయంలో స్థానిక సమాజాలు, రైతులు, ఆహార ఉత్పత్తిదారులతో చిత్ర బృందం సంభాషించింది. స్థానిక పదార్థాలు పండే ప్రాంతాల నుంచి వంటగదికి, అక్కడి నుంచి భోజనపాత్ర వరకు అవి సాగించే ప్రయాణాన్ని చిత్రీకరించింది. ఆహారంతోపాటు దాని వెనుక ఉన్న ప్రజలు, సంప్రదాయాలు, జీవన కథలను కూడా ఆవిష్కరించింది.
ఒకే వంటకాల సంస్కృతికి పరిమితం కాకుండా ఈశాన్య ప్రాంతంలోని విభిన్న సమాజాలు, భౌగోళిక పరిస్థితులు, స్థానిక పదార్థాలు, ఆదివాసీ విజ్ఞానం, రోజువారీ ఆహారపు అలవాట్లను ఈ సిరీస్ ప్రతిబింబిస్తుంది. స్థానికుల స్వరాలనే ప్రధాన కథనంగా తీసుకోవడం దీని ప్రత్యేకత. పర్యాటకం, స్థానిక ఉత్పత్తులు, ఆహార పరిశ్రమలకు ప్రోత్సాహం కల్పిస్తూ ఈశాన్య ప్రాంత ఆర్థిక అవకాశాలను దేశవ్యాప్తంగా పరిచయం చేయడానికి ఈ డాక్యుమెంటరీ దోహదపడనుంది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి భారతీయుడి బాధ్యత కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్



ఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):
పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, అది జాతీయ బాధ్యతని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ పేర్కొన్నారు. న్యూఢిల్లీలో ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అసోసియేషన్, ఇండియన్ మాస్టర్ మైండ్స్ సంయుక్తంగానిర్వహించిన నాలుగో 'ఎకో వారియర్ అవార్డ్స్--2026', ఎకో వారియర్ సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు.
అటవీ, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణలో విశేషసేవలందించినవారినిగుర్తించిసత్కరించేందుకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ అటవీ అధికారులు, పర్యావరణ పరిరక్షకులు, విధాన రూపకర్తలు, శాస్త్రవేత్తలు, పౌరసమాజం, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణలో ఆదర్శప్రాయమైన సేవలందించిన 15 మంది అటవీ అధికారులను పురస్కారాలతో సత్కరించారు.
ఈసందర్భంగా భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ దేశంలోని అటవీ సంపద నీరు, వాతావరణం, నేల, జీవవైవిధ్యం, ప్రజల జీవనోపాధికి ఆధారమైన కీలకమైన పర్యావరణ మౌలిక వసతి అని పేర్కొన్నారు. అటవీ పరిరక్షణలో క్షేత్రస్థాయి సిబ్బంది చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. గిరిజనులు, అడవులపై ఆధారపడి జీవిస్తున్న సమాజాలనుపర్యావరణపరిరక్షణలోభాగస్వాములుగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు.
ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ మరింత సంక్లిష్టంగా మారిందని మంత్రి తెలిపారు. అభివృద్ధి, ప్రజల జీవనోపాధి, ఆకాంక్షలు, వన్యప్రాణుల అవసరాల మధ్య సమతుల్యతను కాపాడుతూ అటవీ అధికారులు మొత్తం పర్యావరణ వ్యవస్థలను నిర్వహించాల్సి వస్తోందన్నారు. వాతావరణ మార్పులు, తరచూ సంభవిస్తున్న తీవ్రమైన వాతావరణ ఘటనలు, అటవీ అగ్నిప్రమాదాలు, నీటి కొరత, వన్యప్రాణుల ఆవాసాల విచ్ఛిన్నం, ఆక్రమణ జాతులతోపాటు భూమి, సహజ వనరులపై పెరుగుతున్న ఒత్తిడి ప్రధాన సవాళ్లుగా మారాయని వివరించారు.
అడవులు, వన్యప్రాణులు, వ్యవసాయం, నీటి వనరులు, జీవనోపాధి, మానవ నివాసాలను సమన్వయం చేస్తూ సమగ్ర భూభాగ ఆధారిత విధానాన్ని అనుసరించాలని సూచించారు. భారతదేశ సహజ సంపదను కాపాడే కీలక బాధ్యత అటవీ సేవలపై ఉందన్నారు.
అడవుల్లో గస్తీ నిర్వహిస్తూ, అగ్నిప్రమాదాలను ఎదుర్కొంటూ, వన్యప్రాణుల ఆవాసాలను రక్షిస్తున్న బీట్ గార్డులు, రేంజర్లు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది సేవలను ఎప్పటికీ మరువకూడదని మంత్రి అన్నారు. ప్రభుత్వ పరిరక్షణ విధానాలను క్షేత్రస్థాయిలో కార్యరూపంలోకి తీసుకొచ్చేది వారేనని కొనియాడారు.
ప్రచారానికి దూరంగా ధైర్యంగా పనిచేస్తూ, ప్రశంసలను ఆశించకుండా సేవలందించే వారి నిబద్ధతకు 'ఎకో వారియర్ అవార్డులు' గుర్తింపుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ పురస్కారాలు దేశంలోని అడవులు, వన్యప్రాణులు, పర్యావరణం కోసం మరింతమంది పనిచేసేలా స్ఫూర్తినివ్వాలని ఆకాంక్షించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ ఏకకాలంలో ముందుకు సాగగలవని భారత్ ప్రపంచానికి చాటుతోందన్నారు.
అవార్డుల ప్రదానోత్సవంలో కర్ణాటక కేడర్‌కు చెందిన 1976 బ్యాచ్ ఐఎఫ్ఎస్ అధికారి బ్రిజ్ కిశోర్ సింగ్ (బి.కె. సింగ్)లికు భూపేందర్ యాదవ్ జీవిత సాఫల్య పురస్కారాన్ని అందజేశారు. అటవీ, వన్యప్రాణుల పరిరక్షణకు ఆయన దశాబ్దాలపాటు అందించిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం ప్రదానం చేశారు. తన ఉద్యోగ జీవితంలో గంధపు చెక్క అక్రమ రవాణాను అరికట్టడంతోపాటు పేరుమోసిన స్మగ్లర్ వీరప్పన్ కార్యకలాపాలను నియంత్రించే ప్రయత్నాల్లో బి.కె. సింగ్ కీలక పాత్ర పోషించారు. కర్ణాటకలో అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణకు విశేషంగా కృషి చేశారు.

## కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై బీజేపీకి రాజీనామా - మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ మండల సీనియర్ నాయకుడు



కుబీర్, సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై బీజేపీ మండల సీనియర్ నాయకుడు బీజేపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు.
నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పల్సి గ్రామానికి చెందిన బీజేపీ మండల సీనియర్ నాయకుడు గౌరవ రవి ఈరోజు ముధోల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు జి. విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించి అభినందనలు తెలిపారు.
**ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి మాట్లాడుతూ** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు నేరుగా చేరుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తున్నారని, అందుకే ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షితులవుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి తగిన గౌరవం, ప్రాధాన్యత కల్పిస్తామని హామీ ఇచ్చారు.
కాంగ్రెస్ పార్టీలో చేరిన గౌరవ రవి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితుడై పార్టీలో చేరానని, రానున్న రోజుల్లో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, లోకేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్త గౌడ్, వార్డు మెంబర్ కామాజీ, పాల రాకేష్, తోట రవి, తోట దత్తు, పోతన్న, మాదన్న, సాయినాథ్, పవన్, మాజీ సర్పంచ్ శ్రావణ్, మాజీ సర్పంచ్ దత్తు గౌడ్ మరియు మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామసముద్రం మండలంలో ప్రశాంతంగా పాఠశాల యాజమాన్యం కమిటీ ఎన్నికలు



అన్నమయ్య జిల్లా సెప్టెంబర్ 29 (ట్రైనెట్ న్యూస్):
రామసముద్రం మండల వ్యాప్తంగా జడ్పీ, ఎంపీపీ, మోడల్, కస్తూర్బా పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నికలు మంగళవారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో ప్రధానోపాధ్యాయులు ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్, హెచ్ ఎం లు చిట్టిబాబు, వెంకటరమణ నాయుడు, వెంకటచలపతి రాజు, రమేష్ బాబు, వేదవతి,కె బి డి మస్తాన్ బీ, శ్రీనివాసులు నాయుడు ఎన్నికల ప్రక్రియను నిర్వహించారు.
మండల టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ కుమార్ గౌడ్ ప్రతి పాఠశాలలకు వెళ్లి టిడిపి పార్టీ కి సంబంధించిన వ్యక్తులను బరిలో ఉంచి గెలుపులో కీలక పాత్ర వహించారు, పాఠశాలల యాజమాన్యం కమిటీ ఎన్నికల్లో పాల్గొన్న నియోజకవర్గం టిడిపి అబ్జార్వర్ బాలుస్వామి,స్థానికం రాజేష్, శివారెడ్డి, మాలేనత్తం టిడిపి పార్టీ యువనాయకుడు రూపేష్ రెడ్డి, ఆన్సర్ బాషా,నడింపల్లె రమేష్ రెడ్డి,లోక రాజు, రాంమూర్తి రంగాని వెంకటేష్, పూలగుండ్ల పల్లె నాగరాజ, వేణుగోపాల్, మాజీ సర్పంచ్ రెడ్డి శేఖర్,మాలమహానాడు అధ్యక్షులు టి. కృష్ణప్ప,పాలు డైరీ శీన, అరికల రామాంజులు వీరణాల పవన్ కుమార్, కైకాల బాబు హోసూర్ చంద్రశేఖర్, శంకర,మట్లవారిపల్లె జడ్పీ హైస్కూల్ చైర్మన్ గా చినబాబాసాబ్
చెంబకూరు జడ్పీహెచ్ఎస్ చైర్మన్ గా కె.సోమశేఖర్, వైస్ చైర్మన్ గా జి.భవ్య,రామసముద్రం జడ్పీహెచ్ఎస్ చైర్మన్ గా చాంద్ బాషా, మోడల్ స్కూల్ చైర్మన్ గా ఎం.చెన్నకేశవులు, వైస్ చైర్మన్ గా రూప, కస్తూర్బా గాంధీ స్కూల్ చైర్మన్ గా బి.సరస్వతి, అరికెల జడ్పీ స్కూల్ చైర్మన్ గా టి.శ్రీనివాసులు,చొక్కాండ్లపల్లి జడ్పి హెచ్ఎస్ చైర్మన్ గా శశికల, వైస్ చైర్మన్ గా రమణప్ప, కె.సి.పల్లి జడ్ పి హై స్కూల్ చైర్మన్ గా కల్పన, తిరుమలరెడ్డిపల్లి ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా జి.సుధాకర్, ఆర్.నడింపల్లి ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా టి.చలపతి, నల్లచిన్నేపల్లి ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా మోహన్ రాజు, కాప్పల్లి ఎంపీపీ స్కూల్ చైర్మన్ గా గాండ్ల అంబరేష్,పెద్దకురప్పల్లి ఎంపీపీ పాఠశాల చైర్మన్ గా రామప్ప లు ఎన్నికయ్యారు.ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై హృషికేశవరెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు.ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్టాటిస్టికల్ బిజినెస్ రిజిస్టర్ బలోపేతానికి కీలక ఒప్పందం

## ఎంఎస్ఎంఈ, కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖల మధ్య అవగాహన ఒప్పందం



'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' సమాచార మార్పిడికి వ్యవస్థీకృత విధానం



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రినెట్ న్యూస్):

జాతీయ గణాంక వ్యాపార రిజిస్టర్‌ను అభివృద్ధి చేసి మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఎస్ఎంఈ), కేంద్ర గణాంకాలు--కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖ (ఎంఓఎస్పీఐ) మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

స్టాటిస్టికల్ బిజినెస్ రిజిస్టర్ (ఎస్‌బీఆర్) రూపకల్పనకు అవసరమైన సమాచారాన్ని పరస్పరం పంచుకునే విధానాన్ని సంస్థాగతం చేయడం ఈ ఒప్పందం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు.

ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, అభివృద్ధి కమిషనర్ డాక్టర్ రజనీశ్, ఎంఓఎస్పీఐ అదనపు డైరెక్టర్ జనరల్ డాక్టర్ దలీప్‌సింగ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇరు మంత్రిత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

**'ఉద్యమ్' సమాచార మార్పిడికి ఏపీఐలు**

ఎంఎస్ఎంఈ శాఖ వద్ద అందుబాటులో ఉన్న 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్'కు సంబంధించిన యూనిట్లవారీ సమాచారాన్ని అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్‌ల (ఏపీఐలు) ద్వారా గణాంకాల మంత్రిత్వ శాఖతో పంచుకునేందుకు ఈ ఒప్పందంలో విధివిధానాలను నిర్దేశించారు.

ద్విముఖ ఏపీఐ వ్యవస్థ ద్వారా సమాచార మార్పిడి జరుగుతుందని, ఈ డేటాను జాతీయ గణాంక వ్యాపార రిజిస్టర్ (ఎన్ఎస్‌బీఆర్) తయారీకి ఉపయోగిస్తారని వెల్లడించారు.

ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ 'ఉద్యమ్ రిజిస్ట్రేషన్' వ్యవస్థలోని సంబంధిత సమాచారాన్ని ఎంఓఎస్పీఐతో పంచుకోవడానికి ఈ ఒప్పందం క్రమబద్ధమైన వ్యవస్థను అందిస్తుంది. గణాంక అవసరాల కోసం వినియోగించే వ్యాపార సమాచార పరిధి, స్థిరత్వం, విశ్వసనీయతను మెరుగుపరచడానికి ఇది దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు.

# సికింద్రాబాద్, మహంకాళి జిల్లా ఓ బి సి మోర్చా ఆధ్వర్యంలో

## 'సేవా పాక్వాడ' -- వృద్ధాశ్రమంలో అన్నదానం





న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రినెట్ న్యూస్):

సికింద్రాబాద్, మహంకాళి జిల్లా ఓ బి సి మోర్చా నూతన కార్యవర్గ సభ్యుల నియామకం జరిగిన 24 గంటల్లోనే సమాజ సేవే ధ్యేయంగా అద్భుతమైన సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని (సెప్టెంబర్ 17) పురస్కరించుకుని నెల రోజుల పాటు నిర్వహిస్తున్న 'సేవా పక్వాడ లో భాగంగా మంగళవారం మధ్యాహ్నం గాంధీ హాస్పిటల్ సమీపంలోని వృద్ధాశ్రమంలో 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు ఆత్మీయంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమాన్ని జిల్లా ఓ బి సి మోర్చా అధ్యక్షులు శ్రీ వై. సురేష్ అధ్యక్షతన, జిల్లా ఓ బి సి ఇన్‌చార్జ్ మేకల సారంగపాణి మార్గదర్శకత్వంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు శీలం శివలింగం, రాజేష్ విశ్వం పాటు ప్రధాన కార్యదర్శులు, నూతన కమిటీ సభ్యులు మరియు పద్మారావు నగర్ నాయకులు విశేష సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

"సేవే పరమ ధర్మం" అనే లక్ష్యంతో సమాజ శ్రేయస్సు కోసం ఓ బి సి మోర్చా ఐక్యంగా పనిచేస్తుందని నాయకులు తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులకు, ఆఫీస్ బేరర్లకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

మూట గణేష్ముడిగుల సురేష్ కుమార్దన్నారం బిక్షపతిలు పాల్గొన్నారు.

# కవిత ప్రశ్నలను కేటీఆర్, హరీశ రావు సమాధానం చెప్పాలి

## తెలంగాణ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:

మాజీ మంత్రులు, బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావులపై తెలంగాణ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సొంత కుటుంబ సభ్యురాలు కల్వకుంట్ల కవిత సంధించిన సూటి ప్రశ్నలకే కనీసం బదులివ్వలేని నిస్సహాయ స్థితిలో ఆ ఇద్దరు నేతలు ఉన్నారని ఎద్దేవా చేశారు. అసలు కవిత చెప్పినట్లుగా హరీశ్ రావు ఒక 'గుంటనక్క' అని విమర్శించారు. కేసీఆర్ కుమారుడిగా జన్మించడమే ఏకైక అర్హతగా ఎదిగిన కేటీఆర్కు అసలైన నాయకత్వ లక్షణాలు ఏమాత్రం లేవని, కేసీఆర్ కొడుకు కాకపోతే ఆయనకు రాజకీయ మనుగడే ఉండేది కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడం తప్పంటూ కేటీఆర్ మాట్లాడటం ఆయన నియంతృత్వ పోకడలకు నిదర్శనమని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ పాలనలో తమ ఎమ్మెల్యేలు అడ్డగోలుగా నిధులు దోచుకునే స్వేచ్ఛను కేసీఆర్ కల్పించారని, అదే సమయంలో సొంత పార్టీ గిరిజన ఎమ్మెల్యేలు వేడుకున్నా నిధులు మంజూరు చేయకుండా తీవ్ర వివక్ష చూపారని ఆరోపించారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ వ్యక్తులతో కలిసి కేసీఆర్ కుటుంబం నడిపిన ఫామహౌస్లు, అక్రమ వ్యాపారాల గుట్టు రాష్ట్ర ప్రజలందరికీ పూర్తిగా తెలుసని అద్దంకి దయాకర్ ఆరోపించారు. పదేండ్ల అధికారంలో తెలంగాణ ఉద్యమంతో ఎలాంటి సంబంధం లేని వ్యాపారవేత్తలకు కోట్ల రూపాయలు దోచిపెట్టి, ఉద్యమానికి ప్రాణాలర్పించిన కోదండరాం, మందకృష్ణ మాదిగ వంటి నిజమైన పోరాట యోధులపై కేసులు పెట్టి జైళ్లకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యమ ద్రోహులను అందలం ఎక్కించి తెలంగాణను సర్వనాశనం చేసినందుకే వారికి ప్రజల పాపం తగిలి అధికారం కోల్పోయారని, ఎట్టి పరిస్థితుల్లోనూ బీఆర్ఎస్ న్ను మళ్లీ రానివ్వకూడదని రాష్ట్ర సమాజం ఇప్పటికే స్పష్టమైన నిర్ణయానికి వచ్చిందని తేల్చిచెప్పారు. పైసలు ఇచ్చి కృత్రిమంగా పాటలు, ప్రచారాలు చేయించుకోవడం మానుకుని, ముందు తమ సొంత కుటుంబంలోని ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్, హరీశ్ రావులకు హితవు పలికారు.

# రిమ్స్ అదిలాబాద్ ఘటనపై ఎన్సీపీసీఆర్ ప్రతినిధులతో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:

రాష్ట్రీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎన్సీపీసీఆర్ ) ప్రతినిధులు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (టీజీఎస్సీపీఆర్ ) చైర్‌పర్సన్ కోతకోట సీతా దయాకర్ రెడ్డి కమిషన్ సభ్యులతో సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా రిమ్స్ , అదిలాబాద్‌లో జరిగిన నవజాత శిశువుల అగ్ని ప్రమాద ఘటనపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా ఈనెల 24 న టీజీఎస్సీపీఆర్ బృందం రిమ్స్ అదిలాబాద్‌ను సందర్శించిన సందర్భంగా చేపట్టిన పరిశీలనలు, బాధిత కుటుంబాలతో జరిపిన సంభాషణలు, ఆసుపత్రి అధికారులతో సమావేశం, చికిత్స పొందుతున్న చిన్నారుల పరిస్థితి తదితర అంశాలను ఎన్సీపీసీఆర్ ప్రతినిధులకు వివరించారు.

ఈ సమావేశంలో చైర్‌పర్సన్ కోతకోట సీతా దయాకర్ రెడ్డి, గౌరవ సభ్యులు మర్రిపల్లి చందన, ప్రేమలత అగర్వాల్, వందనా గౌడ్, సరిత మరియు వచన్ కుమార్ బుర్కా పాల్గొన్నారు. పిల్లల భద్రత, ముఖ్యంగా ఆసుపత్రుల్లో నవజాత శిశువుల రక్షణకు సంబంధించిన భద్రతా ప్రమాణాలు, అత్యవసర పరిస్థితుల్లో స్పందనా వ్యవస్థలు, ఫైర్ సేఫ్టీ ఇతర ముందస్తు జాగ్రత్తలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరంపై సమావేశంలో చర్చ జరిగింది.

ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత శాఖల మధ్య సమన్వయంతో సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ఇరు కమిషన్లు ప్రస్తావించాయి.

# గ్రామీణ నీటి పథకాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం కీలకం

## 'సుజల్ గ్రామ సంవాద్' 11వ సంచికలో తాగునీటి వ్యవస్థల సుస్థిరతపై చర్చ



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రినెట్ న్యూస్):

గ్రామీణ తాగునీటి సరఫరా వ్యవస్థల నిర్వహణ, ఆస్తుల సంరక్షణలో గ్రామ పంచాయతీలు, స్థానిక ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని కేంద్ర తాగునీరు, పారిశుధ్య విభాగం (డీడీడబ్ల్యూఎస్) కార్యదర్శి అశోక్ కె.కె. మీనా పేర్కొన్నారు.

కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ పరిధిలోని తాగునీరు, పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో మంగళవారం బహుభాషా 'సుజల్ గ్రామ సంవాద్' 11వ సంచికను నిర్వహించారు. జల్ జీవన్ మిషన్ 2.0లో భాగంగా గ్రామీణ తాగునీటి వ్యవస్థల నిర్వహణ, మరమ్మతులపై గ్రామ పంచాయతీల ప్రతినిధులు,స్థానికప్రజలతో నేరుగా చర్చించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

అశోక్ కె.కె. మీనా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ జల్ జీవన్ మిషన్ అదనపు కార్యదర్శి, మిషన్ డైరెక్టర్ కమల్ కిశోర్ సోన్‌తోపాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అశోక్ మీనా మాట్లాడుతూ గ్రామీణ తాగునీటి వ్యవస్థలు దీర్ఘకాలంపాటు సమర్థంగా పనిచేసేలా చూడడంలో గ్రామ పంచాయతీల పాత్ర కీలకమన్నారు. క్షేత్రస్థాయిలో అమలవుతున్న వినూత్న విధానాలు, ఉత్తమ పద్ధతులను పంచుకునేందుకు 'సుజల్ గ్రామ సంవాద్' ఉపయోగకరమైన వేదికగా నిలుస్తోందని తెలిపారు. గ్రామ పంచాయతీలు పరస్పర అనుభవాల నుంచి నేర్చుకొని స్థానిక నీటి పాలనను బలోపేతం చేయాలని సూచించారు.

ప్రతి కుటుంబానికి సురక్షితమైన, నిరంతర, నమ్మకమైన తాగునీటి సేవలు అందాలంటే ప్రజాప్రతినిధులు, గ్రామ నీరు--పారిశుధ్య కమిటీలు, స్థానిక ప్రజలు చురుగ్గా భాగస్వాములు కావాలని చెప్పారు.

**నిర్వహణ బాధ్యత గ్రామ పంచాయతీలదే**

తాగునీటి రంగంలో పంచాయతీరాజ్ సంస్థలకు రాజ్యాంగబద్ధమైన బాధ్యత ఉందని అశోక్ మీనా గుర్తుచేశారు. నీటి సరఫరా పథకాల నిర్వహణ, మరమ్మతులపై గ్రామ పంచాయతీలు మరింత బాధ్యత తీసుకోవాలన్నారు. వినియోగదారుల రుసుముల వసూలు వ్యవస్థను బలోపేతం చేసి, పథకాల ఆర్థిక సుస్థిరతను మెరుగుపరచాలని సూచించారు.

భూగర్భ జలాల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ వంటి చర్యలు చేపట్టి నీటి వనరులను కాపాడాలని కోరారు. రాష్ట్రాల నిర్వహణ విధానాలు, అందుబాటులో ఉన్న వనరులను సమర్థంగా వినియోగించుకోవడం ద్వారా తాగునీటి మౌలిక సదుపాయాలపై ప్రజల్లో యాజమాన్య భావనను పెంపొందించాలని పేర్కొన్నారు.

ఈ సంవాద్‌లో నాలుగు గ్రామ పంచాయతీ కేంద్రాల నుంచి క్షేత్రస్థాయి ప్రతినిధులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీ ప్రతినిధులు, గ్రామ నీరు--పారిశుధ్య కమిటీల సభ్యులు, జల్ సహియాలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, క్షేత్రస్థాయి సిబ్బందితోపాటు రాష్ట్ర జల్ జీవన్ మిషన్ డైరెక్టర్లు, జిల్లా కలెక్టర్లు, జిల్లా మేజిస్ట్రేట్లు, డిప్యూటీ కమిషనర్లు, జిల్లా నీరు--పారిశుధ్య మిషన్ అధికారులు వర్చువల్‌గా హాజరయ్యారు.

నీటి సరఫరా పథకాల నిరంతర నిర్వహణ, స్థానిక ఆపరేటర్లకు నైపుణ్య శిక్షణ, నీటి నాణ్యత, క్రిమిసంహారక చర్యలు, వినియోగదారుల రుసుముల ద్వారా ఆర్థిక స్థిరత్వం, తాగునీటి వనరుల పరిరక్షణ, 'జల్ అర్పణ్' తదితర అంశాలపై చర్చించారు. విశ్వసనీయమైన తాగునీటి సేవల వల్ల ఆరోగ్యం, విద్య, మహిళా సాధికారత, స్థానిక జీవనోపాధులపై కలిగే సానుకూల ప్రభావాన్ని వివరించారు.

**ప్రతి ఇంటికీ కుళాయి నీరు**

మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయిని జిల్లా సకారియా గ్రామ పంచాయతీ ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకున్నారు. జల్ జీవన్ మిషన్ అమలుకు ముందు గ్రామస్థులు తాగునీటి కోసం బావులు, బోరుబావులపై ఆధారపడేవారని తెలిపారు. ప్రస్తుతం ప్రతి ఇంటికీ పైపుల ద్వారా తాగునీరు అందుతోందని, గ్రామం 'హర్ ఘర్ జల్' హోదాను సాధించిందని వెల్లడించారు.

2026 మార్చి 16న గ్రామంలో 'జల్ అర్పణ్' కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. తాగునీటి సేవల నిర్వహణ కోసం ప్రతి కుటుంబం నుంచి నెలకు రూ.150 వినియోగదారుల రుసుముగా వసూలు చేస్తున్నామని, బిల్లులు, చెల్లింపులను డిజిటల్ వేదికల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. వారానికోసారి నీటి నాణ్యత పరీక్షలు చేపడుతున్నామని, శిక్షణ పొందిన స్థానిక ఆపరేటర్లు పథకాన్ని సమర్థంగా నిర్వహిస్తున్నారని వివరించారు.

'హర్ ఘర్ జల్' గ్రామాల్లో నీటి సరఫరా సేవలు నిరంతరం కొనసాగాలంటే బలమైన నిర్వహణ వ్యవస్థలు, నీటి వనరుల పరిరక్షణ చర్యలు అవసరమని జిల్లా, రాష్ట్ర అధికారులు పేర్కొన్నారు. తాగునీటి మౌలిక సదుపాయాలు, నీటి వనరుల పరిరక్షణ కోసం 16వ ఆర్థిక సంఘం నిర్దేశిత గ్రాంట్లను సమర్థంగా వినియోగించాలని సూచించారు. ఖర్చుల ప్రణాళిక, పర్యవేక్షణకు 'ఈ-గ్రామ్ స్వరాజ్' పోర్టల్‌ను ఉపయోగించుకోవాలని గ్రామ పంచాయతీలను కోరారు.

# భారత్‌ను ప్రపంచ ఆహార కేంద్రంగా తీర్చిదిద్దాలి

## 'టీమ్ అగ్రికల్చర్' స్ఫూర్తితో కేంద్రం, రాష్ట్రాలు కలిసి పనిచేయాలి



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రినెట్ న్యూస్):

భారత్‌నుప్రపంచ ఆహార కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలకు అతీతంగా 'టీమ్ అగ్రికల్చర్' స్ఫూర్తితో కలిసి పనిచేయాలని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పిలుపునిచ్చారు. దేశ ఆహార భద్రతను పరిరక్షించడంతోపాటు రైతుల జీవనోపాధిని మెరుగుపరచడమే ప్రభుత్వాల ప్రధాన లక్ష్యంగా ఉండాలని పేర్కొన్నారు.

జాతీయ వ్యవసాయ సదస్సు--రబీ ప్రచారం 2026 రెండో రోజు కార్యక్రమానికి శివరాజ్‌సింగ్ చౌహాన్ అధ్యక్షత వహించారు. వివిధ రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చౌహాన్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం, మార్గదర్శకత్వంలో కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు వస్తుంటాయి.. పోతుంటాయి. కొన్ని పార్టీలు ఏర్పడి, మరికొన్ని కనుమరుగవుతాయి. కానీ దేశం, రైతులు శాశ్వతంగా ఉంటారని వ్యాఖ్యానించారు.

ఈ సదస్సు రాజకీయాలకు వేదిక కాదని, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయడానికి, రైతుల ప్రయోజనాలను పరిరక్షించడానికి ఆచరణాత్మక మార్గాలను అన్వేషించడమే దీని ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రధానమంత్రి మోదీ నాయకత్వంలో తీసుకున్న ప్రతి ప్రధాన విధాన నిర్ణయం, అంతర్జాతీయ ఒప్పందంలో రైతుల ప్రయోజనాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు.

**పది రాష్ట్రాలకు రూ.1,200 కోట్ల నిధులు**

ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన (పీఎం--ఆర్‌కేవీవై) కింద పది రాష్ట్రాలకు రూ.1,200 కోట్లకు పైగా నిధుల మంజూరు పత్రాలను ఆయా రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులకు శివరాజ్‌సింగ్ చౌహాన్ అందజేశారు. పశ్చిమ బెంగాల్‌కు రూ.290 కోట్లు, హర్యానాకు రూ.198 కోట్లు, ఛత్తీస్‌గఢ్‌కు రూ.181 కోట్లు, అరుణాచల్‌ప్రదేశ్‌కు రూ.154 కోట్లు, బిహార్‌కు రూ.114 కోట్లు, కర్ణాటకకు రూ.104 కోట్లు మంజూరు చేశారు. మిజోరాంకు రూ.75 కోట్లు, హిమాచల్‌ప్రదేశ్‌కు రూ.64 కోట్లు, జార్ఖండ్‌కు రూ.58 కోట్లు, పంజాబ్‌కు రూ.43 కోట్ల చొప్పున కేటాయించారు.

కేంద్ర ప్రభుత్వం కేవలం విధానాల రూపకల్పనకే పరిమితం కావడం లేదని చౌహాన్ తెలిపారు. పథకాల అమలు క్షేత్రస్థాయిలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రారంభమయ్యేలా రాష్ట్రాలకు సకాలంలో వనరులను కూడా అందిస్తున్నట్లు చెప్పారు.

**దేశవ్యాప్తంగా 'ఖేత్ బచావో అభియాన్'**

వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్రం, రాష్ట్రాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేస్తామని చౌహాన్ ప్రకటించారు. పంటలు, వ్యవసాయ భూములను రక్షించేందుకు దేశవ్యాప్తంగా 'ఖేత్ బచావో అభియాన్' చేపట్టనున్నట్లు వెల్లడించారు. భారత వ్యవసాయ ఉత్పత్తులకు కొత్త వాణిజ్య అవకాశాల ద్వారా అంతర్జాతీయ మార్కెట్లలో మరింత విస్తృతమైన గుర్తింపు లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రైతులకు మెరుగైన ఆదాయం లభించేందుకు, దేశ వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతులు పెరిగేందుకు కేంద్రం అవసరమైన చర్యలు తీసుకుంటోందన్నారు.

సహజ వ్యవసాయం, సమీకృత వ్యవసాయ విధానాలు, పంటల వైవిధ్యీకరణ ద్వారా వ్యవసాయ రంగాన్ని మరింత సుస్థిరంగా తీర్చిదిద్దవచ్చని చెప్పారు. వ్యవసాయ ఉత్పాదకత పెంపుతోపాటు నేల ఆరోగ్యం, నీటి వనరులు, పర్యావరణ పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు.

**వ్యవసాయ వృద్ధిరేటు 4.5 శాతానికి పెరుగుదల**

2015 నుంచి దేశ వ్యవసాయ రంగ వృద్ధిరేటు 3 శాతం నుంచి 4.5 శాతానికి పెరిగిందని చౌహాన్ వెల్లడించారు. ఆహార ధాన్యాల ఉత్పత్తిలో సగటు వార్షిక పెరుగుదల గతంలో సుమారు 40 లక్షల టన్నులుగా ఉండగా, ప్రస్తుతం అది ఏడాదికి 84 లక్షల టన్నులకు పెరిగిందన్నారు.

2023--24 నుంచి 2025--26 వరకు కేవలం రెండేళ్ల వ్యవధిలో రబీ ఆహార ధాన్యాల ఉత్పత్తి అపూర్వంగా 205 లక్షల టన్నులు పెరిగిందని తెలిపారు. రాష్ట్రాల వ్యవసాయ శాఖలు, శాస్త్రవేత్తలు, రైతుల సమష్టి కృషితోనే ఈ చారిత్రక వృద్ధి సాధ్యమైందని ప్రశంసించారు.

ఈ సదస్సులో కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ సహాయ మంత్రులు రామ్‌నాథ్ ఠాకూర్, భగీరథ్ చౌధరి, వ్యవసాయ శాఖ కార్యదర్శి అతీష్ చంద్ర, భారత వ్యవసాయ పరిశోధన మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ ఎం.ఎల్. జాట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, వివిధ వ్యవసాయ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న అల్లు అర్జున్ భార్య స్నేహా రెడ్డి







సెప్టెంబర్ 29 (ట్రినెట్ న్యూస్):

స్నేహా రెడ్డి అంటే చాలామందికి ముందుగా గుర్తుకు వచ్చేది స్టార్ హీరో అల్లు అర్జున్ భార్యగానే. అయితే ఆమె తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వ్యాపారవేత్తగా, తల్లిగా, ఫిట్‌నెస్ ప్రియురాలిగా, డిజిటల్ పర్సనాలిటీగా స్నేహా రెడ్డి తనకంటూ ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారు. సోషల్ మీడియాలో ఆమెకు 91 లక్షలకు పైగా ఫాలోవర్లు ఉన్నారు.

స్నేహా రెడ్డి నిర్వహిస్తున్న పికాబూ (Picaboo) స్టూడియో ఆమె వ్యాపార ప్రయాణంలో ముఖ్యమైన భాగంగా ఉంది. మరోవైపు ఫిట్‌నెస్, ఆరోగ్యంపై కూడా ఆమె ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. తరచూ తన వర్కౌట్స్, యాక్టివ్ లైఫ్‌స్టైల్‌కు సంబంధించిన ఫొటోలు, వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తుంటారు. కుటుంబానికి కూడా స్నేహా రెడ్డి ఎంతో ప్రాధాన్యత ఇస్తారు. తన పిల్లలతో కలిసి గడిపే అందమైన క్షణాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. అలాగే ఆమె షేర్ చేసే ట్రావెల్, ఫ్యాషన్, లైఫ్‌స్టైల్ పోస్టులకు కూడా మంచి ఆదరణ లభిస్తోంది.

అల్లు అర్జున్‌తో వివాహం కారణంగా స్నేహా రెడ్డి దేశంలోని ప్రముఖ సెలబ్రిటీ కుటుంబాల్లో ఒకటైన అల్లు కుటుంబంలో భాగమయ్యారు. అయితే కాలక్రమంలో ఆమె తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపును ఏర్పరుచుకున్నారు. వ్యాపారం, కుటుంబం, ఫిట్‌నెస్, ట్రావెల్, సోషల్ మీడియా ఇలా అన్ని రంగాలను సమతూకంగా కొనసాగిస్తూ స్నేహా రెడ్డి తనకంటూ ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని సంపాదించుకున్నారు. ప్రస్తుతం ఆమెను అల్లు అర్జున్ భార్యగా మాత్రమే కాకుండా విజయవంతమైన వ్యాపారవేత్తగా, ప్రముఖ డిజిటల్ సెలబ్రిటీగా కూడా గుర్తిస్తున్నారు.

# మోదీని ఎదుర్కొనే దమ్ములేక ఈసీపై, ఈవీఎంలపై నిందలేస్తారా?
# సర్ ప్రకియవల్లే గెలిచామని కేరళ కాంగ్రెస్ నేతలు ప్రకటించిన విషయం
# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ మర్చిపోయిందా?

**కేంద్రంపై నెపం నెట్టడం దుర్మార్గంలి**
**ఎన్నికల్లో ఎవరు గెలవాలనేది ప్రజలు నిర్ణయిస్తారులి**
**ఆధారాలుంటే బయటపెట్టండి**
**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు**



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో గెలిచే దమ్ము లేక, కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే దమ్ములేక ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ సర్ పై నిందలు మోపుతూ ఎన్నికల సంఘాన్ని టార్గెట్ చేయడం సిగ్గు చేటని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ విమర్శించారు. నరేంద్రమోదీ రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్ చేయడం సిగ్గు చేటన్నారు. "నరేంద్రమోదీ ఎందుకు రాజీనామా చేయాలి? దేశ ప్రజలు 3సార్లు వరుసగా అప్రతిహతంగా గెలిపించినందుకు రాజీనామా చేయాలా? భారత ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనాన్ని, భారతీయుల సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్నందుకు రాజీనామా చేయాలా? అభివృద్ధి , ఆర్థిక ప్రగతిలో భారత్ ను అగ్రదేశాల సరసన నిలిపినందుకు రాజీనామా చేయాలా?" అని ప్రశ్నించారు. మోదీ ప్రభుత్వాన్ని బ్రిటీష్ పాలనతో పోల్చడం హేయనీయమని, భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేయడమేనని విమర్శించారు. సర్ ప్రక్రియను పకడ్బందీగా అమలు చేసే విషయంలో రాష్ట్ర ప్రభుత్వ అధికారులే కీలక పాత్ర పోషిస్తున్నారనే సోయి లేకుండా కేంద్రంపైనా, ఎన్నికల సంఘంపైనా నిందలు మోపడం సిగ్గు చేటన్నారు. సర్ ప్రక్రియ అమలులో లోపాలుంటే సరిదిద్దుకునే వ్యవస్థ అందుబాటులో ఉందని తెలిపారు. సర్ ద్వారా ఏ ఒక్క అర్హుడైన ఓటరుకు అన్యాయం జరగకుండా చూడాలని, అదే సమయంలో అనర్హులైన, డూప్లికేట్ ఓటర్లు ఓటరు జాబితాలో ఉండటానికి వీల్లేదని ఉద్ఘాటించారు. సర్ ప్రక్రియలో పాలు పంచుకునేందుకు రాజకీయ పార్టీలు నియమించే బూత్ లెవల్ ఏజెంట్స్ కు కూడా ఎన్నికల సంఘం అవకాశం ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా వ్యవహరించే ఎన్నికల కమిషన్ ను సైమన్ కమిషన్ తో పోల్చడమంటే ఆకాశంపై ఉమ్మి వేయడమేనని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి భారతీయ జనతా పార్టీని ఓడించే దమ్ము ధైర్యం లేదు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి నిమగ్నమై అహర్నిశలు కష్టపడుతున్న నరేంద్రమోదీ ప్రభుత్వాన్ని ఓడించడం సాధ్యం కాదని సోనియాగాంధీ, మల్లిఖార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ భావిస్తున్నట్లుంది. అందుకే ప్రజాస్వామ్య మూల స్థంభాలపై ప్రజల్లో చులకన భావన కలిగేలా దుష్ప్రచారం చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలనుకుంటోంది. అందులో భాగంగానే ఎన్నికల సంఘంపైన, ఎన్నికల కమిషనర్ పైన, ఈవీఎంలపైన పదేపదే అరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు భారత ప్రజాస్వామ్య వ్యవస్థను అపహాస్యం చేసేలా ఉంది. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రజలు ఓట్లేసి మూడుసార్లు గెలిపించిన మోదీ ప్రభుత్వాన్ని బ్రిటీష్ పాలనతో పోల్చడం హేయనీయం. ఇటలీ మూలాలు కలిగిన నేతలు సారధ్యం వహిస్తున్న కాంగ్రెస్ కు భారత ప్రజాస్వామ్యం అంటే ఎంత చులకన భావన ఉందో ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి? కాంగ్రెస్ పార్టీ ఓటమికి ఎన్నికల కమిషనర్ ను, ఈవీఎంలను బాధ్యులుగా చేయడం విడ్డూరంగా ఉంది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ, కర్నాటక, కేరళ, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లో గెలిచింది. అట్లాగే అనేక చోట్ల ఎంపీలు, ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిచారు. ఈవీఎంల ఫెయిల్యూర్, ఎన్నికల కమిషనర్ వ్యవహార శైలివల్లే అక్కడ కాంగ్రెస్ గెలిచినట్లా? ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాజీనామా చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ డిమాండ్ చేయడం సిగ్గు చేటు అని బండి సంజయ్ అన్నారు.

# మల్లారెడ్డి వైద్య చికిత్స కు ఎం.ఎల్.ఏ. పద్మారావు గౌడ్
# రూ.1.50 లక్షల వైద్య సాయం

**హైద్రాబాద్ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్,29.**
సితఫలమండీ లోని బీదల బస్తీ కి చెందిన మల్లారెడ్డి కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ తగిన సాయానికి సీతాఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు తీగుల్ల పద్మారావు గౌడ్ ను ఆశ్రయించారు. వెంటనే ముఖ్యమంత్రి కార్యాలయాన్ని సంప్రదించిన ఎం.ఎల్.ఏ. పద్మారావు గౌడ్ ఆయనకు రూ. లక్షన్నర మేరకు విలువజేసే వైద్య చికిత్స మంజూరు మంజూరు పత్రాన్ని సమకూర్చి మంగళ వారం తన కార్యాలయంలో ఎల్.ఓ.సి. మంజూరు పత్రాలను వారి కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏ అవసరానికైనా ప్రజలు తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని, వైద్య సేవలకు అధిక



ప్రాముఖ్యతను కల్పిస్తామని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా సూచించారు. తాజా మాజీ కార్పొరేటర్ సామల హేమ నేతలు పాల్గొన్నారు.

# తెలంగాణలో విస్తృతమైన పెట్టుబడి అవకాశాలు
# ఇన్వెస్టర్స్ సద్వినియోగం చేసుకోవాలి -అసెంబ్లీ స్పీకర్ ప్రసాద్




**న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
జర్మనీలో తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నేతృత్వంలోని అసెంబ్లీ ప్రతినిధి బృందం పర్యటన కొనసాగుతోంది. జర్మనీలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్ జనరల్ కార్యాలయంలో తెలంగాణలో పెట్టుబడి అవకాశాలు, తెలుగు ప్రవాసులతో అనుసంధానం అంశాలపై సమావేశం నిర్వహించారు. తెలంగాణలో అందుబాటులో ఉన్న పెట్టుబడుల అవకాశాలు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు, ఇన్నోవేషన్, టెక్నాలజీ వంటి వివిధ రంగాల్లో ఉన్న అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ ను భారత కాన్సులేట్ ప్రతినిధులు శాలువాతో సత్కరించారు. అంతకుముందు.. ఈ బృందానికి అక్కడి అధికారులు ఘన స్వాగతం పలికారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ,
తెలంగాణ రాష్ట్రంలో ఇన్వెస్టర్స్ కు అపారమైన అవకాశాలు ఉన్నాయని, గ్రేటర్ హైదరాబాద్ చాలా వేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. హైదరాబాద్ పెట్టుబడులకు అనుకూలమైన ప్రాంతంగా అభివృద్ధి చెందిందని, ముఖ్యంగా ఐటీ, ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఇన్నోవేషన్ వంటి రంగాల్లో హైదరాబాద్ ప్రత్యేక గుర్తింపు సాధించిందన్నారు. విదేశాల్లో స్థిరపడిన తెలుగు ప్రజలు తమ మాతృభూమితో తమ అనుబంధాన్ని కొనసాగిస్తూనే, తెలంగాణ అభివృద్ధిలోనూ భాగస్వాములు కావాలి" అని పిలుపునిచ్చారు. జర్మనీతో పాటు యూరప్‌లోని పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు తెలంగాణలో ఉన్న అన్ని అవకాశాలను పరిశీలించాలని కోరారు. ప్రవాస తెలంగాణ వాసులు రాష్ట్రానికి పెట్టుబడులు, సాంకేతిక పరిజ్ఞానం, నైపుణ్యాలను తీసుకురావడంలో గొప్ప వారధిగా నిలవాలని స్పీకర్ ప్రసాద్ సూచించారు. "ప్రపంచంలోని వివిధ దేశాల్లో ఉన్న తెలుగు వాళ్లు తమ ప్రతిభతో ఉన్నత స్థానాలకు చేరుకోవడం చాలా గర్వకారణమని, వారు జన్మభూమి అభివృద్ధికి తమవంతు సహకారం అందించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ శాసన మండలి సెక్రెటరీ డా నరసింహాచార్యులు, అసెంబ్లీ సెక్రెటరీ ఆర్ తిరుపతి, లేజిస్లేచర్ ప్రతినిధి బృందం సభ్యులు, భారత కాన్సులేట్ అధికారులు, తెలుగు ప్రవాసులు తదితరులు పాల్గొన్నారు. జర్మనీ–భారత పార్లమెంటరీ మైత్రి కార్యక్రమంలో భాగంగా 2024లో జర్మనీలోని రైన్‌ల్యాండ్ రాష్ట్ర స్పీకర్ హెంద్రిక్ హెరింగ్ బృందం హైదరాబాద్‌లోని అసెంబ్లీని సందర్శించింది. ఇప్పుడు దానికి రిటర్న్ విజిట్‌గా తెలంగాణ స్పీకర్ బృందం జర్మనీలో పర్యటిస్తోంది. యూరప్ లోని జర్మనీ తర్వాత ఆస్ట్రియా, స్విట్జర్లాండ్ లో ఈ బృందం పర్యటించనుంది. వచ్చే నెల 9వ తేదీన శాసన సభ స్పీకర్, శాసన మండలి చైర్మన్ గారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం తిరిగి హైదరాబాద్ కు చేరుకుంటుంది. సెప్టెంబర్ 13 నుంచి 18వ తేదీ వరకు దక్షిణాఫ్రికాలోని కేప్ టౌన్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ జరిగింది. కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ కు కొనసాగింపుగా విదేశీ పర్యటనకు ఈ బృందం వెళ్లింది. విదేశీ పర్యటనలో భాగంగా రాష్ట్ర అసెంబ్లీ ప్రతినిధి బృందం ఆయా దేశాల పార్లమెంట్లను సందర్శించి, అక్కడి పార్లమెంటరీ విధానాలను పరిశీలిస్తుంది.

# ఉద్యోగులు.. క్రీడలు, కళలపై ఆసక్తి పెంచుకోవాలి: మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 29:**
ఉద్యోగులు విధులను సమర్థంగా నిర్వర్తించడంతో పాటు క్రీడలు, కళలు, సాంస్కృతిక కార్యక్రమాలపై ఆసక్తి పెంచుకోవాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సచివాలయ సాంస్కృతిక ఉత్సవానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, స్పెషల్ సీఎస్ మహేష్ దత్ హెక్కా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఉద్యోగులు నిత్యం ఎంతో బిజీగా, పని ఒత్తిడితో విధులు నిర్వర్తిస్తుంటారని తెలిపారు. ఉద్యోగి పని సామర్థ్యంతో పాటు శారీరక, మానసిక ఆరోగ్యం కూడా ముఖ్యమన్నారు. క్రీడలు, కళలు, సాహిత్యం, సంగీతం, నృత్యం మనసుకు శారీరక, మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని మంత్రి అన్నారు. సచివాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు, సిబ్బందిలో దాగి ఉన్న కళా ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఉద్యోగులు కేవలం ఫైళ్లు, విధులు, బాధ్యతలకే పరిమితం కాకుండా తమలోని సృజనాత్మకతను కూడా వెలికితీయాలని సూచించారు. గెలుపు, ఓటమి కంటే కార్యక్రమాల్లో పాల్గొనడం, తమ ప్రతిభను ప్రదర్శించడం, సహోద్యోగులతో కలిసి ఆనందాన్ని పంచుకోవడం ముఖ్యమని చెప్పారు.
ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని పెంచేందుకు తరచుగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకోవాలని



జూపల్లి సూచించారు. ఉద్యోగులు బాగా పనిచేస్తే దాని ప్రభావం ప్రభుత్వ పనితీరు, ప్రజలకు అందే సేవలపై ఉంటుందని అన్నారు. విధులతో పాటు ఆటలు, క్రీడలు, పాటలపై ఆసక్తి పెంచుకోవడం వల్ల ఉద్యోగుల్లో కొత్త ఉత్సాహం వస్తుందని పేర్కొన్నారు.

**ప్రాచీన సంస్కృతిని కాపాడుకోవాలి**
భారతదేశానికి ఎంతో ప్రాచీనమైన సంస్కృతి, సంప్రదాయాలు, కళలు ఉన్నాయని మంత్రి తెలిపారు. విదేశాల్లో స్థిరపడిన భారతీయులు సైతం తమ పిల్లలకు భారతీయ కళలు, సంస్కృతిని నేర్పిస్తున్నారని గుర్తుచేశారు. ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూనే మన పూర్వీకులు అందించిన కళలు, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.

**పాటలే ఉద్యమానికి స్ఫూర్తి**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని మంత్రి గుర్తుచేసుకున్నారు. 2011లో ఎమ్మెల్యే, మంత్రి



పదవులకు రాజీనామా చేసి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పాదయాత్ర చేపట్టిన సమయంలో ఆటపాటలే తనకు ఎంతో స్ఫూర్తినిచ్చాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఎంతో మంది ప్రాణత్యాగాలు చేశారని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని ఆకాంక్షించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులు చేపట్టే సాంస్కృతిక కార్యక్రమాలకు సాంస్కృతిక శాఖ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు రాధాకృష్ణ, తెలంగాణ సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు గిరి శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జే. ప్రేమ్, ఉపాధ్యక్షుడు నవీన్‌కుమార్, కల్చరల్ సెక్రటరీ యామిని కనకతార తదితరులు పాల్గొన్నారు.

# "హార్డ్‌వేర్ పార్క్ నోటిఫికేషన్ రద్దు చేయాలి,
# భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి."

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్‌సెప్టెంబర్ 29:**
నాదర్‌గుల్, ఆదిభట్ల, ఎం.ఎం.కుంట ప్రాంతాల్లో హార్డ్‌వేర్ పార్క్, వర్క్ సెంటర్ పేరుతో గత 23 సంవత్సరాలుగా కొనసాగుతున్న భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని అఖిలపక్ష సదస్సులో పాల్గొన్న వక్తలు డిమాండ్ చేశారు. భూసేకరణ నోటిఫికేషన్ పరిధిలోకి వచ్చినప్పటికీ ప్రభుత్వం సేకరించని భూములు, నష్టపరిహారం అందని వ్యవసాయ భూములు, వేలాది నివాస ప్లాట్ల సమస్యను పరిష్కరించాలని కోరారు. ఇప్పటికే హార్డ్‌వేర్ పార్క్ పరిధి నుంచి తమ భూములను తొలగించాలని పోరాడుతున్న భూ యజమానులకు, ఇటీవల 22–ూ నిషేధిత జాబితాలో భూములను చేర్చడం మరో సమస్యగా మారిందని పేర్కొన్నారు. హార్డ్‌వేర్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ (జేఏసీ), తెలంగాణ జన సమితి (టీజేఎస్) ఆధ్వర్యంలో బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన అఖిలపక్ష సదస్సులో వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, టీజేఎస్ అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, జూ× రాష్ట్ర కార్యదర్శి ఈటీ నరసింహ, పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, మేధావులు పాల్గొని మాట్లాడారు.
ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, హార్డ్‌వేర్ పార్క్ భూ సమస్య పరిష్కారానికి భూ బాధితులు, రైతులు, ప్లాట్ల యజమానులు ఐక్యంగా ఒక సమష్టి కదలికను కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. 2004లో భూసేకరణ ప్రక్రియ ప్రారంభమై రెండు దశాబ్దాలకు పైగా గడిచినా, హార్డ్‌వేర్ పార్క్ కోసం సేకరించిన భూమి పూర్తిస్థాయిలో వినియోగంలోకి రాలేదని, మరోవైపు భవిష్యత్ అవసరాల కోసం కష్టపడి కొనుగోలు చేసిన వేలాది ప్లాట్ల యజమానులు తమ భూములను వినియోగించుకోలేకపోతున్నారని అన్నారు. భూసేకరణ ప్రక్రియ సక్రమంగా జరగలేదని ఆ ప్రక్రియను రద్దు చేస్తూ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. ఈ సమస్యపై వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం. కోదండరెడ్డితో చర్చించడంతో పాటు, మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి కూడా తీసుకెళ్లామని, సంబంధిత అధికారులను సమగ్ర వివరాలు, సర్వే నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. ప్రస్తుతం సమస్య ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకునే కీలక దశకు చేరుకుందని, అందుకే ఈ సమావేశం నిర్వహించామని చెప్పారు. ప్రతి లేఅవుట్‌కు సంబంధించిన భూములు, ప్లాట్లు, యజమానుల వివరాలను సేకరించి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి అందజేయాలని, వాటి ఆధారంగా సమగ్ర నివేదిక రూపొందించి ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. అవసరమైతే తదుపరి కార్యాచరణను జేఏసీ నిర్ణయిస్తుందని, సమస్య పరిష్కారం అయ్యే వరకు అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. విడివిడిగా



చేసే ప్రయత్నాలతో ఈ సమస్య పరిష్కారం కాదని, ఐక్యంగా కదిలితేనే న్యాయం సాధించగలమని, "బలహీనుడికి ఆయుధం ఐక్యత" అని ప్రొఫెసర్ కోదండరాం పిలుపునిచ్చారు.
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ ఎం. కోదండ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ, భూదాన్, ఎండోమెంట్ తదితర భూముల అక్రమ విక్రయాలు, రిజిస్ట్రేషన్లను నిరోధించేందుకు 22–ూ నిబంధనలు అమల్లోకి వచ్చాయని తెలిపారు. అయితే వాటిని అమలు చేసే క్రమంలో జరిగిన తప్పిదాల వల్ల నిజమైన భూ యజమానులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. 22-A జాబితాలో ఉన్న భూముల వాస్తవ పరిస్థితిని పరిశీలించి, అర్హులైన భూ యజమానులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమస్యను టీజేఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారని, సంబంధిత మంత్రులతో చర్చించి ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని తెలిపారు. భూములు కొనుగోలు చేసిన బాధితులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందనే నమ్మకం ఉందన్నారు.
భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, 2004లో హార్డ్‌వేర్ పార్క్ కోసం ఎంత భూమిని సేకరించారు, ప్రస్తుతం ఎంత భూమి వినియోగంలో ఉంది, ఇంకా ఎంత భూమి వినియోగంలోకి రాలేదనే అంశాలపై పూర్తి వివరాలను సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. ౧+××జ అధికారులతో మాట్లాడి ఈ వివరాలను తెలుసుకుంటానని తెలిపారు. హార్డ్‌వేర్ పార్క్ పరిధిలో గ్రామపంచాయతీ లేఅవుట్ల ద్వారా ప్లాట్లు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్న వారు, భవిష్యత్ అవసరాల కోసం ప్లాట్లు కొనుగోలు చేసిన కుటుంబాలు కూడా ఉన్నాయని, వారి పరిస్థితిని ప్రత్యేకంగా పరిశీలించాల్సి ఉందన్నారు. వ్యవసాయ భూములు, నివాస ప్లాట్లు, ప్రభుత్వ భూములు, ఇప్పటికే కంపెనీలకు కేటాయించిన భూములను విడివిడిగా గుర్తించి, వాస్తవ పరిస్థితిపై సమగ్ర నివేదిక రూపొందించాలని సూచించారు. సమస్యను కేవలం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కాకుండా, పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించాల్సి ఉందని అన్నారు. పూర్తి వివరాలతో నివేదిక సిద్ధం చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, అధికారులతో చర్చించి పరిష్కార మార్గాన్ని రూపొందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి ఈటీ నరసింహ మాట్లాడుతూ, ఈ ప్రాంతంలో భూ సమస్య దశాబ్దాలుగా కొనసాగుతోందన్నారు. భూదాన్ భూములకు సంబంధించి గతంలో అధికారులే పట్టాలు మంజూరు చేసినప్పటికీ, ప్రస్తుతం వాటిలోని భూములు కూడా నిషేధిత జాబితాలో ఉండటం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఆదిబట్లలో భూదాన్ భూముల్లో సుమారు వెయ్యి ప్లాట్లను నిరుపేదలకు కేటాయించినప్పటికీ, వాటి వినియోగానికి ఇప్పటికీ ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. సమస్య పరిష్కారానికి భూ బాధితులు, రైతులు, ప్లాట్ యజమానులు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలతో కలిసి జేఏసీగా సమన్వయంతో ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. భూ బాధితుల న్యాయం కోసం జేఏసీ చేపట్టే ప్రతి కార్యక్రమానికి జూ× పూర్తి మద్దతు ఇస్తుందని, సమస్య పరిష్కారం అయ్యే వరకు వారి పోరాటానికి అండగా ఉంటామని తెలిపారు.
సదస్సులో పాల్గొన్న వక్తలు మాట్లాడుతూ, హార్డ్‌వేర్ పార్క్ కోసం భూసేకరణ పేరుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు, దాదాపు 20 వేల నివాస ప్లాట్ల యజమానుల సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన అవసరం ఉందని అన్నారు. 22–ూ జాబితాలో చేర్చిన భూముల విషయంలోనూ వాస్తవ పరిస్థితులను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూ బాధితుల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం, ౧+××జ అధికారులు, భూ యజమానుల ప్రతినిధులతో సమగ్ర చర్చలు నిర్వహించి కాలపరిమితితో కూడిన కార్యాచరణ రూపొందించాలని సదస్సు కోరింది. భూముల సమస్య పరిష్కారం అయ్యే వరకు అఖిలపక్షంగా, సంఘటితంగా పోరాటాన్ని కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.
ఈ కార్యక్రమంలో హార్డ్ వేర్ పార్క్ వ్యతిరేక పోరాట కమిటీ చైర్మన్, హైకోర్టు న్యాయవాది మాధవరం రామేశ్వరరావు, రంగారెడ్డి జిల్లా టీజేఏస్ అధ్యక్షులు దార సత్యం, జేఏసీ కన్వీనర్ ముద్దం వెంకట్ రెడ్డి, జేఏసీ కో కన్వీనర్ ఏం. వినయ్ రెడ్డి, కళ్ళెం చంద్రారెడ్డి, శ్రీరాం రెడ్డి, అంజి రెడ్డి లేఅవుట్ శ్రీనివాస్ రెడ్డి, ఆచార్య వినోబా నగర్ కన్వీనర్ డా. రాజశేఖర్, టీజేఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి రమేష్, జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, టీజేఏస్ రాష్ట్ర యూత్ అధ్యక్షుడు సలీమ్ పాషా, టీజేఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ కుమార్, టీజేఏస్ రాష్ట్ర నాయకులు హనుమంత్ రెడ్డి, విద్యార్థి నాయకులు పేరాల ప్రశాంత్, శేఖర్ యాదవ్, టీజేఏస్ రంగారెడ్డి జిల్లా నాయకులు సామ నిరంజన్, నాగని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న నటుడు నవీన్ చంద్ర



**ట్రైనెట్ న్యూస్‌సెప్టెంబర్ 29:**
ప్రముఖ సినీ నటుడు నవీన్ చంద్ర మంగళవారం ఉదయం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. విఐపి విరామ సమయంలో స్వామివారిసేవలోపాల్గొనిమొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేదపండితులు నవీన్ చంద్రకు వేదాశీర్వచనం అందించారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి, పట్టువస్త్రంతో సత్కరించారు. అనంతరం ఆలయం వెలుపల నవీన్



చంద్ర మీడియాతో మాట్లాడుతూ... "తలపెట్టిన పనులు విఘ్నాలు లేకుండా నెరవేరాలని శ్రీవారిని ప్రార్థించాను. తిరుమల నుంచే నా కొత్త ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తున్నాం. డైరెక్టర్ శ్రీకాంత్‌తో కలిసి మంత్ ఆఫ్ మధు సినిమా తరువాత మళ్లీ కాంబినేషన్‌లో చేస్తున్న ఈ రెండో చిత్రం ప్రేక్షకులకు ఒక పెద్ద సర్‌ప్రైజ్‌గా ఉండబోతోంది" అని పేర్కొన్నారు. అలాగే రాబోయే రోజుల్లో తనవి తమిళంలో మూడు సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయని వెల్లడించారు. ఆయనతో పాటు దర్శకుడు శ్రీకాంత్ నాగోతి, డిస్ట్రిబ్యూటర్ & నిర్మాత హరీష్ కుమార్



వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.
ఇదే సందర్భంగా ఇటీవల ౧ాఎదీజ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్ వర్మను కలసి అభినందించారు. తమ కుటుంబానికి గత 15 ఏళ్లుగా శ్రీధర్ వర్మతో మంచి పరిచయం ఉందని, ఒక కళాకారుడిగా ౧ాఎదీజలో ఎటువంటి ప్రోగ్రామ్ చేయడానికైనా లేదా శ్రీవారి సేవలో భాగం కావడానికైనా తాను సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా నవీన్ చంద్ర తెలిపారు.

## “తత్వం” సాధించే విజయంతో మా కష్టాలన్నీ మరిచిపోతాం: యువ దర్శకుడు అర్జున్ కోలా






**ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**

అర్జున్ కోలా దర్శకత్వంలో దినేష్ తేజ్, దష్విక.కె హీరో హీరోయిన్లుగా నటించిన చిత్రం ‘తత్వం’ త్రయతి ఇషాని క్రియేషన్స్, ఎస్.కె.ప్రొడక్షన్స్ సంయుక్త నిర్మాణంలో శీమకుర్తి వంశీ కృష్ణ , శ్వేత పసుపులేటీ ఈ చిత్రాన్ని నిర్మించారు. మర్డర్ మిస్టరీ జానర్ సినిమాల్లో ఉండే ఉత్కంఠ, స్క్రీన్‌ప్లేతో ఓ వైవిధ్యమైన కథాంశంతో ప్రేక్షకులకు థ్రిల్ కలిగించే అంశాలతో రాబోతున్న చిత్రం ‘తత్వం’. ఇటీవల విడుదల ఈ చిత్రం ట్రైలర్‌కు, పాటలకు అనూహ్యమైన స్పందన వచ్చింది. అక్టోబర్ 2న చిత్రం థియేటికల్ విడుదలకు సిద్దమైంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీరిలీజ్ వేడుక మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు చేతన్ భరద్వాజ్ మాట్లాడుతూ “ తత్వం సినిమాను ఎవరు మిస్ కాకండి. ఖచ్చితంగా అందరికి నచ్చుతుంది. పాషనేటెడ్ పీపుల్ అంతా లైఫ్ పెట్టి ఈసినిమా చేశారు. మీరు చూసి ఈ మంచి సినిమా గురించి నలుగురుకి చెప్పండి. అందరూ ఇలాంటి సినిమాను ఎంకరైజ్ చేసే బాధ్యత మీపై ఉంది. అందరూ ఈ సినిమాను ఎంతో ఇష్టపడి చేశారు. తప్పకుండా ఈ సినిమా మంచి మ్యూజికల్ ఎక్స్‌పీరియన్స్ ఇస్తుంది’ అన్నారు. దర్శకుడు అర్జున్ కోలా మాట్లాడుతూ “ ఈ సినిమా సమయంలో చాలా స్ట్రగుల్స్ ఫేస్ చేశాం. మేము ఫేస్ చేసిన స్ట్రగుల్స్‌కు మళ్లీ మేము వచ్చి సినిమా విడుదల చేస్తాం అని ఎవరూ అనుకోలేదు. ఈ సినిమా ప్రమోషన్ స్టార్ట్ చేసిన సమయంలో హీరో, హీరోయిన్‌కు కారు యాక్సిడెంట్‌కు గురయ్యారు. మళ్లీ వాళ్లు కోలుకునే సరికి టైమ్ పట్టింది. అందుకే మళ్లీ డిలే అయ్యింది. ఇప్పుడు మళ్లీ ప్రమోషన్స్ స్టార్ట్ చేసి అక్టోబర్ 2న విడుదల తేది ప్రకటించాం. ఇప్పుడు సడన్ మా టైమ్‌కి దాదాపు డజను సినిమాలు విడుదలవుతున్నాయి. అయినా సరే కంటెంట్ మీద నమ్మకంతో అక్టోబర్ 2న విడుదల చేస్తున్నాం. ఒకవైపు బెంగళూరులో సాఫ్ట్‌వేర్ జాబ్ చేస్తూ ఈ సినిమా పనులు చూసుకుంటున్నాను. ఈ సినిమా ట్రైలర్, పాటలు చూసి అందరూ పాజిటివ్ ఆరా ఇచ్చారు. ఓ థ్రిల్లర్ మూవీకి కావాలసిన అంశాలు ఇందులో ఉన్నాయి. ప్రేక్షకులు ఇచ్చిన స్పందనతోనే ఈ సినిమాను విడుదల చేయాలని నిర్ణయించుకున్నాం. సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది. అక్టోబర్ 2న ఈ చిత్రం సక్సెస్ సెలబ్రేషన్స్‌తో కష్టాలన్నీ మరిచిపోతాం’ అన్నారు.

నిర్మాత శీమకుర్తి వంశీ కృష్ణ మాట్లాడుతూ “ చాలా స్ట్రగుల్స్ ఫేసి చేసి ఇక్కడికి వచ్చాం. మేము వెండితెరపై ఈ సినిమా చూసి, ఆడియన్స్ ఆదరణ చూసి ఈ కష్టాలు మరిచిపోతాం. తప్పకుండా సినిమా విజయం సాధిస్తుందనే నమ్మకం వుంది’ అన్నారు.

దినేష్ తేజ మాట్లాడుతూ “ ఈ సినిమాకు జరిగిన నెగెటివ్‌లతో అన్నీ ఈ సినిమాకు దిష్టి పోయింది అనుకుంటున్నాం. మా సినిమా కంటెంట్ చాలా గట్టిది. ఈ సినిమా ప్రమోషన్ టైమ్‌లో నాకు హీరోయిన్‌కు యాక్సిడెంట్ జరిగింది. నాకు ఇది సెకండ్ లైఫ్. డే వన్ రోజు కథ విన్నప్పుడు నాలో ఎలాంటి నమ్మకం ఉందే ఈ రోజుకు అంతకు మించి ఈ చిత్రం విజయంపై విశ్వాసం ఉంది. ఆడియన్స్‌కు సినిమా తప్పకుండా నచ్చుతుంది. అందరూ నన్ను నీ ఫ్రైడే ఎప్పుడూ నీ టైమ్ ఎప్పుడూ అంటుంటారు.. తప్పకుండా ఈసినిమాతో ఆ రోజు వస్తుంది. నిజాయితీగా నా పని నేను చేసుకుంటూ మంచి సినిమాల్లో నటిస్తాను. కొత్తదనం ఉన్న సినిమాలు తెలుగు ఆడియన్స్ ఆదరిస్తుంటారు. తప్పకుండా ఈ సినిమాను కూడా అదే కోవలో విజయాన్ని ఇస్తారని అనుకుంటున్నాను. ఈ సినిమాకు కథే మా ధైర్యం, ఆడియన్సే మా బలం. ఇలాంటి సినిమాలు విజయం సాధిస్తే మా అందరిలో కూడా నమ్మకం కలుగుతుంది. ఈ సినిమా క్లైమాక్స్ అందరి మనసులను తాకుతుంది’ అన్నారు.

హీరోయిన్ దష్విక మాట్లాడుతూ “ తప్పకుండా ఈ సినిమా అందరికి నచ్చుతుందని, మా అందరికి మీ సపోర్ట్ ఉంటుందని అనుకుంటున్నాను అన్నారు.

## చారిత్రాత్మక పరిశోధకుడు డా. రవీంద్రజిత్‌కు గౌరవ డాక్టరేట్

## సాంస్కృతిక వారసత్వం, పర్యాటక రంగంలో సేవలకు అరుదైన గౌరవం అందుకున్న హైదరాబాద్ వాసి

**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**

సాంస్కృతిక పరిశోధకుడు, వారసత్వ పరిరక్షణవేత్త, పర్యాటక రంగం కోసం విశేషంగా కృషి చేస్తున్న డా. రవీంద్రజిత్‌కు అరుదైన గౌరవం లభించింది. న్యూఢిల్లీలోని లే మెరిడియన్‌లో జరిగిన గ్రాండ్ 6వ కాన్వొకేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ టూరిజం సమ్మిట్--2026లో ఆయనకు గౌరవ డాక్టరేట్ (హానరిస్ కాసా) ప్రదానం చేశారు. సాంస్కృతిక పారిశ్రామికవేత్తగా, భారతీయ వారసత్వంపై అవగాహన పెంపొందించడంతో పాటు పర్యాటక రంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ గౌరవాన్ని అందించారు. చికాగో ఓపెన్ యూనివర్సిటీ, అమెరికా వైస్ ఛాన్సలర్ డా. ఆర్.కె. గుప్తా, డీన్ డా. బెరిల్ ఓనర్ నాయకత్వంలో ఈ గౌరవ డాక్టరేట్ ప్రదానం జరిగింది.

**బీఆర్ఐఎస్ఈసీ కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డు**

డా. రవీంద్రజిత్‌కు మరో ప్రతిష్టాత్మక పురస్కారం కూడా లభించింది. బీఆర్ఐఎస్ఈసీ -- ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తరఫున ఆయనకు కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డు అందించారు. సాంస్కృతిక పారిశ్రామిక రంగం, వారసత్వ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందించారు. బీఆర్ఐఎస్ఈసీ చైర్మన్ డా. హర్వన్ష్ చావ్లా పేరుతో ఈ అవార్డును ప్రదానం చేశారు.

**మూడు కీలక కార్యక్రమాలతో ‘జై సనాతనం’**

డా. రవీంద్రజిత్ స్థాపించి, ముందుకు తీసుకెళ్తున్న ‘జై సనాతనం’ ప్రచారం భారతీయ వారసత్వం, ప్రాచీన నాగరికత, పురావస్తు పరిశోధన, సాంస్కృతిక పర్యాటకంపై దృష్టి సారిస్తోంది. ఇందులో జై ద్వారక, జై మత్స్యావతార, జై మను సప్తర్షి అనే మూడు ప్రధాన కార్యక్రమాలు ఉన్నాయి. జై ద్వారక కార్యక్రమం సముద్రంలో మునిగిపోయిన భారతీయ వారసత్వం, తీర ప్రాంత చరిత్ర, సముద్ర పురావస్తు పరిశోధన, ప్రాచీన సముద్ర వాణిజ్య కేంద్రాలు, సాంస్కృతిక పర్యాటకంపై దృష్టి పెడుతోంది. తమిళనాడులోని పూంపుహార్, ఆంధ్రప్రదేశ్‌లోని సూర్యలంక సముద్ర--తీర ప్రాంతాలకు సంబంధించిన పరిశోధనా అంశాలను కూడా ఈ కార్యక్రమం ప్రస్తావిస్తోంది.

జై మత్స్యావతార కార్యక్రమం ప్రాచీన కాలంలో చోటుచేసుకున్నట్లు చెప్పబడే మహా వరదల కథనాలు, పురావస్తు ఆధారాలు, భూగర్భ శాస్త్రం, పురాణ సంప్రదాయాలు, తొలి నాగరికతల అభివృద్ధి మధ్య ఉన్న సంబంధాలను పరిశీలించడంపై దృష్టి సారిస్తోంది. గుజరాత్‌లోని ధోలవీరా, లోథల్ వంటి హరప్పా నాగరికతకు చెందిన ప్రదేశాలు ఇందులో కీలకంగా ఉన్నాయి. జై మను సప్తర్షి కార్యక్రమం మను, సప్తర్షులకు సంబంధించిన ప్రాచీన సంప్రదాయాలు, సాంస్కృతిక జ్ఞాపకాలు, విపత్తుల అనంతరం మానవ నాగరికత కొనసాగింపుపై ఉన్న చారిత్రక, సాంస్కృతిక అంశాలపై దృష్టి పెడుతోంది. తెలంగాణలోని ముడుమాల నీలురాళ్ల మెగాలిథిక్ ప్రాంతం కూడా ఈ కార్యక్రమంలో ప్రస్తావించబడుతున్న ముఖ్య వారసత్వ ప్రదేశాల్లో ఒకటి.

ఈ మూడు కార్యక్రమాల ద్వారా సముద్ర పురావస్తు పరిశోధన, ప్రాచీన నాగరికతలు, మెగాలిథిక్ వారసత్వం, సంప్రదాయ జ్ఞానం, సాంస్కృతిక పర్యాటకం, విద్య,




పరిశోధన వంటి అంశాలను ఒకే వేదికపైకి తీసుకురావాలన్నది ‘జై సనాతనం’ లక్ష్యంగా ఉంది.

**ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచింది’**

గౌరవాలు అందుకున్న అనంతరం డా. రవీంద్రజిత్ మాట్లాడుతూ.. ఈ గుర్తింపు తనకు ఎంతో ఆనందంతో పాటు మరింత బాధ్యతను కల్పించిందన్నారు. ఈ గౌరవాలను ఎంతో వినయంతో స్వీకరిస్తున్నాను. ఇది వ్యక్తిగత విజయంగా కాకుండా.. సాంస్కృతిక వారసత్వం, పర్యాటకం, చరిత్ర పరిశోధన, నాగరికతపై అవగాహన కోసం మరింతగా పనిచేయడానికి లభించిన ప్రోత్సాహంగా భావిస్తున్నాను” అని తెలిపారు. భారతీయ ప్రాచీన వారసత్వాన్ని యువతకు, ప్రపంచ సమాజానికి చేరువ చేయడమే ‘జై సనాతనం’ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ఆయన చెప్పారు. ఈ గౌరవాన్ని చికాగో ఓపెన్ యూనివర్సిటీ, బీఆర్ఐఎస్ఈసీ, గ్రాండ్ 6వ కాన్వొకేషన్ నిర్వాహకులు, ఐటీఎస్ 6వ వావ్ సహచరులు, జై సనాతనం, జై ద్వారక, జై మత్స్యావతార, జై మను సప్తర్షి కార్యక్రమాల సభ్యులకు, తన ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

**పర్యాటక ప్రచారం నుంచి వారసత్వ పరిశోధన వరకు**

డా. రవీంద్రజిత్ అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో భారత ప్రతినిధిగా పాల్గొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల్లో థాయ్‌లాండ్, ఖతార్, హంగేరీ, ఇండోనేషియా వంటి దేశాల్లో భారత ప్రతినిధిగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. పర్యాటక రంగంపై అవగాహన కల్పించడం నుంచి ఆయన ప్రయాణం ఇప్పుడు సాంస్కృతిక వారసత్వం, సముద్ర పురావస్తు, ప్రాచీన చరిత్ర, నాగరికతల అధ్యయనం వరకు విస్తరించింది. వరల్డ్ సన్‌కెన్ సిటీ డే, వరల్డ్ గ్రేట్ ఫ్లడ్ డే, వరల్డ్ మెగాలిథ్ డే వంటి కార్యక్రమాల ప్రతిపాదనలతో పాటు వారసత్వ ప్రదేశాలు, పురావస్తు కేంద్రాలు, మ్యూజియంలు, సాంస్కృతిక పర్యాటక అభివృద్ధికి సంబంధించిన పలు ప్రాజెక్టులపై కూడా ఆయన పనిచేస్తున్నారు.

వరల్డ్ టూరిజం డేకు భారత ప్రతినిధి, ఐటీఎస్ 6వ వావ్ జనరల్ సెక్రటరీ, జై సనాతనం వ్యవస్థాపకుడు, విజనరీగా డా. రవీంద్రజిత్ భారతీయ సంస్కృతి, ప్రాచీన చరిత్ర, పురావస్తు, పర్యాటక రంగాలను విద్య, పరిశోధన, పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ సాంస్కృతిక చర్చలతో అనుసంధానించేందుకు కృషి చేస్తున్నారు. డా. రవీంద్రజిత్‌కు గౌరవ డాక్టరేట్‌తో పాటు బీఆర్ఐఎస్ఈసీ కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం వారసత్వం, సంస్కృతి, పర్యాటక రంగాల్లో ఆయన చేస్తున్న కృషికి మరో ముఖ్యమైన గుర్తింపుగా నిలిచింది.

## ‘ఓ నా సిద్ధయ్య’ బృందం నటీనటులు చిట్టెమ్మగా కాత్యాయిని జగన, సిద్దయ్యగా సిద్దు రెడ్డి కందకట్ల, డైరెక్టర్ రాము, డిఓపి అరుణ్ ఆధ్వర్యంలో ఘనంగా హైటెక్ సిటీ జాబ్ ఫెయిర్ 2026

**సామాజిక బాధ్యతతో కొత్త ప్రయాణం**

**‘ఓ నా సిద్ధయ్య’ ప్రైవేట్ సాంగ్ ద్వారా సంగీత రంగంలోకి అడుగుపెడుతున్న సిద్దు రెడ్డి కందకట్ల కార్యక్రమాలను కేవలం వినోదానికి పరిమితం చేయకుండా ఉద్యోగ అవకాశాలు, సామాజిక సహాయం, కమ్యూనిటీ అభివృద్ధికి ఉపయోగపడేలా కొనసాగించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు.**

**70కి పైగా ఐటీ, నాన్-ఐటీ సంస్థల భాగస్వామ్యం 1,000కిపైగా ఉద్యోగావకాశాలు.. భారీగా హాజరైన నిరుద్యోగులు**



**హైదరాబాద్, సెప్టెంబరు 29:**

వినోదంతో పాటు సామాజిక బాధ్యతను నిర్వర్తించే లక్ష్యంతో ‘ఓ నా సిద్ధయ్య’ ప్రైవేట్ సాంగ్ బృందం నటీనటులు చిట్టెమ్మగా కాత్యాయిని జగన, సిద్దయ్యగా సిద్దు రెడ్డి కందకట్ల, డైరెక్టర్ రాము, డిఓపి అరుణ్, ఆధ్వర్యంలో హైటెక్ సిటీలో జాబ్ మేళా నిర్వహించారు. శిల్పారామం సమీపంలోని సైబర్ గార్డెన్స్, జూబ్లీ ఎన్‌క్లేవ్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ఉద్యోగార్థులు హాజరయ్యారు. సిద్దు రెడ్డి కందకట్ల, కాత్యాయని జగన తో పాటు నటి వైష్ణవి చైతన్య, నిలోఫర్ కేఫ్ అధినేత బాబూరావు తదితరులు కార్యక్రమానికి హాజరై మద్దతు తెలిపారు.

జాబ్ మేళాలో 70కిపైగా ఐటీ, నాన్–ఐటీ సంస్థలు పాల్గొని 1,000కిపైగా ఉద్యోగావకాశాలు కల్పించాయి. అభ్యర్థులకు ఆయా సంస్థల ప్రతినిధులతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించడంతో పాటు ఇంటర్వ్యూలు నిర్వహించారు. అర్హత సాధించిన వారికి స్పాట్ ఆఫర్ లెటర్లు అందించే అవకాశం కల్పించారు.

**వివిధ రంగాల్లో ఉద్యోగాలు**

టీసీఎస్, సగాలిటీ, టెలిపర్ఫార్మెన్స్, హెచ్‌జీఎస్, టాటా మోటార్స్, టెక్ మహీంద్రా, డిజిటైడ్, జెన్‌పాక్ట్, జస్ట్‌డయల్, రిలయన్స్ డిజిటల్, యాక్సిస్ బ్యాంక్, ఐడీబీఐ బ్యాంక్, నియాన్ మోటార్స్ తదితర సంస్థలు జాబ్ మేళాలో పాల్గొన్నాయి. ఐటీ, సాఫ్ట్‌వేర్, బ్యాంకింగ్, లాజిస్టిక్స్, ఆటోమొబైల్స్, ఫార్మసీ, నర్సింగ్, మార్కెటింగ్, డిజిటల్ మార్కెటింగ్, హాస్పిటాలిటీ, సేల్స్, డ్రైవింగ్, ఇంజినీరింగ్, అకౌంట్స్, వాయిస్, నాన్–వాయిస్ విభాగాల్లో ఉద్యోగాలు అందుబాటులో ఉంచారు.

10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్, బీఫార్మసీ, ఎంఫార్మసీ, బీకాం, ఎంబీఏతో పాటు ఇతర డిగ్రీలు చదివిన అభ్యర్థులకు అవకాశాలు కల్పించారు. ఫ్రెషర్స్‌తో పాటు అనుభవజ్ఞులు కూడా మేళాలో పాల్గొన్నారు.

**300 మంది ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలకు ఆరోగ్య బీమా**

300 మంది ఆటో డ్రైవర్లు, వారి కుటుంబాలకు ఆరోగ్య బీమా 3 లక్షలు అది వివిధ సందర్భాల్లో ఉపయోగించుకునేటట్లు, సహాయం అందించినట్లు, అనుకోని సంఘటనలో జరిగితే 10 లక్షల 50 వేల రూపాయలు ఆర్థిక సాయం గా ఉండనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అదే స్ఫూర్తితో ఇప్పుడు జాబ్ మేళా నిర్వహించినట్లు పేర్కొన్నారు.

సాంకేతిక సిబ్బందికి బీమా

‘ఓ నా సిద్ధయ్య’ పాట రూపకల్పనలో పనిచేసిన డైరెక్షన్, కెమెరా, ఇతర సాంకేతిక విభాగాల సభ్యులకు బీమా సహాయం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు. ప్రాజెక్టు వెనుక పనిచేసిన సాంకేతిక నిపుణులకు అండగా నిలవడమే దీని ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.

‘ఓ నా సిద్ధయ్య’కు కళ్యాణ్ కీస్ సంగీతం అందించగా.. రామ్ అద్నాన్ సాహిత్యం, దర్శకత్వం వహించారు. రామ్ అద్నాన్, శ్రీనిధి గానం చేశారు. అరుణ్ కొలుగూరి డైరెక్టర్ ఆఫ్ ఫొటోగ్రఫీ, ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు

## హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత్‌దే కీలక భూమిక

## ప్రథమ ప్రతిస్పందన దేశంగా, విశ్వసనీయ భద్రతా భాగస్వామిగా భారత్

**సముద్రాలు సురక్షితంగా ఉంటేనే దేశ భద్రత మరింత బలోపేతం**

**--- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్**




**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రినెట్ న్యూస్):**

హిందూ మహాసముద్ర ప్రాంతంలో భారత్ ప్రథమ ప్రతిస్పందన దేశంగా, విశ్వసనీయ భద్రతా భాగస్వామిగా నిలుస్తోందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో భారత వ్యూహాత్మక స్థానం, బాధ్యతలు మరింత పెరుగుతున్నాయని తెలిపారు.

న్యూఢిల్లీలోని నౌసేనా భవన్‌లో మంగళవారం నిర్వహించిన భారత నౌకాదళ రెండో ద్వైవార్షిక కమాండర్ల సదస్సు--2026లో ఆయన ప్రసంగించారు. సముద్ర మార్గాల్లో రద్దీ, మోసపూరిత కార్యకలాపాలు, గ్రే–జోన్ సవాళ్ల కారణంగా సముద్ర భద్రత గతంలో కంటే క్లిష్టంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో నిఘా, ప్రతిస్పందన వ్యవస్థలను మరింత పటిష్ఠం చేయాల్సిన అవసరం ఉందని సూచించారు.

**ప్రపంచ మహాసముద్రాల్లో భారత యుద్ధనౌకలు**

దక్షిణ చైనా సముద్రం, మధ్యధరా సముద్రం, అట్లాంటిక్ మహాసముద్రం వరకు భారత యుద్ధనౌకల ఉనికి విస్తరించిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఇది సుదూర సముద్ర ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహించగల భారత నౌకాదళ ‘బ్లూ వాటర్’ సామర్థ్యానికి నిదర్శనమన్నారు. దేశానికి వ్యూహాత్మక బలాన్ని అందించడంతోపాటు ప్రాంతీయ శక్తి ప్రదర్శనలో నౌకాదళం కీలకంగా వ్యవహరిస్తోందని చెప్పారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత నౌకాదళ ఆధునికీకరణకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ‘వికసిత్ భారత్--2047’ లక్ష్య సాధనలో భారత నౌకాదళం వ్యూహాత్మక ఆధారంగా నిలుస్తోందని పేర్కొన్నారు. సముద్ర సరిహద్దుల రక్షణకే పరిమితం కాకుండా దేశ ఆర్థిక ప్రయోజనాలు, ప్రాంతీయ స్థిరత్వం, వ్యూహాత్మక సామర్థ్యాలను నౌకాదళం బలోపేతం చేస్తోందన్నారు.

భవిష్యత్ సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా, యుద్ధ సన్నద్ధతతో, ప్రపంచవ్యాప్తంగా గౌరవం పొందే శక్తిగా భారత నౌకాదళం రూపాంతరం చెందాలని పిలుపునిచ్చారు.

**‘ఆపరేషన్ ఊర్జా సురక్ష’ అద్భుత విజయం**

పశ్చిమాసియా సంక్షోభ సమయంలో భారత నౌకాదళం పోషించిన పాత్రను రక్షణ మంత్రి ప్రశంసించారు. ‘ఆపరేషన్ ఊర్జా సురక్ష’లో భాగంగా హోర్ముజ్ జలసంధి గుండా భారత జెండాతో ప్రయాణించే వాణిజ్య నౌకలు, ముఖ్యంగా ఎల్‌పీజీ ట్యాంకర్ల సురక్షిత రాకపోకలను నిర్ధారించడం గొప్ప విజయమన్నారు.

భారత్‌కు అవసరమైన ముడిచమురులో సుమారు 85 నుంచి 90 శాతం, సహజవాయువులో దాదాపు 50 శాతం సముద్ర మార్గాల ద్వారానే దిగుమతి అవుతున్నాయని చెప్పారు. అందువల్ల సముద్ర రవాణా మార్గాల భద్రత దేశ ఆర్థిక వ్యవస్థ, ఇంధన సరఫరా, రక్షణ సన్నద్ధతతో నేరుగా ముడిపడి ఉందన్నారు.

**మిత్రదేశాలకు యుద్ధనౌకల ఎగుమతి**

రక్షణ రంగంలో స్వావలంబన సాధనకు భారత నౌకాదళం చేస్తున్న కృషిని రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. దేశీయ యుద్ధనౌకల తయారీ వ్యవస్థ అంతర్జాతీయ ప్రమాణాలను అందుకుంటోందని తెలిపారు. ఇటీవల నౌకాదళంలో చేరిన యుద్ధనౌకల్లో 75 శాతానికిపైగా స్వదేశీ పరికరాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్నాయని వెల్లడించారు.

భవిష్యత్తులో దేశ అవసరాలను తీర్చుకోవడమే కాకుండా మిత్రదేశాలకు భారత యుద్ధనౌకలను ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. సముద్రాలు సురక్షితంగా ఉంటే భారత్ సురక్షితంగా ఉంటుందని, దేశ భద్రత బలపడితే ‘వికసిత్ భారత్’ సంకల్పం మరింత శక్తిమంతమవుతుందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

## దేశవ్యాప్తంగా 50 ఆదర్శ పరిశుభ్ర నగరాలు

## ‘ప్రగతి--50’ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి మనోహర్ లాల్

**24 రాష్ట్రాల్లో ఎంపిక చేసిన నగరాలపై సాంకేతిక పరిజ్ఞానంతో నిరంతర పర్యవేక్షణ**






**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 29 (ట్రినెట్ న్యూస్):**

దేశంలోని నగరాల్లో పరిశుభ్రత ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ‘ప్రగతి--50’ కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా 24 రాష్ట్రాలకు చెందిన 50 నగరాలను ఆదర్శ పరిశుభ్ర నగరాలుగా అభివృద్ధి చేయనున్నారు.

న్యూఢిల్లీలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ‘ప్రగతి--50’ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రధానమంత్రి అధ్యక్షతన జరిగిన 51వ ‘ప్రగతి’ సమావేశంలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ నగరాలను ఎంపిక చేసినట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

‘స్వచ్ఛ భారత్ మిషన్--అర్బన్ 2.0’ పరిధిలో నిర్దిష్ట పనితీరు సూచికల ఆధారంగా కార్యాచరణ చేపట్టనున్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పనులను పర్యవేక్షిస్తూ, దేశంలోని ఇతర నగరాలకు ఆదర్శంగా నిలిచేలా ఎంపిక చేసిన నగరాలను తీర్చిదిద్దనున్నారు.

ప్రధాన నగరాలు, పర్యాటక కేంద్రాలకు ప్రాధాన్యం

దేశంలోని ప్రధాన నగరాలతోపాటు సాంస్కృతిక ప్రాధాన్యం కలిగిన ప్రాంతాలు, ప్రముఖ పర్యాటక గమ్యస్థానాలు, ఆర్థిక కేంద్రాలకు ఎంపికలో ప్రాధాన్యం ఇచ్చినట్లు మనోహర్ లాల్ తెలిపారు. సాధారణ పారిశుధ్య కార్యక్రమాలకు మాత్రమే పరిమితం కాకుండా, నిరంతరం అత్యుత్తమ పరిశుభ్రత ప్రమాణాలను పాటించే నగరాలుగా వీటిని అభివృద్ధి చేస్తామని చెప్పారు.

పట్టణ పరిశుభ్రత, ఘన వ్యర్థాల నిర్వహణ, వినియోగించిన నీటి శుద్ధి, పారిశుధ్య సౌకర్యాలు, ప్రజల భాగస్వామ్యం తదితర అంశాల్లో స్పష్టమైన మార్పులు తీసుకురావడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. నిర్దేశిత కాలపరిమితిలో లక్ష్యాలను సాధించేందుకు పటిష్ఠమైన పర్యవేక్షణ, సమీక్ష వ్యవస్థను అమలు చేస్తామని వెల్లడించారు. నగరాల పురోగతిని ఫలితాల ఆధారిత అంచనాలు, సాంకేతిక పర్యవేక్షణ విధానాల ద్వారా నిరంతరం సమీక్షిస్తామని మంత్రి చెప్పారు. ప్రతి రెండు నెలలకు ఒకసారి తానే స్వయంగా సమీక్ష సమావేశాలకు అధ్యక్షత వహించి పనుల పురోగతిని పరిశీలిస్తానని ప్రకటించారు.

పలు స్వచ్ఛత కార్యక్రమాలకు శ్రీకారం

ఈ సందర్భంగా శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధన మండలి--సెంట్రల్ మెకానికల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ రూపొందించిన ‘స్వచ్ఛ భారత్ టెస్ట్ బెడ్’ను ప్రారంభించారు. ఐఐటీ కాన్పూర్ భాగస్వామ్యంతో స్వచ్ఛత రంగానికి చెందిన మూడో విడత స్టార్టప్‌లను కార్యక్రమంలో చేర్చారు.

న్యూఢిల్లీలోని సంకల్ప్ భవన్‌లో ఏర్పాటు చేసిన ‘తగ్గింపు--పునర్వినియోగం--రీసైక్లింగ్ కేంద్రం’ను ప్రారంభించడంతోపాటు ప్రజల్లో పరిశుభ్రతపై ప్రవర్తనా మార్పును ప్రోత్సహించేందుకు రూపొందించిన ‘స్వచ్ఛత బిహేవియర్ చేంజ్ డిజిటల్ కోశ్’ను కూడా ఆవిష్కరించారు.

## ప్రజా కళారంగంలో విమలక్క సేవలు అభినందనీయం : చిక్కా దేవదాసు

- ఆకట్టుకున్న...విమలక్క 50గంటల నిర్విరామ సాంస్కృతిక ప్రదర్శన
- ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు



**ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 29 :**
ప్రజా కళా రంగంలో ఐదు దశాబ్దాలుగా విమలక్క అందిస్తున్న సేవలు అభినందనీయమని ప్రముఖ సాహితీ వేత్త డాక్టర్ చిక్కా దేవదాసు అ న్నారు. ప్రజా సమస్యలు, సా మాజిక అంశాలపై ప్రజల్లో చైత న్యం తీసుకురావడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పేర్కొ న్నారు. అరుణోదయ సాంస్కృతి క సమాఖ్య ప్రతిష్ఠాత్మ కమైన ఇంటర్నేషనల్ వండర్ బు క్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధిం చింది. ప్రజా సాంస్కృతిక కళా రంగంలో 50 సంవత్స రాల ప్రస్థానం పూ ర్తి చేసుకున్న అరుణో దయ విమ లక్క పాటలు, ఆమె సాంస్కృ తిక వారసత్వాన్ని స్మరించుకుం టూ నిర్వహించిన 50గంటల నిరంతర సామూహిక సాంస్కృ తిక కార్యక్రమం ఈ విశిష్ట రికార్డు ను నెలకొల్పింది. ఈ కార్యక్రమం లో 100 మందికి పైగా కళాకారు లు పాల్గొని నిరంతరాయంగా తమ ప్రదర్శన లతో అదరగొట్టా రు. విమలక్క జీవిత ప్రయాణా న్ని, ఆమె అందించిన సాంస్కృ తిక సేవలను ప్రతిబిం బించేలా జానపద గీతాలు, నృత్య ప్రదర్శ నలు, పలువురు ప్రముఖుల ప్ర సంగాలు వైభవంగా సాగాయి. ఈ కార్యక్ర మం హైదరాబాద్‌లో ని న్యూ నల్లకుంట, వీఎస్‌టీ జంక్షన్ వద్ద ఉన్న ఆర్ టీసీ కళ్యా ణ మండపంలో విజయవం తంగా జరిగింది. 100 మందికి పైగా కళాకా రులు 50 గంటల పాటు నిరంతరంగా ప్రద ర్శనలు ఇచ్చి రికార్డు సృష్టించినం దున, 'ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్' ప్రతినిధులు ఈ ఘనత ను అధికారికంగా గుర్తించి, ప్రశం సాపత్రం, రికార్డు బహుకరించా రు. ఈ అరుదైన రికార్డు నమోదు కావడం పట్ల అరుణోదయ సాం స్కృతిక సమాఖ్య సభ్యులు, కళాభిమానులు హ ర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో వండ ర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషన ల్ ఇండియా చీఫ్ కోఆర్డినేటర్ బింగి నరేందర్ గౌడ్, డాక్టర్ సు భాషిని, కోఆర్డినేటర్ భద్ర ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ చి క్కా దేవదాసు పాల్గొని మాట్లా డుతూ.. అరుణోదయ విమలక్క 50 సంవత్సరాల పాటు వివిధ ప్రజా పోరాటాల్లో ఆమె పోషించి న పాత్రను వారు ప్రశంసించారు. ప్రజా కళలను, సాంస్కృతిక ఉ ద్యమాలను ముందుకు తీసుకె ళ్లడంలో విమలక్క చేసిన కృషి భావితరాలకు స్ఫూర్తిదాయక మని కొనియాడుతూ ఈ సంద ర్భంగా విమలక్కకు చిక్కా దేవ దాసు అభినందనలు తెలిపారు.

## ఆకట్టుకున్న..హాస్య, సినీ సంగీత విభావరి
## - హాస్య కళాకారులు ఎం.వి సుబ్రహ్మణ్యంను సత్కరిస్తున్న అతిథులు



**ట్రైనెట్ న్యూస్, హైదరాబాద్ సెప్టెంబర్ 29 :**
సింధు కళా సంధ్య ఆధ్యర్యంలో 'మ ధురాతి మధుర గీతాలు' శీర్షికన త్యాగ రాయగానసభలో నిర్వహించిన తెలుగు హిందీ సినీ సంగీత విభావరి ఆకట్టుకుం ది. సంస్థ అధ్యక్షులు, గాయకుడు రవి నిర్వహణలో జరిగిన సంగీత విభావరి కార్యక్రమంలో జంట నగరంలోని పలువు రు గాయని గాయకులు పాల్గొని పలు గీతాలను మధురంగా గానం చేశారు. ఈ సందర్భంగా ఫ్రెండ్స్ కామెడి క్లబ్ చే హాస్య వల్లరి కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ హాస్య కళాకారులు, ఫ్రెండ్స్ కామెడి క్లబ్ అధ్యక్షులు ఎం.వి సుబ్రహ్మణ్యం, ఆర్.వి.రమణ, మోహన్ కృష్ణ, రాధారాణి ప్రదర్శించిన చందా, ఆర్టీసీ బస్సు, ఆధార్ కార్డు, ఫ్లై ఓవర్, పశువుల కాపరి తదితర కామెడీ స్కిట్స్ ప్రేక్షకుల ను నవ్వులు పూయించాయి. అనంతరం జరిగిన కార్యక్రమానికి వం శీ సంస్థల అధినేత డాక్టర్ వంశీ రామరాజు, సత్య సంగీత ఇంటర్నేషనల్ ఫౌండర్ ఓంకార్ రాజులు హాజరై ఎం.వి సుబ్రహ్మణ్యంను సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అతిథులు ఆఖరి సమా ధానం షార్ట్ ఫిల్మ్ రిలీజ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో పలువురు ప్రముఖులు, ప లువురు గాయనీ గాయకులు రవి, కోటే శ్వరరావు, సౌభాగ్య లక్ష్మి, సరోజ తదిత రులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ ను దర్శించుకున్న ప్యారడైజ్ టీమ్



**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
మేడారంలోని వన దేవతలు సమ్మక్క-సారలమ్మలను 'ది ప్యారడైజ్' చిత్ర బృందం భక్తి శ్రద్ధలతో దర్శించుకుంది. నాని, సంపూర్ణేష్ బాబుతో పాటు చిత్ర బృందం మేడారం చేరుకున్నారు. వారికి ఆలయ నిర్వాహకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాని వనదేవతల సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు చిత్ర బృందానికి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. నాని మేడారం వచ్చిన విషయం తెలుసుకున్న అభిమానులు భారీ సంఖ్యలో ఆలయ ప్రాంగణానికి చేరుకుని అభిమాన హీరోని చూసేందుకు ఆసక్తి చూపించారు. నాని--శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో తెరకెక్కిన 'ది ప్యారడైజ్' సెప్టెంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది.



## అవుషాపూర్ దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు









**అవుషాపూర్, సెప్టెంబర్ 29 (ట్రినెట్ న్యూస్):**
ప్రముఖ హైకోర్టు అడ్వకేట్ జ్యోతి కుమార్ అవుషాపూర్‌లో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలోఎస్ఎస్ఎస్ డివోషనల్ గ్రూప్ చైర్మన్ ప్రముఖ కేరళ జ్యోతిష్య నిపుణులు శివ నరసింహన్ తంత్రితో పాటు పలువురు ప్రముఖులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, అర్చన, కుంకుమ పూజ, దీపారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ..ప్రజలందరూసుఖసంతోషాలు , ఆయురారోగ్యాలతో జీవించాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని అమ్మవారిని ప్రార్థించారు. అర్చకులు ఆయనకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు.జ్యోతి కుమార్ మాట్లాడుతూ ఆలయాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందించడంతోపాటు శాంతి, ఐక్యత, సేవాభావాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొన్నారు. అవుషాపూర్‌లో దుర్గామాత ఆలయాన్ని సుందరంగా నిర్మించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఘట్టం బాలరాజు, సాగర్ , రైల్వే స్టేషన్ ఇంచార్జీ రామ్ మోహన్, ట్రినెట్ న్యూస్ ఫౌండర్ , పబ్లిషర్ వెంకట్ రాపోలు, జర్నలిస్ట్ సతీష్ యాదవ్, కోటేష్ శివరాత్రి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన కళలు, భాషలు, మౌఖిక సంప్రదాయాల డిజిటలీకరణకు ప్రణాళిక



**న్యూఢిల్లీ, టైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
భారతదేశ గిరిజన సమాజాల సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడం, భవిష్యత్ తరాలకు అందించడం లక్ష్యంగా గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ (IGNCA) కీలక ఒప్పందం కుదుర్చుకున్నాయి. సెప్టెంబర్ 28న కుదిరిన ఈ అవగాహన ఒప్పందం ద్వారా గిరిజన కళలు, భాషలు, మౌఖిక సంప్రదాయాలు, చేతివృత్తులు, సంప్రదాయ విజ్ఞానాన్ని నమోదు చేసి డిజిటల్ రూపంలో భద్రపరచనున్నారు.
గిరిజన సమాజాల ప్రత్యేక జీవన విధానాలు, కళాత్మక నైపుణ్యాలు, తరతరాలుగా వస్తున్న జ్ఞాన సంపదను పరిశోధించి, డిజిటల్ మాధ్యమాల ద్వారా విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావడం ఈ కార్యక్రమంలో భాగం. గిరిజన వారసత్వాన్ని ప్రదర్శించేందుకు ప్రత్యేక గ్యాలరీలు, డిజిటల్ మ్యూజియంల ఏర్పాటును కూడా ప్రణాళికలో చేర్చారు.

## చారిత్రాత్మక పరిశోధకుడు డా. రవీంద్రజిత్‌కు గౌరవ డాక్టరేట్
## సాంస్కృతిక వారసత్వం, పర్యాటక రంగంలో సేవలకు అరుదైన గౌరవం అందుకున్న హైదరాబాద్ వాసి




**హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 29:**
సాంస్కృతిక పరిశోధకుడు, వారసత్వ పరిరక్షణవేత్త, పర్యాటక రంగం కోసం విశేషంగా కృషి చేస్తున్న డా. రవీంద్రజిత్‌కు అరుదైన గౌరవం లభించింది. న్యూఢిల్లీలోని లే మెరిడియన్‌లో జరిగిన గ్రాండ్ 6వ కాన్వొకేషన్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ టూరిజం సమ్మిట్--2026లో ఆయనకు గౌరవ డాక్టరేట్ (హానరిస్ కాసా) ప్రదానం చేశారు. సాంస్కృతిక పారిశ్రామికవేత్తగా, భారతీయ వారసత్వంపై అవగాహన పెంపొందించడంతో పాటు పర్యాటక రంగంలో చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ గౌరవాన్ని అందించారు. చికాగో ఓపెన్ యూనివర్సిటీ, అమెరికా వైస్ ఛాన్సలర్ డా. ఆర్.కె. గుప్తా, డీన్ డా. బెరిల్ ఓనర్ నాయకత్వంలో ఈ గౌరవ డాక్టరేట్ ప్రదానం జరిగింది.

**బీఆర్ఐఎస్ఈసీ కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డు**
డా. రవీంద్రజిత్‌కు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం కూడా లభించింది. బీఆర్ఐఎస్ఈసీ -- ఛాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ తరఫున ఆయనకు కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డు అందించారు. సాంస్కృతిక పారిశ్రామిక రంగం, వారసత్వ పరిరక్షణ, పర్యాటక అభివృద్ధి కోసం చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం అందించారు. బీఆర్ఐఎస్ఈసీ చైర్మన్ డా. హర్వన్ష్ చావ్లా పేరుతో ఈ అవార్డును ప్రదానం చేశారు.

**మూడు కీలక కార్యక్రమాలతో 'జై సనాతనం'**
డా. రవీంద్రజిత్ స్థాపించి, ముందుకు తీసుకెళ్తున్న 'జై సనాతనం' ప్రచారం భారతీయ వారసత్వం, ప్రాచీన నాగరికత, పురావస్తు పరిశోధన, సాంస్కృతిక పర్యాటకంపై దృష్టి సారిస్తోంది. ఇందులో జై ద్వారక, జై మత్స్యావతార, జై మను సప్తర్షి అనే మూడు ప్రధాన కార్యక్రమాలు ఉన్నాయి. జై ద్వారక కార్యక్రమం సముద్రంలో మునిగిపోయిన భారతీయ వారసత్వం, తీర ప్రాంత చరిత్ర, సముద్ర పురావస్తు పరిశోధన, ప్రాచీన సముద్ర వాణిజ్య కేంద్రాలు, సాంస్కృతిక పర్యాటకంపై దృష్టి పెడుతోంది. తమిళనాడులోని పూంపుహార్, ఆంధ్రప్రదేశ్‌లోని సూర్యలంక సముద్ర--తీర ప్రాంతాలకు సంబంధించిన పరిశోధనా అంశాలను కూడా ఈ కార్యక్రమం ప్రస్తావిస్తోంది.జై మత్స్యావతార కార్యక్రమం ప్రాచీన కాలంలో చోటుచేసుకున్నట్లు చెప్పబడే మహా వరదల కథనాలు, పురావస్తు ఆధారాలు, భూగర్భ శాస్త్రం, పురాణ సంప్రదాయాలు, తొలి నాగరికతల అభివృద్ధి మధ్య ఉన్న సంబంధాలను పరిశీలించడంపై దృష్టి సారిస్తోంది. గుజరాత్‌లోని ధోలవీరా, లోథల్ వంటి హరప్పా నాగరికతకు చెందిన ప్రదేశాలు ఇందులో కీలకంగా ఉన్నాయి. జై మను సప్తర్షి కార్యక్రమం మను, సప్తర్షులకు సంబంధించిన ప్రాచీన సంప్రదాయాలు, సాంస్కృతిక జ్ఞాపకాలు, విపత్తుల అనంతరం మానవ నాగరికత కొనసాగింపుపై ఉన్న చారిత్రక, సాంస్కృతిక అంశాలపై దృష్టి పెడుతోంది. తెలంగాణలోని ముడుమాల నీలురాళ్ల మెగాలిథిక్ ప్రాంతం కూడా ఈ కార్యక్రమంలో ప్రస్తావించబడుతున్న ముఖ్య వారసత్వ ప్రదేశాల్లో ఒకటి.
ఈ మూడు కార్యక్రమాల ద్వారా సముద్ర పురావస్తు పరిశోధన, ప్రాచీన నాగరికతలు, మెగాలిథిక్ వారసత్వం, సంప్రదాయ జ్ఞానం, సాంస్కృతిక పర్యాటకం, విద్య, పరిశోధన వంటి అంశాలను ఒకే వేదికపైకి తీసుకురావాలన్నది 'జై సనాతనం' లక్ష్యంగా ఉంది.

**ఈ గుర్తింపు మరింత బాధ్యతను పెంచింది'**
గౌరవాలు అందుకున్న అనంతరం డా. రవీంద్రజిత్ మాట్లాడుతూ.. ఈ గుర్తింపు తనకు ఎంతో ఆనందంతో పాటు మరింత బాధ్యతను కల్పించిందన్నారు. ఈ గౌరవాలను ఎంతో వినయంతో స్వీకరిస్తున్నాను. ఇది వ్యక్తిగత విజయంగా కాకుండా.. సాంస్కృతిక వారసత్వం, పర్యాటకం, చరిత్ర పరిశోధన, నాగరికతపై అవగాహన కోసం మరింతగా పనిచేయడానికి లభించిన ప్రోత్సాహంగా భావిస్తున్నాను" అని తెలిపారు. భారతీయ ప్రాచీన వారసత్వాన్ని యువతకు, ప్రపంచ సమాజానికి చేరువ చేయడమే 'జై సనాతనం' కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని ఆయన చెప్పారు. ఈ గౌరవాన్ని చికాగో ఓపెన్ యూనివర్సిటీ, బీఆర్ఐఎస్ఈసీ, గ్రాండ్ 6వ కాన్వొకేషన్ నిర్వాహకులు, ఐటీఎస్ 6వ వావ్ సహచరులు, జై సనాతనం, జై ద్వారక, జై మత్స్యావతార, జై మను సప్తర్షి కార్యక్రమాల సభ్యులకు, తన ప్రయాణంలో సహకరించిన ప్రతి ఒక్కరికీ అంకితం చేస్తున్నట్లు తెలిపారు.

**పర్యాటక ప్రచారం నుంచి వారసత్వ పరిశోధన వరకు**
డా. రవీంద్రజిత్ అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రంగానికి సంబంధించిన పలు కార్యక్రమాల్లో భారత ప్రతినిధిగా పాల్గొన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవ కార్యక్రమాల్లో థాయ్‌లాండ్, ఖతార్, హంగేరీ, ఇండోనేషియా వంటి దేశాల్లో భారత ప్రతినిధిగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు. పర్యాటక రంగంపై అవగాహన కల్పించడం నుంచి ఆయన ప్రయాణం ఇప్పుడు సాంస్కృతిక వారసత్వం, సముద్ర పురావస్తు, ప్రాచీన చరిత్ర, నాగరికతల అధ్యయనం వరకు విస్తరించింది. వరల్డ్ సన్‌కెన్ సిటీ డే, వరల్డ్ గ్రేట్ ఫ్లడ్ డే, వరల్డ్ మెగాలిథ్ డే వంటి కార్యక్రమాల ప్రతిపాదనలతో పాటు వారసత్వ ప్రదేశాలు, పురావస్తు కేంద్రాలు, మ్యూజియంలు, సాంస్కృతిక పర్యాటక అభివృద్ధికి సంబంధించిన పలు ప్రాజెక్టులపై కూడా ఆయన పనిచేస్తున్నారు.
వరల్డ్ టూరిజం డేకు భారత ప్రతినిధి, ఐటీఎస్ 6వ వావ్ జనరల్ సెక్రటరీ, జై సనాతనం వ్యవస్థాపకుడు, విజనరీగా డా. రవీంద్రజిత్ భారతీయ సంస్కృతి, ప్రాచీన చరిత్ర, పురావస్తు, పర్యాటక రంగాలను విద్య, పరిశోధన, పారిశ్రామిక అవకాశాలు, అంతర్జాతీయ సాంస్కృతిక చర్చలతో అనుసంధానించేందుకు కృషి చేస్తున్నారు. డా. రవీంద్రజిత్‌కు గౌరవ డాక్టరేట్‌తో పాటు బీఆర్ఐఎస్ఈసీ కార్పొరేట్ ఎక్సలెన్స్ అవార్డు లభించడం వారసత్వం, సంస్కృతి, పర్యాటక రంగాల్లో ఆయన చేస్తున్న కృషికి మరో ముఖ్యమైన గుర్తింపుగా నిలిచింది.










Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136